ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం

వార్త

మంగళవారం 23, ఆగష్టు 2022 16 పేజీలు





16లో...

## ఆశ్రమ పాఠశాలలో విద్యార్థులకు పౌష్టికాహారం అందించాలి






2 లో..

## సివిల్ సప్లయ్‌లో..
# ఇంటిదొంగలు

రేషన్ షాపుల్లో బియ్యానికి బదులు డబ్బులు పంపిణీ

రూపాయి బియ్యాన్ని రూ.4లకు కొనుగోలు చేస్తున్న డీలర్లు

చూసీ చూడనట్లు వ్యవహరిస్తున్న సివిల్ సప్లయ్ అధికారులు

గాడితప్పుతున్న ప్రజాపంపిణీ వ్యవస్థ

**ఖమ్మం, ప్రభాతవార్త :** సివిల్ సప్లయ్‌లో ఇంటిదొంగలు ఇప్పుడు జిల్లా వ్యాప్తంగా పాకిపోయారు. ప్రజాపంపిణీ వ్యవస్థ గాడితప్పింది. ప్రభుత్వ విధానపరమైన అంశాలను గాలికి వదిలి స్వలాభం కోసం కొందరు అధికారులు రేషన్‌షాపులను అడ్డాగా మార్చుకుంటున్నారు. కుళ్లిపోయిన వ్యవస్థను గాడిలో పెట్టే పరిస్థితి లేనప్పుడు నిజాయతీపరులు కూడా నీళ్లు నమలాల్సిన పరిస్థితి ఏర్పడింది. రేషన్‌షాపులకు దిగుమతి అయ్యే పేదల బియ్యాన్ని తెల్లరేషన్‌కార్డు దారులకు సక్రమంగా పంపిణీ చేయాల్సి ఉండగా, బియ్యానికి బదులు రేషన్ డీలర్లు డబ్బులు పంపిణీ చేస్తున్నారు. ప్రభుత్వం కిలో ఒక్కింటికి రూపాయికి బియ్యం దిగుమతి చేస్తుండగా, అదే రేటును విలువగా చూపి తాము 4రూపాయలకు కొనుగోలు చేస్తామని రేషన్‌బియ్యం అవసరం లేని కార్డుదారుల నుండి రేషన్ డీలర్లే కొనుగోలు చేస్తున్నట్లు బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**రేషన్ షాపు డీలర్లు డబ్బులు చెల్లిస్తున్నట్లు మా దృష్టికి వచ్చింది : జిల్లా సివిల్ సప్లయ్ అధికారి రాజేందర్**



2లో...

## కృష్ణయ్య హత్యకేసు నిందితులను శిక్షించాలి

పోలీసు వ్యవస్థ ఆ దిశగా పనిచేయాలి

బరితెగించిన వారి మనసుకూడా ఘోషిస్తుంది

విలేకరుల సమావేశంలో మాజీ మంత్రి తుమ్మల

ఖమ్మంరూరల్ ఆగస్టు 22 ప్రభాతవార్త
ప్రజల మనిషి తమ్మినేని కృష్ణయ్యను అత్యంత పాశవికంగా హత్య చేశారు. అటువంటి నిందితులకు శిక్ష పడాలని పోలీస్ వ్యవస్థ ఆ దిశగా పనిచేస్తుందనే నమ్మకం ప్రజల్లో కలిగేలా వ్యవహరించాలని మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు. ఖమ్మంరూరల్ మండల తెల్దారుపల్లిలో కృష్ణయ్య కుటుంబ సభ్యులను కలిసి ఆయన ఓదార్చారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ స్వాతంత్ర్యం వచ్చిన రోజే అత్యంత దారుణంగా కృష్ణయ్యను హత్యచేశారని, వారి ఆటవిక చర్య ఎంతోకాలం ఉండదని, పోలీసు వ్యవస్థ పకడ్బందీగా ఈ ప్రభుత్వం పనిచేస్తుందనే నమ్మకం



16లో...

## కృష్ణయ్య హత్య పరమ కిరాతకం

కృష్ణయ్య సోదరులు సిపిఎంకు రాజీనామా



వార్త ఎఫెక్ట్



## కబ్జాలపై..
# ఇంటెలిజెన్స్ ఆరా

2వ పేజీలో...

'వార్త' కథనానికి స్పందన

ఆక్రమణ దారుల గుండెల్లో గుబులు

ప్రభుత్వ భూమిని పంచుకుంటున్న వారి చిట్టా విప్పేందుకు సిద్ధమవుతున్న అధికారులు

సీలింగ్ భూముల ఆక్రమణకు చెక్..

భద్రాద్రి కొత్తగూడెం, ఆగస్టు 22 - ప్రభాతవార్త:
ప్రభుత్వ భూమిని దర్జాగా కబ్జా చేస్తున్న విషయంపై ఇంటిలిజెన్స్ స్పందించింది... సోమవారం 'వార్త' దినపత్రికలో ప్రచురితమైన 'అంతా సీలింగే' అనే కథనానికి ఇంటిలిజెన్స్ అధికారులు స్పందించారు. ఈ నేపథ్యంలో సోమవారం ఈ కబ్జాలపై ఆరా మొదలుపెట్టినట్లు తెలుస్తోంది. అయితే ప్రభుత్వ భూమి ఎక్కడెక్కడ ఎన్ని ఎకరాల్లో




'వార్త' దినపత్రికలో ప్రచురితమైన 'అంతా సీలింగే' అనే కథనం..

## కీచక ప్రధానోపాధ్యాయుడికి దేహశుద్ధి



2లో...

విద్యార్థినిలపై వికృత చేష్టలు

దేహశుద్ధి చేసిన గ్రామస్థులు

సిరిపురంలో ఉద్రిక్త పరిస్థితులు

వైరా, ఆగస్ట్ 22, ప్రభాతవార్త:
విద్యార్థినిల పట్ల వికృత చేష్టలు చేసిన ప్రధానోపాధ్యాయునికి గ్రామస్థులు దేహశుద్ధి చేసిన సంఘటన సిరిపురం ఉన్నత పాఠశాలలో చోటు చేసుకుంది. గురువులు సరస్వతి స్వరూపం అని

# సివిల్ సప్లయ్‌లో ఇంటిదొంగలు

(మొదటి పేజీ తరువాయి..)

సన్న బియ్యానికి అలవాటుపడిన కొన్ని కుటుంబాలు రేషన్‌బియ్యం తినలేక ఆ బియాన్ని వేరేచోట అమ్ముకోలేక రేషన్‌షాపు డీలర్లకే అంటగడుతూ వచ్చిన సొమ్మును తీసుకొని వెళుతున్నారు. వినియోగదారుల అవసరాలను ఆసరాగా చేసుకొని ఖమ్మం కేంద్రంగా దాదాపు అన్ని రేషన్‌షాపుల్లో ఇదే వ్యవహారం మూడు పువ్వులు, ఆరుకాయలుగా కొనసాగుతున్నాయి. పట్టణ ప్రాంతంలో నివాసం ఉండే ప్రజలు సన్నబియ్యానికి అలవాటు పడటంతో వారిపేరుతో దిగుమతి అయ్యే రేషన్ బియ్యాన్ని రేషన్‌షాపు డీలర్‌కే అందినకాడికి అమ్మేసి వచ్చిన సొమ్ముతో ఇతర నిత్యావసర వస్తువులను కొనుగోలు చేస్తున్నారు.

**...అంతా తెలిసినా ఏమీ తెలియనట్టు...**

రేషన్‌షాపు డీలర్ యదేచ్ఛగా తన షాపులోనే విని యోగదారులకు బహిరంగంగా డబ్బులు పంపిణీ చేస్తూ రేషన్ బియ్యాన్ని కొనుగోలు చేస్తున్నారు. ఖమ్మం నగరంలో ఏ రేషన్‌షాపుకు వెళ్లి ఒక పావుగంట వేచి చూడండి అక్కడ జరిగే వ్యవహారం కళ్లకు కట్టినట్లు తెలిసిపోతుంది. గతంలో స్టాక్ అదనంగా ఉంటే ఆ బియ్యాన్ని సీజ్ చేసి 6ఏ కేసు కింద సివిల్ సప్లయ్ అధికారులు సదరు రేషన్‌షాపు డీలర్‌పై కేసు నమోదు చేసేవారు. బియ్యం ఎక్కువగా ఉన్నా, లేదా తక్కువగా ఉన్నా కేసు మాత్రం తప్పదు. రేషన్‌కార్డులకు ఎన్ని బియ్యం అయితే పంపిణీ చేయాలో ఆయా బియ్యం పంపిణీ చేశాక మిగిలినవి స్టాక్‌గా చూపించాలి. కానీ ఇక్కడ రేషన్‌షాపు డీలర్లు అతితెలివిని ప్రదర్శిస్తున్నారు. దొడ్డు బియ్యం అవసరం లేని వారికి డబ్బులు చెల్లించి వారికి వచ్చే బియ్యాన్ని రేషన్‌షాపులోనే ఉంచుకొని దశలవారీగా ఆ బియ్యాన్ని గుట్టుచప్పుడుగా బయటకు తరలిస్తున్నారు. బియ్యం కొనుగోలుదారులు కష్టమర్ల మాదిరిగా వచ్చి టీవీఎస్, హోండాయాక్టివ్, ఇతర వాహా నాలపై 50కేజీల నుండి ఆపై బరువు కలిగిన బస్తాల్లో ఒక్కొక్కటిగా తరలిస్తున్నారు. నలుగురు వినియో గదారులు రేషన్‌షాపుకు వస్తే వారి నుంచి కొనుగోలు చేసిన బియ్యాన్ని స్టాక్ లేకుండా ఆ బియ్యాన్ని మరోచోటుకి తరలించే ఏర్పాట్లను కూడా సదా రేషన్‌షాపుల డీలర్లే దగ్గరుండి చూసుకుం టున్నారంటే పరిస్థితి ఏ స్థాయిలో ఉందో అర్థం చేసుకోవచ్చు. ఈ వ్యవహారం రేషన్‌షాపు డీలర్లకే కాదు ఆ పై అధికారులకు కూడా ఈ విషయం తెలియంది కాదు. అంతా తెలిసి కూడా ఏమీ తెలియనట్లు సివిల్ సప్లయ్ అధికారులు వ్యవహరిస్తున్నారు.

**...సిబ్బంది చేత చేతివాటం వసూళ్లు ...**

ప్రతి రేషన్‌షాపులో జరుగుతున్న ఈ వ్యవహారం ఆశాఖ అధికారులందరికీ తెలిసిందే. దొంగలు దొంగలు ఊళ్లు పంచుకున్నట్లు ప్రజాపంపిణీ వ్యవస్థలో రేషన్ షాపు నుంచి మొదలుకొని ఉన్నతాధికారుల వరకు ఇంటి దొంగల పాత్రను పోషిస్తున్నట్లు ఆరోపణలు వ్యక్తమ వుతున్నాయి. ఖమ్మం నగరంలో రేషన్‌షాపు హోల్డర్ల లిస్టు ఆధారంగా ఇంటింటికి వెళ్లి విచారిస్తే ఈ ఇంటి దొంగల బాగోతం బట్టబయలుకాక మానదు. ఈ నెల తీసుకున్న బియ్యం మూటను చూపించమని అడిగి తేచాలు ఆ మూట కనిపించదు. ఆ స్థానంలో సొంత డబ్బులతో కొనుగోలు చేసిన సన్నబియ్యం దర్శ నమియ్యక మానదు. కొందరు సన్నబియ్యం కొనుగోలు చేయలేని నిరుపేదలు రేషన్‌బియ్యాన్ని వాడుతున్నారు. కానీ 80శాతం వినియోగదారులు రేషన్‌బియ్యాన్ని వాడటం లేదనేది నగ్నసత్యం. రేషన్‌షాపు డీలర్లే బియ్యాన్ని కొనుగోలు చేసి వినియోగదారుల చేతిల్లో కేజీకి ఒక్కింటికి 4రూపాయల చొప్పున వారిచేతిల్లో పెడుతున్నారంటే ఈ వ్యవహారం ఉన్నతాధికారులకు తెలియకుండా ఉంటుందా..? ఈ ఇంటి దొంగల భరతం పట్టేందుకు ఉన్నతస్థాయి అధికారులు ప్రత్యక్షంగా రంగంలోకి దిగితే గుట్టు రట్టుకాక మానదు. కొందరు రేషన్‌షాపు డీలర్లు డబ్బులకు బదులు ఫోన్‌పే, గూగుల్‌పే ద్వారా చెల్లింపులు చేస్తున్నారంటే పరిస్థితి ఏ స్థాయికి వెళ్లిందో అర్థం చేసుకోవచ్చు.

**ఖమ్మం నుంచి కాకినాడకు తరలిపోతున్న బియ్యం**

వినియోగదారుల నుంచి కొనుగోలు చేసిన బియ్యాన్ని కొందరు బ్రోకర్లు రేషన్‌షాపు డీలర్లతో మిలాఖత్ అయి గుట్టుచప్పుడుగా స్టాక్‌పాయింట్లకు బియ్యాన్ని తరలి స్తున్నారు. లారీ బియ్యం సేకరించగానే రాత్రికి రాత్రే ఆ లోడును కాకినాడకు తరలిస్తున్నట్లు తెలుస్తుంది. గుట్టు చప్పుడుగా కొన్ని ఇండ్లను ఎంచుకొని ఆయా ఇండ్లల్లో స్టాక్‌పాయింట్లుగా ఉంచి పెద్దఎత్తున బియ్యం సేకరించి ఆయా బియ్యాన్ని గుట్టుచప్పుడుగా ఇతర రాష్ట్రాలకు తరలిస్తున్నారు. ఇతర రాష్ట్రాలు, ఇతర దేశాల్లో రేషన్ బియ్యానికి డిమాండ్ ఎక్కువగా ఉండటంతో రేషన్ బియ్యం మూటా పెద్దఎత్తున సొమ్ము చేసుకుంటుంది. లా రీ లోడుకు పర్సంటేజీల రూపంలో కొందరు అధికారు లు డబ్బులుదండుకుంటున్నట్లుఆరోపణలు వస్తున్నాయి.

**...నిద్రావస్థలో టాస్క్‌ఫోర్స్...**

ప్రజాపంపిణీ బియ్యం గాడితప్పి పోతుంటే వాటిపై నిఘా ఉంచి నివారించాల్సిన టాస్క్‌ఫోర్స్ గత కొంత కాలంగా నిద్రావస్థలో ఉన్నట్లు ఆరోపణలు వినిపి స్తున్నా యి. గతంలో ఏ మూలన రేషన్‌బియ్యం తరలి పోయి నా నిఘా ఉంచి వాటిపై దాడులు నిర్వహించి సంబం ధిత వ్యక్తులపై కేసులు నమోదు చేసేవారు. ఇటు సివిల్ సప్లయ్ అటు టాస్క్‌ఫోర్స్ బృందాలు సంయు క్తంగా రాత్రింబవళ్లు నిఘా ఉంచి పటిష్ట చర్యలు చేపట్టే వారు. కానీ గత కొంతకాలంగా కరోనా ప్రభావం ఎప్పుడైతే వెలుగులోకి వచ్చిందో నాటి నుంచి నేటి వరకు ఇటు ప్రజాపంపిణీ వ్యవస్థ, అటు టాస్క్‌ఫోర్స్ పనితీరు గాడి తప్పిందనే చెప్పుకోవాలి. నిజంగా, నిబద్ధ తగా పనిచేసే అధికారులే ఉంటే ఒకటో తారీఖు నుంచి 15వ తారీఖు లోపల ఏ రేషన్‌షాపుకు వెళ్లి వినియో గదారుల మాదిరి గా లైన్‌లో నిలబడి ఒ పావుగంట వేచి చూస్తే సరిపో తుంది. దొంగలు ఎవరో, దొరలు ఎవరో రేషన్‌షాపు వద్దే తేలిపోతుంది. దీనికోసం ఎవరో రావా లి, ఎవరో ఫిర్యాదు చేయాలి, మరెవరో సమాచారం ఇస్తేనే ఆఫీసు నుంచి బయటికి వెళతా అని కాకమ్మ కబుర్లు చెబితే సమర్థత గల అధికారిగా చెప్పుకోవటం అనవసరమే అవుతుంది. ప్రభుత్వ పాలన, పథకాల పనితీరు ఎవరి చేతిలో ఉండదు. ఎవరి పరిధిలో వారు సమర్థంగా నిర్వహిస్తేనే అన్ని శాఖలు కూడా గాడిలో ఉంటాయి.

**రేషన్ షాపు డీలర్లు డబ్బులు చెల్లిస్తున్నట్లు తమ దృష్టికి వచ్చింది : జిల్లా సివిల్ సప్లయ్ అధికారి రాజేందర్**

వినియోగదారులకు కేటాయించిన రేషన్ బియ్యాన్ని కొందరు రేషన్ షాపు డీలర్లు కొనుగోలు చేస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని డీఎస్ఓ రాజేందర్ 'ప్రభాతవార్త' కు వివరించారు. కొందరు వినియోగదారులు సన్న బియ్యానికి అలవాటు పడ్డారని అటువంటి వారు రేషన్ బియ్యం తీసుకుపోవటానికి ఇష్టపడటం లేదని, అటు వంటివారే బియ్యాన్ని రేషన్‌డీలర్లకే అమ్ముకుంటున్నట్లు తమ దృష్టికి వచ్చిందన్నారు. అటువంటి వ్యక్తులపై నిఘా ఉంచామని ఇటీవల ఎనిమిది కేసులు నమోదు చేశామని తెలిపారు. అక్కడక్కడా ఇటువంటి సంఘ టనలు జరిగి ఉండవచ్చని, అయినా కూడా ఇది నేరం గానే పరిగణిస్తామని తెలిపారు. బియ్యం అవసరం లేని వినియోగదారులను గుర్తించి వారి రేషన్‌కార్డులను రద్దుచేసేందుకు చర్యలు తీసుకోవటంతో పాటు సంబం ధిత రేషన్‌షాపు డీలర్లపై 6ఏ కేసు నమోదు చేస్తామ న్నారు. ప్రజాపంపిణీ వ్యవస్థ సక్రమంగా జరిగేలా పటి ష్టమైన చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. ప్రజలు ఎవరైనా వారి దృష్టికి ఇటువంటి ఘటనలు ఎదురైతే తక్షణమే సెల్‌ఫోన్‌లో చిత్రీకరించి తమ దృష్టికి తీసుకురావచ్చని, ఏ రేషన్‌షాపులో డబ్బులు చెల్లిస్తు న్నారో ఆ రేషన్‌షాపు వివరాలు ఫిర్యాదులో పేర్కొని సంబంధిత వివరాలు తెలియజేస్తే తక్షణమే చర్యలు తీసుకోవటం జరుగుతుందన్నారు. వినియోగదారులు ఎవరూ కూడా డబ్బులు తీసుకోరాదని, తమకు కేటాయించిన బియ్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని డీఎస్ఓ రాజేందర్ కోరారు.

---

## కబ్జాలపై ఇంటిలిజెన్స్ ఆరా..

ఉంది, అసైన్డ్ భూమి వివరాలు, దీంతోపాటు సీలింగ్ భూములు, అసలు అనుభవ దారులు ఎవరు, కబ్జా చేసింది ఎవరు, మొత్తం భూమి ఎంత ఉందనే వివరాలను తెలుసుకుంటున్నారు. ప్రభుత్వ భూమిని ఫలహారంగా పంచుకున్న వారి చిట్టా విప్పేందుకు రంగం సిద్దమవుతుండటంతో ఆక్రమణ దారుల గుండెల్లో గుబులు మొదలైంది. ప్రభుత్వ భూమే కదా.. ఎవరు పట్టించుకుంటారులే అనుకున్న వారి గుట్టు రట్టబోతోంది. అధికార పార్టీ అండదండలు, అధికారుల సహాయ సహకారాలు పుష్కలంగా ఉండి యదేచ్ఛగా ప్రభుత్వ భూమిని కబ్జా చేసుకొని కోట్ల రూపాయలకు అమ్ముకున్న వారి జాతకాలు ఇక బయటపడనున్నాయి. ఎంతటి వారినైనా సరే ఉపేక్షించవద్దని స్థానిక ప్రజలు, జిల్లా వాసులు కోరుతున్నారు. ఒకసారైనా ఇలా జరిగితే మున్ముందు ప్రభుత్వ భూములు కబ్జాకు గురికాకుండా ఉండే అవకాశాలు ఉంటాయని వారు చెప్పకనే చెప్తున్నారు. గతంలో కంటే భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంగా ఏర్పడటంతో ఆక్రమణ దారుల ఆశలకు హద్దు లేకుండా పోయింది. ఎక్కడ ఖాళీ జాగ కనిపిస్తే చాలు అక్కడ పాగా వేస్తున్నారు. భూముల ధరలకు రెక్కలు రావడంతో... గతంలో లక్షల్లో ఉన్న భూమికి ఇప్పుడు కోట్లు విలువ పెరగడంతో వారి ఆగడాలకు అడ్డూ అదుపు లేకుండా పోయింది. దీంతో జిల్లా కేంద్రంతో పాటు జూలూరుపాడు మండలంలో కూడా ఈ ఆక్రమణలు మరీ ఎక్కువయ్యాయి. తప్పుడు ధృవ పత్రాలు సృష్టించి లేని సర్వే నంబర్లు కల్పించుకొని మరీ ఖాళీ జాగాలను వారి పేర్ల మీద రిజిస్ట్రేషన్ చేస్తూ విక్రయించుకుంటున్నారంటే వారికి ఏ మేరకు అండదండలు ఉన్నాయో తెలుస్తుందని ప్రజలు ఆరోపిస్తున్నారు. స్థానిక నాయకుల అండదండలతో, తమ వెంట అధికార బలం, అంగబలం ఉందని విర్రవీగుతూ ప్రభుత్వ అధికారులకు ముడుపులు ముట్టజెప్తూ తమ దందాను యదేచ్ఛగా కొనసాగించుంటున్నారని పలువురు ఆరోపిస్తున్నారు.

**- సీలింగ్ భూముల ఆక్రమణకు చెక్**

ఇంటిలిజెన్స్ అధికారులు రంగంలోకి దిగడంతో ఇక సీలింగ్ భూముల ఆక్రమణకు చెక్ పడే అవకాశాలు ఉన్నాయని పలువురు చెప్తున్నారు. అయితే స్థానిక ప్రజా ప్రతినిధుల అండదండలతోనే ఈ దారుణానికి పాల్పడుతున్న పెద్దలు తగ్గుతారా లేదా... తగ్గేదే అంటూ ఇంకా భూ ఆక్రమణలకు పాల్పడతారా అనేది అధికారులు తీసుకునే చర్యలపై ఆధారపడి ఉంటుందని మండల ప్రజలు చెప్తున్నారు. అయితే గతంలో ఉన్న జూలూరుపాడు తహసీల్దార్ ఏ విధంగా ఈ భూములకు పట్టాలు చేశారు... అసలు ఆ భూములకు సంబంధించి పత్రాలు లేకపోయినా తప్పుడు పత్రాలు ఎలా సృష్టించారనే విషయాలు కూడా బట్టబయలయ్యే అవకాశాలు ఉన్నాయి. అన్ని కోణాల్లో దర్యాప్తు జరిపితే అసలు దొంగలెవరో బయటికి వచ్చే వీలుంటుందని పలువురు చెప్తున్నారు. అయినా ఈ విచారణ పారదర్శకంగా జరిగితే ప్రభుత్వ భూములు కబ్జాకు గురికాకుండా ఉండే అవకాశాలు ఉంటాయి. కానీ తూతూ మంత్రంగా విచారణ జరిగితే మాత్రం కబ్జాదారులకు మరింత ఊతమిచ్చినట్లే అవుతుంది. ఏది ఏమైనా ఇంటిలిజెన్స్ విచారణ తరువాత అసలు సూత్రధారులెవరో బయటపడే అవకాశం ఉండనుంది.

## కృష్ణయ్య హత్యకేసు నిందితులను శిక్షించాలి

ఉందన్నారు. ప్రజల మనోభావాలను గుర్తించి నిందితులకు తగిన శిక్ష పడేలా చూడాలన్నారు. హత్యచేసిన నిందితులు కూడా వారి మనసు బాధపడే విధంగా ఉందని ఏకకంఠంతో ప్రజలు కోరుకుంటున్న విధంగా నిజమైన దోషులను గుర్తించి చట్టపరంగా ప్రభుత్వం చర్యలు తీసుకుం టుందని, ఆ నమ్మకం తనకు ఉందని ఆశాభావం వ్యక్తం చేశారు. పట్టపగలు స్వాతంత్ర్య దినోత్సవం రోజు బరితెగించి నడిబజార్లో ప్రజల మనిషిని ఈ రకంగా హతమార్చటం అనేది సభ్యసమాజంలో ఎవరూ ఎక్కడ సమర్ధిం చటంకానీ, సపోర్టు చేయటం అనేది ఎక్కడా కనిపించటం లేదని అన్నారు. చంపిన వారి అంతరాత్మకూడా ఈరోజు ఘోషిస్తుందని తెలిపారు. ఈ కేసు విషయంలో లోతైన దర్యాప్తు చేపట్టాలని అందుకు అధికారులతో సంప్రది స్తున్నారని, అందుకు తగ్గట్టుగా పోలీసు వ్యవస్థ పనిచేయాలని డిమాండ్ చేశారు. కృష్ణయ్య హత్యకేసులో దోషులకు శిక్షపడాలని అందుకు అవస రమైన వ్యవస్థలు సమర్ధవంతంగా పనిచేయాలని సూచించారు. విలేకరుల సమావేశంలో కృష్ణయ్య తనయుడు తమ్మినేని నవీన్, టీఆర్ఎస్ నాయకులు రామసహాయం నరేష్‌రెడ్డి, సాధు రమేష్‌రెడ్డి, మద్దిమల్లారెడ్డి, బండి జగదీష్, శాఖమూరి రమేష్, అంబటి సుబ్బారావు పాల్గొన్నారు.

---

## కీచక ప్రధానోపాధ్యాయుడికి దేహశుద్ధి

(మొదటి పేజీ తరువాయి..)

అంటారు. విద్యార్థులను తీర్చిదిద్దేది గురువులే. గురువులు చెప్పే ప్రతిమాట జీవిత సత్యంగా ఉంటుంది. అందుకే తల్లిదండ్రులు తర్వాత స్థానం గురువులకే ఇచ్చారు. అలాంటి స్థానంలో ఉన్న ఓ గురువు కీచకుడిగా మారి అబంసుబం తెలియని విద్యార్థినిలతో అసభ్యకర ప్రవర్తనతో లైంగిక దాడులకు ప్రవర్తించిన ఘటన సిరిపురంలో వెలుగుచూసింది. వివరాల్లోకి వెళితే ఇటీవల ప్రభుత్వ అట్టహాసంగా 75 వసంతాల ఆజాదీ కా అమృతోత్సవాల్లో భాగంగా దేశభక్తి, త్యాగనిరతి విద్యార్థులకు పెంపొందించేందుకు ప్రభుత్వాలు ఆయా పాఠశాలల విద్యార్థులకు గాంధీ సినిమాను ఉచితంగా ప్రదర్శన చేయించారు. దీనిలో భాగంగా వైరా మండలంలోని సిరిపురం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడిగా పనిచేస్తున్న సలాది రామారావు విద్యార్థినిలను చిత్ర ప్రదర్శనకు తోడ్కొని వెళ్లారు. ప్రదర్శన సమయంలో విద్యార్థినిల పట్ల అసభ్యంగా ప్రవర్తించి వికృత చేష్టలు చేయడంతో విద్యార్థినిలు ఇంటికి వచ్చి విషయాన్ని తల్లిదండ్రులకు తెలిపారు. ఈ విషయం తెలుసుకున్న తల్లిదండ్రులు పిల్లలపై అసభ్యంగా ప్రవర్తించిన సదరు ప్రధానోపాధ్యాయుడిని నిలదీయగా, తనకు ఏమి తెలియదంటూ బుకాయించడంతో పెద్ద ఎత్తున గుమిగూడి ఆయనపై దాడి చేశారు. దాడి చేస్తారన్న సమాచారంతో ప్రక్కనే ఉన్న సర్పంచ్ ఇంట్లోకి చొరబడ్డ అతనిని గ్రామస్థులు వదలకుండా చితకబాదిన సంఘటన ఈ గ్రామంలో చోటు చేసుకుంది. ఇతను గతంలో కూడా రావినూతలలో, తల్లాడ హైస్కూల్‌లో కూడా ఇలాంటి ఘటనలే చేశాడని గ్రామస్థులు ఇతనిపై చర్యలు తీసుకోవాలని పెద్ద ఎత్తున గుమిగూడి ప్రధానోపాధ్యాయుడికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. వైరాలో ఎంఈవోగా పనిచేసిన ఇతను తర్వాత తల్లాడ ప్రధానోపాధ్యాయులుగా చేరి ఎంఈవోగా తిరిగి పునర్నియామకం జరిగేందుకు ప్రయత్నాలు చేసినా ఇలాంటి గొడవలు ఉండటంతో అతనిని ఎంఈవో పోస్ట్ ఇవ్వకుండా అధికారులు అడ్డుకున్నారనేది ప్రచారం జరుగుతుంది. విషయం తెలుసుకున్న వైరా ఎస్సై వీరప్రసాద్, తల్లాడ ఎస్సై సురేష్‌లు తన సిబ్బందితో గ్రామంలోకి వెళ్లిన జనాన్ని అదుపుచేయడం కష్టతరమైంది. వైరా ఎస్సైను వివరణ కోరగా జిల్లా విద్యాశాఖ అధికారి ఉపాధ్యాయులను నియమించి సంఘటనపై నివేదిక తనకు పంపించాలని ఆదేశించారని, ఇది అందిన తర్వాత అతనిపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. తనకు ఇంకా ఎలాంటి ఫిర్యాదు అందలేదని, గ్రామంలో ఆందోళన జరుగుతుందని తెలిసి బందోబస్త్‌తో వెళ్లామని, విషయాలు పరిశీలించి తగు చర్యలు తీసుకుంటామని అన్నారు.

కేసును నీరుగార్చేందుకు పెద్దల యత్నం

ఇలాంటి నీచ సంఘటనలు విద్యార్థినిలను అభద్రతా భావంలోకి నెట్టిన కీచక ప్రధానోపాధ్యాయుడిని కాపాడేందుకు ఉపాధ్యాయ సంఘ నేతలు, కొందరు రాజకీయ నాయకులు విద్యార్థినిల తల్లిదండ్రులతో మాట్లాడి కేసు లేకుండా చేసేందుకు ప్రయత్నాలు జరపడం కొసమెరుపు, ఏదీ ఏమైనా విద్యాబుద్దులు నేర్పి సమాజంలో గౌరవ స్థానంలో నిలపాల్సిన గురువులు ఇలాంటి దుశ్చర్యలు చేయడం సభ్యసమాజం తలదించుకోవాల్సిన విషయం అని పలువురు విద్యార్థి సంఘాల నాయకులు విమర్శిస్తున్నారు. ఇప్పటికైనా పోలీస్ అధికారులు విషయాన్ని పరిశీలించి దోషులపై కేసు నమోదు చేసి కఠినచర్యలు తీసుకోవాలని విద్యార్థినిల తల్లిదండ్రులు , విద్యార్థి సంఘ నాయకులు, మహిళా సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.

# కామేపల్లి పిహెచ్‌సిని సందర్శించిన డిప్యూటీ డీఎంహెచ్‌వో

**కామేపల్లి, ఆగస్టు 22 ప్రభాతవార్త:** కామేపల్లి ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని డిప్యూటీ డీఎంహెచ్‌వో డాక్టర్ రాంబాబు, పీవో డిటీటీ ఎల్. మోతీయా సోమవారం సందర్శించారు. ఈ సందర్భంగా పిహెచ్‌సి పరిధిలో అందిస్తున్న వైద్య ఆరోగ్య కార్యక్రమాలపై సమీక్షించారు. ఎంసిహెచ్ సేవలు గర్భిణీ స్త్రీల నమోదు మొదలుకొని ప్రభుత్వ ఆస్పత్రులలో ప్రసవాలు, (సాధారణ ప్రసవాలు పెంచాలని) అంతే గాక ఎన్‌సీడీ సీజనల్ వ్యాధులు, పల్లె దవాఖానాల ద్వారా అందుతున్న సేవలపై సమీక్షించారు. అనంతరం తాళ్లగూడెం



పల్లె దవాఖానాలను సందర్శించారు. నిర్వహణ వివరాలు, ప్రజలు, రోగులకు అందిస్తున్న సేవల వివరాలనుఎఎన్ఎం తాటి తులసిని అడిగితెలుసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో



వైద్యులు డాక్టర్లు రచ్చశ్రావణ్‌కుమార్, వేముల స్రవంతి, హెచ్‌ఈవో బి. దూప్‌సింగ్, హెల్త్ సూపర్‌వైజర్ ఎం. రాజు, సిబ్బంది పాల్గొన్నారు.

# నిజాం ప్రభుత్వానికి వ్యతిరేకంగా పత్రికను స్థాపించిన షోయబుల్లాఖాన్

**తిరుమలాయపాలెం ప్రభాతవార్త** సాయుధ తెలంగాణ పోరాటంలో నిజాం ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఇమ్రేజ్ పత్రికను ఎంచుకొని రజాకార్లు ప్రజలపై చేస్తున్న అకృత్యాలను వ్యాసాలుగా రాసిన సుబ్లేడు గ్రామ నివాసి, స్వాతంత్ర్య సమరయోధుడు సాయుధ తెలంగాణ పోరాట యోధుడు షోయబుల్లాఖాన్ సుబ్లేడ్ గ్రామవాసి కావడం అదృష్టమని గ్రామ సర్పంచ్ పోలేపొంగు సంజీవులు అన్నారు. మండల పరిధిలోని సుబ్లేడు గ్రామంలో షోయబుల్లాఖాన్ 74వ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సంజీవులు మాట్లాడుతూ అప్పటి నిజాం ప్రభుత్వానికి



వ్యతిరేకంగా వార్తలు రాస్తూ అప్పటి ప్రజలను చైతన్యవంతులు చేస్తున్నారని నిజాం రాజు సయ్యబుల్లాఖాన్ 28 సంవత్సరాల వయసులో అతి కిరాతకంగా హింసించి హత్యచేశారు. అంతటి మహోన్నతమైన వ్యక్తి నడయాడిన నేల సుబ్లేడ్ గ్రామాన్ని మండల కేంద్రంగా గుర్తించాలని అన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ ముఖ్యమంత్రి కలవకుంట్ల చంద్రశేఖర్‌రావు వెంటనే షోయబుల్లాఖాన్ పేరు మీద సుబ్లేడ్ గ్రామాన్ని మండల కేంద్రంగా మార్చాలన్నారు. గతంలో సుబ్లేడ్ గ్రామం పిర్కాగా చుట్టుపక్కల గ్రామాలకు సేవలు అందించిందని సుబ్లేడ్ గ్రామంలో ప్రభుత్వం భూములు చాలా ఉన్నాయని ఆయన అన్నారు. ప్రభుత్వ కార్యాలయాలు ఇప్పటికీ కొన్ని ఉన్నాయని ప్రభుత్వానికి ఖర్చు తగ్గుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ భూక్య వీరన్న, వనవాసం నరసింహారెడ్డి, గుంజ ఎలమంద, బోనగిరి రమేష్, పసలాది రామన్న, పోలేపొంగు బాలరాజు, అమర్నాథ్ పాల్గొన్నారు.

# కృష్ణయ్య హత్య కేసు నిందితులను శిక్షించాలి

**-పోలీసు వ్యవస్థ ఆ దిశగా పనిచేయాలి-బరితెగించిన వారి మనసు కూడా ఘోషిస్తుంది**

## విలేకరుల సమావేశంలో మాజీ మంత్రి తుమ్మల

**ఖమ్మంరూరల్ ఆగస్టు 22 ప్రభాతవార్త** ప్రజల మనిషి తమ్మినేని కృష్ణయ్యను అత్యంత పాశవికంగా హత్య చేశారు. అటువంటి నిందితులకు శిక్ష పడాలని పోలీస్ వ్యవస్థ ఆదిశగా పనిచేస్తుందనే నమ్మకం ప్రజల్లో కలిగేలా వ్యవహరించాలని మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు. ఖమ్మంరూరల్ మండల తెల్దారుపల్లిలో కృష్ణయ్య కుటుంబసభ్యులను కలిసి ఆయన ఓదార్చారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ స్వాతంత్ర్యం వచ్చిన రోజే అత్యంత దారుణంగా కృష్ణయ్యను హత్యచేశారని, వారి ఆటవిక చర్య ఎంతోకాలం ఉండదని, పోలీసు వ్యవస్థ పకడ్భందీగా ఈ ప్రభుత్వం పనిచేస్తుందనే నమ్మకం ఉందన్నారు. ప్రజల మనోభావాలను



గుర్తించి నిందితులకు తగిన శిక్ష పడేలా చూడాలన్నారు. హత్యచేసిన నిందితులు కూడా వారి మనసు బాధపడే విధంగా ఉందని ఏకకంఠంతో ప్రజలు కోరుకుంటున్న విధంగా నిజమైన దోషులను గుర్తించి చట్టపరంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, ఆ నమ్మకం తనకు ఉందని ఆశాభావం వ్యక్తం చేశారు. పట్టపగలు స్వాతంత్ర్య దినోత్సవం రోజు బరితెగించి నడిబజార్లో ప్రజల మనిషిని ఈ రకంగా హతమార్చటం అనేది సభ్యసమాజంలో ఎవరూ ఎక్కడ సమర్థించటంకానీ, సపోర్టు చేయటం అనేది ఎక్కడా కనిపించటం లేదని అన్నారు. చంపిన వారి అంతరాత్మకూడా ఈరోజు ఘోషిస్తుందని తెలిపారు. ఈ కేసు విషయంలో లోతైన దర్యాప్తు చేపట్టాలని అందుకు అధికారులతో సంప్రదిస్తున్నారని, అందుకు తగ్గట్లుగా పోలీసు వ్యవస్థ పనిచేయాలని డిమాండ్ చేశారు. కృష్ణయ్య హత్యకేసులో దోషులకు శిక్షపడాలని అందుకు అవసరమైన వ్యవస్థలు సమర్థవంతంగా పనిచేయాలని సూచించారు. విలేకరుల సమావేశంలో కృష్ణయ్య తనయుడు తమ్మినేని నవీన్, టీఆర్ఎస్ నాయకులు రామసహాయం నరేష్‌రెడ్డి, సాధు రమేష్‌రెడ్డి, మద్దిమల్లారెడ్డి, బండి జగదీష్, శాఖమూరి రమేష్, అంబటి సుబ్బారావు, తదితరులు పాల్గొన్నారు.

# లారీ ఢీ కొని వ్యక్తి మృతి

**కొత్తగూడెం క్రైం, ప్రభాతవార్త:** హమాలీ పనులు చేసుకొని జీవనం సాగిస్తున్న వ్యక్తి లారీ ఢీ కొని మృతి చెందిన సంఘటన సోమవారం చోటు చేసుకుంది. చంద్రుగొండ మండలం అయ్యన్నపాలెం గ్రామానికి చెందిన చేపలమడుగు మధుసూధన్‌రావు (28) అనే వ్యక్తి లారీ డ్రైవర్ కమ్ హమాలీగా పనిచేస్తున్నాడు. ఐదేళ్ల క్రితం మృతుడికి వివాహం జరిగింది. రోజువారి పనిలో భాగంగా పాతకొత్తగూడెంలో హమాలీ పనులకు వెళ్లాడు. మధ్యాహ్న భోజన సమయంలో టిఫిన్ బాక్స్ తీసుకునేందుకు బైక్‌పై పాత కొత్తగూడెం నుంచి సింగరేణి హై స్కూల్ వైపునకు వెళ్తు న్నా డు. ఈ క్రమంలో ఏపీ 20 టీఏ 7696 నం బర్ గల లారీ హెడ్డా ఫీస్ నుంచి పాత కొత్తగూడెం వైపునకు వెళ్తూ ఢీ కొట్టింది. ఈ



ప్రమాదంలో మధుసూధన్‌రావుకు తీవ్ర గాయాలు అయ్యాయి. హుటాహుటిన కొత్తగూడెం ఏరియా ఆస్పత్రికి తరలించారు. అక్కడి నుంచి మెరుగైన వైద్యం కోసం ఖమ్మం తరలిస్తుండగా మార్గమధ్య



లో మృతి చెందాడు. ఈఘటనపై వన్‌టౌన్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.




## విద్యుత్ షాక్‌తో వ్యక్తి మృతి

**ఎర్రుపాలెం, ఆగస్టు 22, ప్రభాతవార్త:** తన సొంత డాబా పైన పనిచేసుకుంటున్న



సందర్భంలో గ్రామ పంచాయితీ కరెంట్ వైరు తగిలి విద్యుత్ షాక్‌తో వ్యక్తి మృతి చెందిన సంఘటన చోటు చేసుకుంది. స్థానిక ఎస్సై మేడా ప్రసాద్ తెలిపిన వివరాల మేరకు మండల పరిధిలోని మీనవోలు గ్రామానికిచెందిన తాపీ మేస్త్రీ శీలం రవీంద్రరెడ్డి (27) తన ఇంటిపైన తాఫీ పని చేసుకుంటున్న సమయంలో కరెంట్ వైర్లు తగిలి విద్యుత్ షాక్‌కు డాబా పై నుండి కిందపడిపోవడంతో స్పృహ తప్పి పోయాడని వైద్యం కోసం ఆస్పత్రికి తరలించగా అప్పటికే మృతి చెందాడని తెలిపారు. మృతుడి భార్య త్రివేణి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ప్రసాద్ తెలిపారు.

## ద్విచక్ర వాహనం ఢీ: ఇరువురికి తీవ్ర గాయాలు

**కామేపల్లి, ఆగస్టు 22 ప్రభాతవార్త:** మోటార్ సైకిల్ ఢీ కొని ఇరువురు వ్యక్తులు తీవ్రంగా గాయపడిన సంఘటన కామేపల్లి మండలం జోగ్గూడెం గ్రామం వద్ద సోమవారం చోటు చేసుకుంది. అందుకు సంబంధించిన వివరాలు స్థానికులు కథనం మేరకు ఇలా ఉన్నాయి....జర్పల అరుణ స్కూల్ బస్సులో పిల్లల్ని ఎక్కిచ్చేందుకు రోడ్డు క్రాస్ చేస్తుండగా ఇల్లందు నుండి ఖమ్మం వెళ్లుతున్న ద్విచక్ర వాహనం ఢీ



కొంది. దీంతో మోటార్ సైకిల్ పై ప్రయాణీస్తున్న సాయి పవన్, రోడ్డు క్రాస్ చేస్తున్న జర్పల అరుణకి తీవ్ర గాయాలయ్యాయి. గాయపడిన వారికి కామేపల్లి 108 ఈఎంటీ బొల్లు లింగమూర్తి, ఫైలెట్ రాయల రామారావు ప్రథమ చికిత్స నిర్వహించారు. మెరుగైన వైద్యం కోసం ఖమ్మం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు.

## విజయవంతంగా ముగిసిన వజ్రోత్సవ వేడుకలు



**కామేపల్లి, ఆగస్టు 22 ప్రభాతవార్త:** కామేపల్లి మండలం గోవింద్రాల గ్రామ పంచాయితీ కార్యాలయంలో స్వాతంత్ర్య వజ్రోత్సవ ముగింపు వేడుకలలో భాగంగా ఐసిడిఎస్ ఆధ్వర్యంలో సోమవారం గేమ్స్, పాటలు, వెల్ బేబి షో కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు. ఆటపాటలు ఆనందాన్ని ఇస్తాయన్నారు. ఆరోగ్యానికి సైతం ఎంతగానో దోహదం చేస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపీటీసీ సునీతలక్ష్మీనారాయణ, సూపర్‌వైజర్ బి. వెంకటమ్మ, పంచాయితీ కార్యదర్శి విజయ, అంగన్వాడీ టీచర్లు కమల, చంద్రకళ, భాగ్యమ్మ, కళ్యాణి, సరోజ, ఉష, ఆశా కార్యకర్తలు, తల్లులు, పిల్లలు పాల్గొన్నారు.

## ముచ్చర్లలో మంచినీటి పైపులైన్లకు మరమ్మత్తులు

**కామేపల్లి, ఆగస్టు 22 ప్రభాతవార్త:**



కామేపల్లి మండలం ముచ్చర్ల గ్రామ పంచాయితీలో త్రాగునీటి సమస్యను సర్పంచ్ జాటోత్ జాయ్ లూసీ సోమవారం పరిష్కరించారు. పంచాయితీ పరిధిలో మరమ్మత్తులకు గురైన పైపులైన్లకు మరమ్మత్తు పనులు నిర్వహించి పున:రుద్దరిం చారు. ప్రజలకు త్రాగునీటి ఇబ్బంది కలగకుండా ఉండేందుకు దగ్గరుండి మరమ్మత్తులు చేయించారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ సెక్రటరీ బి. రవికుమార్, సిబ్బంది పాల్గొన్నారు.




# సింగరేణి కుటుంబాల సంక్షేమానికి అత్యధిక ప్రాధాన్యత

**-రక్షణతో కూడిన బొగ్గు ఉత్పత్తి,రవాణా కోసం కృషి చేస్తా**

**-మణుగూరు ఏరియా జీఎంగా భాద్యతలు స్వీకరించిన జీ. వేంకటేశ్వరరెడ్డి**

*మణుగూరు, ప్రభాతవార్త, ఆగష్టు22:*

సింగరేణి కుటుంబాల సంక్షేమానికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తానని, కార్మిక కుటుంబాలు సంతోషింగా ఉంటేనే ఉద్యోగులు అంకిత భావంతో వృతికి న్యాయం చేయగరని మణుగూరు ఏరియా జీఎం జీ. వేంకటేశ్వరెడ్డి అన్నారు. ఆయన సోమవారం మణుగూరు ఏరియా జీఎంగా భాద్యతలు స్వీకరించించారు. తొలుత ఏరియా అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మణుగూరు ఏరియా సింగరేణి ఉద్యోగులు, అధికారులు సమిష్టి కృషితో వార్షిక బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలను అధికమిస్తూ యావత్ సింగరేణిలో ప్రత్యేక



గుర్తింపు పొందటం మెచ్చుకోదగిన విషయమ న్నారు. ఈ ఏరియా గతంలో పొందిన రికార్డులను అధికమించేలా ఏరియా ఉద్యోగులు, అధికారులు, యూనియన్ల ప్రతినిధుల సహకారంతో రక్షణ, నాణ్యతతో కూడిన బొగ్గు ఉత్పత్తి, రవాణా జరిగేలా కృషి చేస్తానన్నారు. ఏరియాలో కార్మికులకు అవసరమైన అన్ని రకాల సౌకర్యాలు, వైద్యసదుపాయాలకు అత్యధిక ప్రాధాన్యతను ఇస్తానని ఆయన తెలిపారు.

## సింగరేణి జీఎం జక్కం రమేష్ దంపతులకు ఘనసన్మానం

*మణుగూరు, ప్రభాతవార్త, ఆగష్టు22 :*



జక్కం రమేష్ దంపతులను సన్మానిస్తున్న మణుగూరు ఏరియా సేవా సభ్యులు

సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా జీఎం జక్కం రమేష్ బదిలీపై కొత్తగూడెం ఏరియాకు వెళ్తున్న సందర్భంగా సింగరేణి ఎంప్లాయిస్ వైఫ్స్ అసోషియేషన్(సేవా)ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా ఆత్మీయ విడ్కోలు పలికారు. తొలుత జీఎ జక్కం రమేష్-వాణి దంపతులకు పూల గుచ్చాలు అందజేసి, శాలువాలు కప్పి జ్ఞాపికలతో ఘనంగా సత్కరించారు. మణుగూరు ఏరియా టీబీజీకేఎస్ ఉపాధ్యక్షులు వి. ప్రభాకర్‌రావు, అబ్దుల్‌రవూఫ్, సేవా కార్యదర్శి ఎస్‌కే షాకీరా, వి. రాజేశ్వరి, పి. సంధ్య, ఎస్డీ. జమీలబేగం, ఆర్.సత్యావతి, కౌసల్య, స్రవంతి, రమ, లక్ష్మి, పద్మ, కత్తార్, కనకలక్ష్మి, ఉమాదేవి, అనసూర్య, నాసర్ పాషా, మంగీలాల్, కుత్భుద్ధీన్ తదితరులు పాల్గొన్నారు.

## మణుగూరు ఏరియా జీఎం వేంకటేశ్వరరెడ్డి కలిసిన టీబీజీకేఎస్ నాయకులు

*మణుగూరు, ప్రభాతవార్త, ఆగష్టు22 :*



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా నూతన జీఎంగా భాద్యతలు స్వీకరించిన జీ. వేంకటేశ్వరరెడ్డిని సోమవారం స్థానిక జీఎం కార్యాలయంలో ఏరియా తెలంగాణ బొగ్గగని కార్మిక సంఘం(టీబీజీకేఎస్) బ్రాంచి నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీబీజీకేఎస్ కేంద్ర డిప్యూటీ జనరల్ సెక్రటరీ అబ్దుల్ రవూఫ్, ఏరియా బ్రాంచి నాయకులు కాపా శివాజీ, వర్మ, సీహెచ్‌వీ రెడ్డి, బానోత్ కృష్ణ, నాగేల్లి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఆదర్శమూర్తి కామ్రేడ్ సిద్ధికి జోహార్లు

**- సీపీఐ రాష్ట్రకార్యవర్గ సభ్యులు బొల్లోజు అయోధ్యాచారి**

*మణుగూరు, ప్రభాతవార్త, ఆగష్టు22 :*



ఆదర్శమూర్తి, నిస్వార్థనాయకుడు కామ్రేడ్ సిద్ధి వెంకటేశ్వర్లు మరణం బాదాకరమని, ఆయనకు విప్లవ జోహార్లు అని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బొల్లోజు అయోధ్యాచారి అన్నారు. ఆయన సోమవారం హైద్రాబాద్‌లో కామ్రేడ్ సిద్ధి వెంకటేశ్వర్లు భౌతికకాయాన్ని సందర్శించి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఉమ్మడి ఖమ్మం జిల్లా కార్యదర్శిగా పనిచేసిన సిద్ధి వెంకటేశ్వర్లు జిల్లాలో ఉద్యమాలకు, పోరాటాలకు శ్రీకారం చుట్టారని, ఆయన నమ్ముకున్న సిద్ధాంతం కోసం పార్టీలో పనిచేశారని, వారి ఆత్మకు శాంతి చేకూరాలన్నారు. వారి కుటుంబసభ్యులకు తన సానుభూతిని తెలిపారు. కామ్రేడ్ సిద్ధి వెంకటేశ్వర్లు మృతిపట్ల సీపీఐ జిల్లా కార్యవర్గసభ్యులు సరెడ్డి పుల్లారెడ్డి, మున్నా లక్ష్మికుమారి, మండల, పట్టణ కమిటీ కార్యదర్శులు దుర్గ్యాల సుధాకర్, జంగం మోహన్‌రావు, ఏఐటీయూసీ నాయకులు ఆర్.లక్ష్మినారాయణ, అక్కి నర్సింహారావు, ఎస్కే.సర్వర్, సోందె కుటుంబరావు, వై.రాంగోపాల్‌లు సంతాపాన్ని తెలిపారు.

## శ్రీవేంకటేశునీ ఆలయంలో జీఎం వేంకటేశ్వరరెడ్డి ప్రత్యేక పూజలు

*మణుగూరు, ప్రభాతవార్త, ఆగష్టు22 :*



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా జీఎంగా సోమవారం భాద్యతలు స్వీకరించిన జీ. వేంకటేశ్వరరెడ్డి తొలుత ఏరియాలోని పీవీ కాలనీలోగల శ్రీవేంకటేశ్వరస్వామి వారి ఆలయాన్ని సందర్శించి స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఏస్వోటూ జీఎం డి. లలిత్‌కుమార్, డీజీఎం(ఈఅండ్ఎం) ఎం. నర్సిరెడ్డి, ఏరియా అస్పత్రి వైద్యులు డాక్టర్ శేషగిరిరావు, ఏరియా టీబీజీకేఎస్ బ్రాంచి ఉపాధ్యక్షులు వి. ప్రభాకర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

## అసంఘటిత కార్మికులకు సామాజిక భద్రత కల్పించాలి

**- మణుగూరు కార్మికశాఖ అధికారికి వినతిపత్రం అందజేసిన ఏఐటీయూసీ బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ నాయకులు**

*మణుగూరు, ప్రభాతవార్త, ఆగష్టు22 :*



అసంఘటిత కార్మికులకు సామాజిక భద్రత కల్పించాలని, నిర్మాణ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ ఏఐటీయూసీ బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ దేశవ్యాప్త పిలుపులో భాగంగా సంఘం నాయకులు సోమవారం మణుగూరు కార్మికశాఖ కార్యాలయ అధికారికి పలు సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. భవననిర్మాణాల నుంచి సెస్ వసూళుకు ప్రత్యేక సిబ్బందిని నియమించాలని, కార్మికుల అడ్డాల వద్ద చట్టంలో రూపొందిన మేరకు అన్నివసతులు ఏర్పాటుచేయాలని, 56సంవత్సరాలు నిండిన ప్రతి కార్మికునికి రూ.5వేలు పెన్షన్ ఇచ్చి కేంద్రరాష్ట్ర ప్రభుత్వాల సంక్షేమ పథకాలు అమలుచేయాలని, ప్రమాదంలో మరణించిన కార్మికుల కుటుంబాలకు రూ.10లక్షలు, సహజ మరణానికి రూ.5లక్షలు, పెళ్లికానుకగా ఒక లక్ష, మెటర్నిటికీ రూ.50వేలు పెంచాలని, పిల్లలకు స్కాలర్‌షిప్ సౌకర్యం కల్పించాలని, డబుల్‌బెడ్‌రూమ్ ఇండ్లు భవననిర్మాణ కార్మికులకు వర్తింపజేయాలని తదితర డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అందజేసినట్లు బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) జిల్లా అధ్యక్షులు వేర్పుల మల్లికార్జున్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ అనుబంధ యూనియన్ల నాయకులు కొత్తపల్లి సీతారాములు, మెలారపు సురేందర్‌రెడ్డి, సర్వ కృష్ణ, కాకర్ల రమణయ్య, ఎడ్డిబోయిన వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ఆటలపోటీలు

*మణుగూరు, ప్రభాతవార్త, ఆగష్టు22 :*



మణుగూరు పట్టణంలోని మాంటిస్సోరి శ్రీసత్యభాస్కర పాఠశాలలో స్వాతంత్ర్య భారత వజ్రోత్సవ వేడుకల ముగింపు కార్యక్రమంలో భాగంగా సోమవారం విద్యార్థులకు ఆటలపోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు పాఠశాల అధ్యక్షులు ముల్లంగి శివారెడ్డి, ప్రధానోపాధ్యాయులు ఐసక్ థామస్‌లు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న ఆటో డ్రైవర్

*కరకగూడెం,ప్రభాతవార్త:*

కరకగూడెం గ్రామానికి చెందిన ఓ ఆటోడ్రైవర్ మానవత్వం చాటుకున్నాడు.ఆటోడ్రైవర్ గాడిపెల్లి రవి సోమవారం ప్రదానరహదారి పై తనకు దొరికిన హ్యాండ్ బ్యాగ్,అందులోని విలువైన వస్తువులు స్థానిక పోలీస్ స్టేషన్‌లో అందజేశాడు.దీంతో బ్యాగు పోగొట్టుకున్న బాధితులు ఆనందం వ్యక్తం చేశారు కరకగూడెం ఎస్ఐ నాగబిక్షం ఆటోడ్రైవర్‌ను ప్రశంసించారు.



## బ్యాంకు మేనేజర్‌కు కరోనా

*కరకగూడెం,ప్రభాతవార్త:*



మండల కేంద్రంలోని ఏపీజీవీబీ బ్యాంకు మేనేజర్ సోమవారం కరకగూడెం వైధ్యశాలలో నిర్వహించిన కరోనా పరీక్షలు నిర్వహించగా పాజిటివ్‌గా తేలినట్లు వైధ్యాధికారి డా.పర్షియానాయక్ తెలిపారు.మండల ప్రజలు జాగ్రత్తగా ఉండాలని,ఎవరికైనా దగ్గు,జలుబు.జ్వరం,ఒళ్లునొప్పులు వంటి లక్షణాలతో బాధపడుతుంటే స్థానిక పీహెచ్‌సీకీ వచ్చి కరోనా పరీక్షలు చేయించుకోవాలని సూచించారు.కాగా బ్యాంకు ఆవరణలో పంచాయితీ సిబ్బంది శానిటైజ్ చేశారు.

# క్రమశిక్షణతో చదివితే ఉత్తమ ఫలితాలు

## నలుగురికి విద్యార్థులకు ట్రిపుల్ఐటి బాసరాలో సీట్లు






**దుగ్గొండి, ఆగస్టు 22, ప్రభాతవార్త**

క్రమశిక్షణతో చదివితే ఉత్తమ ఫలితాలు వస్తాయని ప్రధానాపాద్యాయుడు రెడ్డి ప్రవీణ్‌కుమార్ అన్నారు. మండల కేంద్రం ప్రభుత్వ హైస్కూల్‌లో నలుగురి విద్యార్థులకు బాసరా ట్రిపుల్ఐటిలో బత్తుల రాజేష్, చిరూరి సుప్రియ, నల్లబెల్లి శ్రీవిద్య, ఇనుముల సుభాష్‌లకు సీట్లు సాధించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కష్టపడి ఇష్టంతో చదివితే ఉత్తమ ఫలితాలు వస్తాయన్నారు. నిరుపేద విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలో చదువుకుంటే మంచి ఫలితాలు వస్తాయన్నారు.

దూర ప్రాంతాలకు వెళ్లి ఇబ్బందులు పడకుండా దగ్గరలో ఉన్న ప్రభుత్వ పాఠశాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం విద్యార్థులను శాలువాలతో ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రావుల దేవేందర్, జనార్ధన్, మహేష్, సుశీల, కరుణ, వెంకన్న, పీఈటి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# అంగన్‌వాడీ కేంద్రాలకు సొంత భవనాలు కరువు..!

## ఇబ్బందులు పడుతున్న టీచర్లు- పట్టించుకోని అధికారులు



**శాయంపేట, ఆగస్టు 22, ప్రభాతవార్త:**

గర్భవతులకు,, బాలింతలకు, 0-5సంవత్సరాల పిల్లల వరకు అనేక పథకాల ద్వారా ప్రభుత్వం సేవలందిస్తున్న అంగన్‌వాడీ స్కూల్ ఎంతో ప్రాముఖ్యత కలిగింది. అటువంటి అంగన్‌వాడీ స్కూల్‌కు సొంత భవనం లేకుండా అద్దెగదిలో సేవలు కొనసాగిస్తున్న వైనం. శాయంపేట మండలంలోని మొత్తం 58అంగన్‌వాడీ సెంటర్లు ఉండగా 8సెంటర్లకు సొంతభవనాలు ఉన్నాయి. కొత్తగట్టుసింగారం గ్రామపంచాయతీ పరిధిలోని ఈ ఊర్లో 350కుటుంబాలు దాదాపు 1200మంది ప్రజలు నివసిస్తున్నారు. ఈ ఊరికి అంగన్‌వాడీ స్కూల్ మూడు అందుబాటులో కి వచ్చినా ప్రభుత్వం ఒంతభవనం లేకపోవడంతో అంగన్‌వాడీ స్కూల్‌ను సరైన వసతులు లేని ప్రాథమిక పాఠశాలలో ఒకేగదిలో మూడుసెంటర్లు నిర్వహిస్తున్నారు. వర్షాకాలంలో వర్షపు నీరు రావడం వలన అక్కడ ఉన్న పోషకాహార పదార్థాలు తదితర వస్తువులుతడిసి ముద్దవుతున్నాయని, స్కూల్ చుట్టూ పిచ్చిమొక్కలు ఉండడం వల్ల విషపురుగులు వస్తాయని పిల్లలను అంగన్‌వాడీ స్కూల్‌కు పంపించడానికి తల్లిదండ్రులు భయభ్రాంతులకు గురవుతు స్కూల్‌కు పంపించడానికి నిరాకరిస్తున్నారు. మండలంలోని వివిధ గ్రామాల్లో అంగన్‌వాడీ స్కూల్‌కు సరైన దారి కూడా లేదు. అక్కడ నివసిస్తున్న ప్రజలు ఎన్నో పర్యాయాలు అంగన్‌వాఈ సొంత భవనానికి ప్రభుత్వ అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ప్రయోజనం లేకపోయింది. ఈ గ్రామంలో ఐదుసంవత్సరాల లోపు పిల్లలు 33మంది ఉన్నారు. బాలింతలు, గర్భవతులు 33మంది ఉన్నారు. ఇక్కడున్న గ్రామస్తులు పలుపర్యాయాలు ప్రభుత్వ అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఎటువంటి ప్రయోజనం లకపోయింది. ప్రస్తుతం కొన్ని గ్రామాల్లో ఉన్న అంగన్‌వాడీ టీచర్అద్దెచెల్లించుకుంటు గదిలోనేఅంగన్‌వాడీ స్కూల్‌ను నిర్వహిస్తున్నామని తెలిపారు. చిన్నపిల్లలకు టీకాలు వేయించుకునేందుకు అక్కడికి వచ్చిన బాలింతలు, గర్భవతులు, చిన్నపిల్లలు కూర్చోవడానికి సదుపాయం లేకపోవడంతో ఇబ్బందులకు గురవుతున్నారు. గ్రామ పరిసర ప్రాంతాల్లోనే ప్రభుత్వ భూములు ఉన్నా ప్రభుత్వానికి అంగన్‌వాడీ భవన నమూనా పంపించినా ప్రభుత్వ అధికారులు పట్టించుకోవడం లేదు. అంగన్‌వాడీ స్కూల్‌ను త్వరగా నిర్మించాలని ఎమ్మెల్యేను కోరామని తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వ అధికారులు, ప్రజాప్రతినిధులు శ్రద్ధ చూపి అంగన్‌వాడీ సొంత భవనం ఏర్పాటు చేయాలని మండలంలోని వివిధ గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

### 25న భూనిర్వాసితుల అభ్యంతరాలపై విచారణ

**మహదేవపూర్, ఆగస్టు 22, ప్రభాతవార్త**

మహదేవపూర్ మండలంలోని కాళేశ్వరం, కన్నెపల్లి శివారు నుండి జాతీయ రహదారికి సంబంధించి వచ్చిన అభ్యంతరాలపై ఈనెల 25 గురువారం విచారణ జరుగుతుందని ఎంపిపి బి.రాణిబాయి-రామారావు సోమవారం ప్రకటనలో పేర్కొన్నారు.

రెవెన్యూ డివిజనల్ అధికారి, జాతీయ రహదారి వరంగల్ ఈఈ, అసిస్టెంట్ డైరెక్టర్, సర్వే డిపార్ట్‌మెంట్ భూపాలపల్లి, ఎన్‌హెచ్ ఏఈఈ, తహశీల్దార్ విజేందర్, కన్సల్టెంట్ తదితరులు కాళేశ్వరం రానున్నారని తెలిపారు. కాళేశ్వరం ఎంపిటీసీ, కాళేశ్వరం, మెట్‌పల్లి సర్పంచ్‌లతో పాటు భూనిర్వాసితులు హాజరు కాఆవలని ఎంపిపి తెలిపారు.

# నెల్లికుదురు మండలంలోనే కొనసాగుతాం

## ఎంపిపి, మేజారీటి జిపి పాలకవర్గం



**నెల్లికుదురు, ఆగస్టు 22, ప్రభాతవార్త**

ఇటీవల ప్రభుత్వం ఏర్పాటు చేసిన నూతన మండలాల్లో ఒకటైన ఇనుగుర్తిలో కి ఎట్టి పరిస్థితిలో తమ గ్రామం మేచరాజుపెల్లిని చేర్చోద్దని, మండల వ్యవస్థ ఏర్పాటు ఐనప్పటి నుండి మేము కొనసాగుతున్న మండలం నెల్లికుదురు మండలంలోనే కొనసాగుతామని స్థానిక ఎంపిపి ఎర్రబెల్లి మాదవినవీన్‌రావు డిమాండ్ చేశారు. సోమవారం మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో మేచరాజుపెల్లి గ్రామానికి చెందిన గ్రామ పంచాయతీ పాలకవర్గం వార్డు సభ్యులు 5వ వార్డు సభ్యులు అంగోతు నీల, 7వ వార్డు సభ్యులు ఎర్రం స్వరూప, 8వ వార్డు సభ్యులు పెద్దగాని సుగుణమ్మ ( మేచరాజుపెల్లి ఉప సర్పంచ్), 9వ వార్డు సభ్యులు అన్వర్, 3వ వార్డు సభ్యులు గొడుగు వెంకన్న, 6వ వార్డు సభ్యులు దేగల వెంకన్నలతో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ....మేము ఇనుగుర్తి మండలంలో తమ గ్రామం మేచరాజుపెల్లి గ్రామాన్ని చేర్చాలా వద్దా అనే అంశంపై గ్రామసభ నిర్వహించగా దాదాపు 4వందల మంది హాజరైన సమావేశంలో 90శాతం పైగా నెల్లికుదురు మండలంలోనే కొనసాగుతామని సిఫారస్ చేయగా, కేవలం 10శాతం మంది మాత్రమే ఇనుగుర్తి మండలం వైపు సిఫారస్ చేశారన్నారు. అదే విదంగా గ్రామపంచాయతీ పాలక వర్గం విషయంలోకి వస్తే మొత్తం 10మంది వార్డు సభ్యులకు గాను 07మంది వార్డు సభ్యులు ముక్తకంఠంతో నెల్లికుదురు మండలంలోనే కొనసాగటానికి తీర్మాణానికి సిద్దంగా ఉన్నారన్నారు.

కానీ సదరు గ్రామసర్పంచ్ వార్డు సభ్యులకు తెలియకుండా గ్రామసర్పంచ్ స్వంతంగా తన లేటర్‌ప్యాడ్‌పై ఇనుగుర్తి గ్రామంలో చేరుతామంటూ ఇచ్చిన అపత్రం చెల్లనేరదన్నారు. ఈ విషయంపై సోమవారం జిల్లా కలెక్టర్ శశాంకకు వివరిస్తూ వినతిత్రం అందచేసినట్లు తెలిపారు.

**నెల్లికుదురు మండలంలోనే కొనసాగించాలి : 3,5,6,7,9,10వ వార్డు సభ్యులు**

మాగ్రామాన్ని ఎట్టిపరిస్థితుల్లో నెల్లికుదురు మండలంలోనే కొనసాగించాలి, మాకు తెలియకుండా సర్పంచ్ తన ఇష్టానుసారం ఇనుగుర్తి మండలంలోకి వెళ్తామన్నట్లు లేటర్ ఇచ్చారు, కానీ మేము ఒప్పుకోం. నూతన మండలం ఇనుగుర్తిలో కలుపడం వలన మా గ్రామం డివిజన్ మార్పుతో అనేక దూరం పోవాలి ్స వస్తుందన్నారు. ప్రస్తుతం ఉన్న మండలం నెల్లికుదురు తొర్రూరు డివిజన్‌లో ఉండటం వలన స్వల్ప దూరమే ఉండి ఇటు మండలం పనులు, అటు రెవిన్యు డివిజన్ పనులను ప్రజలు చేసుకొవడానికి అనుకూలంగా ఉంటుంది. ఎక్కువ మంది గ్రామప్రజలు, వార్డు సభ్యులు నెల్లికుదురు మండలంలో కొనసాగడానికే సిద్దంగా ఉన్నాం. మమ్ములీ్న కాదని సర్పంచ్ ఒక్కడు ఇచ్చిన లేటర్ చెల్లదని, ఈ విషయంపై




# టెక్నిషియన్‌లను హెచ్ అండ్ ఎంఎంలోనే కొనసాగించాలని జీఎంకు వినతి



**సత్తుపల్లి, ఆగస్టు 20, ప్రభాతవార్త:**

జేవీఆర్ ఓసి పరిధిలో గత కొంత కాలంగా హెచ్‌ఎంఎంపై పనిచేస్తున్న టీటీసీ ట్రైనీడ్ అయిన టెక్నిషియన్‌లను ఆ విభాగంలోనే కొనసాగించాలని కొత్తగూడెం ఏరియా సింగరేణి జీఎం నరసింహారావుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హెచ్ అండ్ ఎంఎంలో గత కొంత కాలంగా పనిచేస్తున్న టెక్నిషియన్‌లను ఈపీసిహెచ్‌పి కి బధిలీ చేస్తూ కార్మికులను ఇబ్బందులు పెడుతున్నారని వీరు గత 10 నుంచి 15 సంవత్సరాలకు పైగానే హెచ్ అండ్ ఎంఎంపై పనిచేస్తూ కంపెనీకి సేవలందిస్తున్నారని ఇప్పుడు వారిని ఈపీసీహెచ్‌పీకి బదిలీ చేయడం సమంజసం కాదని వారికి 50 సంవత్సరాల వయస్సు ఉంటుందని తెలిపారు. ఈ విషాయాన్ని పరిగణలోకి తీసుకొని వారిని యదా స్థితిలో నే ఉండి విధులు నిర్వహించే విధంగా చర్యలు తీసుకోవాలని జీఎం దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎండి రజాక్ తదితరులు పాల్గొన్నారు.

## కొనసాగుతున్న వీఆర్ఏల సమ్మె

**నెక్కొండ, ఆగస్టు 22, ప్రభాతవార్త**

మండల కేంద్రంలో వీఆర్ఏల సమ్మె సోమవారం నాటికి 29వ రోజుకు చేరుకుంది. అంబేద్కర్ సెంటర్ వద్ద వీఆర్ఏలు మానవహారంగా ఏర్పడిన నినాదాలు ఇచ్చారు. నెక్కొండ తహసీల్దార్ కార్యాలయం ముందు తెలంగాళణ రాష్ట్ర వీఆర్ఏ జేసీ పిలుపు మేరకు నిరవదిక సమ్మె చేయకు నిర్ణయించి నెక్కొండ మండల వీఆర్ఏలు 10గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు శాంతియుత సమ్మె కొనసాగించారు. ఇట్టి సమ్మెను ముఖ్యమంత్రి హామీలు వీఆర్ఏలకు పేస్కేలు జీవోను వెంటనే విడుదల చేయాలన్నారు. అర్హులైన వీఆర్ఏలకు పదోన్నతులు కల్పించాలని, 55 సంవత్సరాలు పైబడిన వీఆర్ఏల స్థానంలో వారి వారసులకు ఉద్యోగాలు కల్పించాలన్నారు. ఇటి డిమాండ్స్ ముఖ్యమంత్రి హామీలు నెరవేర్చే వరకు ఇదే విధంగా సమ్మెను కొనసాగిస్తామని రాష్ట్ర వీఆర్ఏలు నిర్ణయించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో వీఆర్ఏల వరంగల్ జిల్లా జేఏసి జిల్లా కో కన్వీనర్ కర్ణకంటి రాజేష్, నెక్కొండ మండల జెఏసీ చైర్మన్ సింగారపు రమేష్, కో చైర్మన్ ఇల్లుటూరి రవికుమార్, కన్వీనర్ మహ్మద్ సహారా తదితర వీఆర్ఏలు పాల్గొన్నారు

## గీతాకార్మికుడికి పరామర్శ

**చెన్నారావుపేట, ఆగస్టు 22, ప్రభాతవార్త**

మండలంలోని లింగగిరి గ్రామంలో గీత కార్మికున్ని ఆ సంఘ బాధ్యులు సోమవారం పరామర్శించారు. గ్రామానికి చెందిన మంద అఖిల్ ఇటీవలే తాడిచెట్టుపై నుండి పడి తీవ్రంగా గాయపడ్డాడు. విషయం తెలుసుకున్న మోకుదెబ్బ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అనంతుల రమేష్‌గౌడ్ గ్రామానికి చేరుకొని బాదితున్ని పరామర్శించి మనోధైర్యం కల్పించారు. తగిన ఆర్ధిక సహాయం అందేలా కృషి చేస్తామని వారు పేర్కొన్నారు. పరామర్శించిన వారిలో జిల్లా నాయకులు దొనికెల సారంగపాణి, అంబాల రాజగోపాల్, మండల అధ్యక్షుడు లింగాల వెంకన్నగౌడ్, గ్రామ సంఘం అధ్యక్షుడు పులి చిన్న రమేష్‌గౌడ్, మంద వెంకటేశ్వర్లు, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## గౌడ సంఘం రాష్ట్ర కార్యదర్శిగా శ్రీనివాస్‌గౌడ్

**నర్సంపేట, ఆగస్టు 22, ప్రభాతవార్త**

తెలంగాణ గౌడ సంఘం రాష్ట్ర కార్యదర్శిగా గీసుగొండ మండలం మచ్చాపురం గ్రామానికి చెందిన కక్కెర్ల శ్రీనివాస్‌గౌడ్ నియమితులయ్యారు. ఈ మేరకు రాష్ట్ర వ్యావస్థాపక అధ్యక్షుడు పల్లె లక్ష్మణ్‌రావుగౌడ్ ఇందుకు సంబందించిన నియామకపు ఉత్తర్వులు సోమవారం జారీ చేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ గౌడ కులస్తులందరిని సమన్వం చేస్తూ తసమస్యల పరిష్కారానికి తనవంతు కృషి చేయడం జరుగుతుందన్నారు.




## చిరంజీవి బ్లడ్‌బ్యాంక్‌లో రక్తదానం చేసిన అభిమానులు

*పాల్వంచ, ఆగష్టు 22 - ప్రభాతవార్త:*



మెగాస్టార్ చిరంజీవి జన్మదినం సందర్భంగా హైదరాబాద్‌లోని చిరంజీవి బ్లడ్‌బ్యాంక్‌లో పాల్వంచకు చెందిన ఖాసీం ఆధ్వర్యంలో అభిమానులు రక్తదానం చేశారు. మెగా అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని రక్తదానం చేశారు. జబర్దస్త్ ఫేమ్ రచ్చ రవి, గెటప్‌శ్రీనులు పాల్గొని అభిమానులతో మాట్లాడారు.

## కేటీపీఎస్‌లో నిలిచిన విద్యుత్ ఉత్పత్తి

*పాల్వంచ, ఆగష్టు 22 - ప్రభాతవార్త:*

కేటీపీఎస్ 5వ దశ 9వ యూనిట్‌లో విద్యుత్ ఉత్పత్తికి సోమవారం తెల్లవారు జామున అంతరాయం ఏర్పడింది. యూనిట్‌లోని ఐఅండ్‌సీ విభాగంలో సమస్య తలెత్తకుండా తెల్లవారు జామున 4 గంటలకు యూనిట్ ట్రిప్ అయింది. దీంతో ఇంజనీరింగ్ అధికారులు యుద్ద ప్రాతిపదికన యూనిట్‌ను నిలుపుదల చేసి కేవలం నాలుగు గంటల తరువాత మరలా ఉదయం 8 గంటలకు యూనిట్‌లో విద్యుత్ ఉత్పత్తిని తిరిగి చేపట్టారు.

## కారు అద్దాలను పగులగొట్టిన దుండగులు

*చుంచుపల్లి, ఆగష్టు 22 - ప్రభాతవార్త:*



మండలంలోని రామాంజనేయకాలనీ పంచాయతీ పరిధిలోని గాంధీనగర్‌కాలనీ అర్ధరాత్రి మద్యం మత్తులో కొందరు ఆకతాయిలు ఇంటి ముందు పార్కింగ్ చేసిన కార్ల అద్దాలను పగులగొట్టి బీభత్సం సృష్టించారు. సోమవారం ఉదయం కార్లను చూసిన యజమానులు ఒక్కసారిగా అవాక్కయ్యారు. తమ ఇంటి ముందు పెట్టుకున్న కార్లకు రక్షణ లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గతంలోనూ బాబూక్యాంప్ భగత్‌సింగ్ బొమ్మ సమీపంలో తప్పతాగి మద్యం మత్తులో యువకులు అర్ధరాత్రి రాళ్లు విసురుతూ ఇళ్ల ముందు వీరంగం సృష్టించారు. దీంతో బాధితులు 100కు ఫోన్ చేసి సమాచారం అందించారు. పోలీసులు అక్కడికి చేరుకొని విచారణ చేపట్టారు. దీనిపై చుంచుపల్లి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



# బాధ్యతలు చేపట్టిన జీఎంకు సన్మానం

*కొత్తగూడెం సింగరేణి, ఆగష్టు 22 - ప్రభాతవార్త:*



సింగరేణి మణుగూరు ఏరియానుంచి కొత్తగూడెం ఏరియాకు బదిలీపై వచ్చిన జీఎం జక్కం రమేష్‌ను ఏరియా అధికారులు, టీబీజీకేఎస్ ఏరియా ఉపాధ్యక్షుడు ఎండీ రజాక్ ఆధ్వర్యంలో సన్మానించారు. ఆయనకు పుష్పగుచ్ఛలు అందించి స్వాగతం పలికారు. ఉద్యోగులకు అవసరమైన సంక్షేమ, అవసరమైన సహకారాలు అందిస్తానని జీఎం చెపాపరు. నాయకులు, కార్మికులు, ఉద్యోగులు ఏరియాలో వందశాతం ఉత్పత్తి లక్ష్యాన్ని సాధించేందుకు తోడ్పాటును అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో 11మెన్ కమిటీ మెంబర్ కాపు కృష్ణ, కూసన వీరభద్రం, పిట్ సెక్రటరీలు చిలక రాజయ్య, చెరిపల్లి నాగరాజు, శనిగరపు శంకర్, శ్రీరాంమూర్తి, ఎండీ సత్తార్‌పాషా, శనిగరపు కుమార్, సుద్దాల నరసింగం, నటరాజ్, శేఖర్‌బాబు, మురళీకృష్ణ, గోపు కుమారస్వామి, మురాద్, పొదిలి శ్రీనివాసరావు, గుండా రాయలింగు తదితరులు పాల్గొన్నారు.

## విశ్వాస్ ఆస్పత్రిని ప్రారంభించిన ఎమ్మెల్యే

*చుంచుపల్లి, ఆగష్టు 22 - ప్రభాతవార్త:*



మండలంలోని విద్యానగర్ కాలనీ పంచాయతీలో అత్యాధునిక సదుపాయాలతో ప్రముఖ సర్జన్ డాక్టర్ విజయకుమార్ సారధ్యంలో ఏర్పాటు చేసిన విశ్వాస్ మల్టీ స్పెషాలిటీ ఆస్పత్రిని కొత్తగూడెం ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు సోమవారం ప్రారంభించారు. అత్యాధునిక పరిణామాలతో అన్ని రకాల వ్యాధులకు ప్రజలకు సేవలు అందించడం శుభ పరిణామం అని అన్నారు. జెడ్పీ వైస్ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్‌రావు, ఎంపీపీ బాదావత్ శాంతి, కో ఆప్షన్ మెంబర్ వాసిరెడ్డి మురళి, ఆరీఫ్‌ఖాన్, టీఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షుడు కన్నీ, టీఆర్ఎస్ మండల కార్యదర్శి బొమ్మిడి శ్రీకాంత్, బాదావత్ సీతారాములు, అశోక్, హరి, బాచీ, శివ, కృష్ణమోహన్, ప్రముఖ రాజకీయ నాయకులు, మండల ప్రజలు పాల్గొన్నారు.

## వజ్రోత్సవ ముగింపు వేడుకల్లో పాల్గొన్న కలెక్టర్

*కొత్తగూడెం, ఆగష్టు 22 - ప్రభాతవార్త:*



సోమవారం హైదరాబాద్ ఎల్‌బీనగర్ స్టేడియంలో జరుగుతున్న స్వాతంత్ర్య వజ్రోత్సవ ముగింపు వేడుకల్లో జిల్లాకలెక్టర్ దురిశెట్టి అనుదీప్ పాల్గొన్నారు. కలెక్టర్‌తో పాటు జిల్లా అధికారులు కూడా పాల్గొన్నారు.

## అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు ప్రోత్సాహకాలు

*సుజాతనగర్, ఆగష్టు 22 - ప్రభాతవార్త:*



మండల పరిధిలోని గరీబ్‌పేట గ్రామ పంచాయతీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి పరీక్షల్లో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు సోమవారం నగదు ప్రోత్సాహక బహుమతులను అందించారు. కాంగ్రెస్ సీనియర్ నాయకుడు నర్సింగ్ బిక్షం చేతుల మీదుగా వీటిని అందించారు. జెట్టి నవ్యతేజకు మొదటి బహుమతి, గంగుల స్వాతిశ్రీకి రెండవ బహుమతి, బర్గెల కార్తీకేయకు మూడవ బహుమతిని అందించారు. వజ్రోత్సవ వేడుకల్లో భాగంగా నిర్వహించిన పోటీల్లో విజేతలైన వారికి బహుమతులు అందించారు. హెచ్ఎం ,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## హెల్త్ కార్డు ఉన్న విశ్రాంత ఉద్యోగులకు ఉచిత వైద్య సేవలు అందించాలి

*కొత్తగూడెం, ఆగష్టు 22 - ప్రభాతవార్త:*



సింగరేని ఆస్పత్రుల్లో హెల్త్ కార్డు ఉన్న విశ్రాంత ఉద్యోగులకు ఉచిత వైద్య సేవలు అందించాలని సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయిసే వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం యాజమాన్యానికి వినతి పత్రాన్ని అందించారు. సంస్థ అభివృద్ధికి దాదాపు 30, 40 సంవత్సరాలు పనిచేసి పదవీ విరమణ చేసిన కార్మిక దంపతులిద్దరికీ రూ.8 లక్షల వరకు సీపీఆర్ఎంఎస్ కింద మెడికల్ కార్డు ఇచ్చారని, స్థానిక సింగరేణి ఆస్పత్రుల్లో కూడా తమకు ఉచిత వైద్యం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు దండంరాజు రాంచందర్‌రావు, ఆళవందార్ వేణుమాధవ్‌లు, ఏఐటీయూసీ నుంచి వాసిరెడ్డి సీతారామయ్య, దమ్మాలపాటి శేషయ్య తదితరులు పాల్గొన్నారు.

## వజ్రోత్సవ ముగింపు వేడుకలకు కదిలిన ప్రజా ప్రతినిధులు

*కొత్తగూడెం, ఆగష్టు 22 - ప్రభాతవార్త:*



గత పక్షం రోజుల పాటు అట్టహాసంగా కొనసాగిన స్వతంత్ర భారత వజ్రోత్సవ ద్విసప్తాహం ముగింపు వేడుకలు హైదరాబాద్ ఎల్‌బీనగర్ స్టేడియంలో ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు జిల్లా నుంచి ప్రజా ప్రతినిధులు, అధికారులు అధిక సంఖ్యలో తరలి వెళ్లారు. సోమవారం తెల్లవారు జామున ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన బస్సుల్లో జిల్లా నుంచి బయల్దేరి వెళ్లారు. ఎంపీపీలు, జెడ్పీటీసీలు, ఆలయాల చైర్మన్లు, స్థానిక ప్రజా ప్రతినిధులు, ప్రాథమిక సహకార సంఘాల చైర్మన్లు, రైతుబంధు సమితి కమిటీ కో ఆర్డినేటర్లు, జిల్లా అధ్యక్షుడు వెళ్లారు.



# పింఛన్ మంజూరు సరి డబ్బుల మాటేంటి

## - ప్రొసీడింగ్స్ చేతులో పెట్టి

## చేతులు దులుపుకుంటారా: కామేష్

కొత్తగూడెం, ఆగస్టు 22 - ప్రభాతవార్త:

కేసీఆర్ రెండవసారి ఎన్నికల సమయంలో 57 సంవత్సరాలు నిండిన వృద్దులకు పింఛన్లు ఇస్తానని హామీ ఇచ్చి నేటికీ అమలు చేయడం లేదని, ఇటీవల స్వాతంత్ర్య వజ్రోత్సవ వేడుకల్లో రాష్ట్ర వ్యాప్తంగా 10 లక్షల పింఛన్లు మంజూరు చేసి త్రివర్ణా పతాకం సాక్షిగా ప్రొసీడింగ్స్ కాగితాలు చేతుల్లో పెట్టి లబ్దిదారులకు నగదును వారి ఖాతాల్లో వేయకుండా ప్రజలకు మధ్యపెట్టడమేంటని బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్ ప్రశ్నించారు. నాగుల రవికుమార్ అధ్యక్షతన సోమవారం హెడ్డాఫీస్ వద్ద ఉన్న ఎస్సీ,ఎస్టీ అసోసియేషన్ హాల్‌లో జరిగిన సమీక్షా సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ... గత కొన్ని ఏండ్లుగా వృద్దులు, వింతువులు, వికలాగులు, ఒంటరి మహిళలు, గీత కారిర్మకులు,



బోధకాలగ్రస్తులు కొన్ని ఏండ్లుగా కండ్ల కాయలు కాసేలా ఎదురుచూస్తున్నారని, ఇప్పుడైనా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా అయినా పింఛన్లు మంజూరయ్యాయని లబ్దిదారులు సంతోషించారరని, కానీ నేటికీ వారి ఖాతాల్లో పింఛన్ నగదు జమ కాకపోవడంతో వారు ఆవేదన చెందుతున్నారన్నారు. మున్సిపాలిటీలోని 36 వార్డుల్లో సుమారు నాలుగువేల మందికి పైగా ధరఖాస్తు చేసుకున్నారని, కానీ 48 మందికి మాత్రమే పింఛన్లు మంజూరు కావడం ఇది అధికారుల నిర్లక్ష్యామా లేక పాలపక్షం వైఫల్యామా అర్థం కావడం లేదని విమర్శించారు. అర్హులందరికీ పింఛన్లు మంజూరు చేసి వారి ఖాతాల్లో నగదును జమ చేయాలని కోరారు. ఈ సమావేశంలో జున్ను రవి, కేసుపాక కృష్ణ, వీణ, వీరస్వామి, గుడివాడ రాజేందర్‌లు పాల్గొన్నారు.

# అక్రమాలపై ప్రశ్నిస్తే అపనిందలా

## - సింగరేణి స్థలాల ఆక్రమణపై ఎస్టేట్ అధికారులు స్పందించాలి

కొత్తగూడెం, ఆగస్టు 22 - ప్రభాతవార్త:




మాట్లాడుతున్న నరాల సత్యనారాయణ

సింగరేణి స్థలాలు అన్యాక్రాంతం అవుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదనిపిస్తోందని వైఎస్సార్‌టీపీ నియోజకవర్గ ఇంచార్జి నరాలసత్యనారాయణ అన్నారు. కొత్తగూడెం మున్సిపాలిటీ పరిధిలోని నూతన గృహ నిర్మాణాలకు అనుమతి ఇవ్వొద్దని సింగరేణి అధికారులు ఓపక్కన చెబుతున్న కొత్తగూడెం మున్సిపాలిటీ ఆరు గృహ నిర్మాణాలకు అనుమతి ఎలాఇస్తున్నారో అర్థం కావడం లేదన్నారు. 14వ వార్డులో ఓ గృహానికి 100 గజాల స్థంలో గత50 సంవత్సరాలుగా నివాసం ఉంటున్నామని తెలుపుతూ క్రమబద్దీకరణకు ధరఖాస్తు చేసుకుంటే అధికారులు ఏకంగా 254 గజాలకు ఎలా క్రమబద్ధీకరణ పట్టా ఇచ్చారనేది అర్థం కాని ప్రశ్నగా మారిందని అన్నారు. సింగరేణి స్థలాల్లో పెద్దలకు ఒక న్యాయం, పేదలకు ఒక న్యాయమని ఆరోపించారు. అధికారులు ఈ విషయాలపై సమగ్ర విచారణ జరిపించాలని కోరారు. జిల్లా నాయకులు సలీం, దేవరాజ్, వెంకట రమణ, మురళి జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# శివాలయ నిర్మాణానికి శంకుస్థాపన

పాల్వంచ రూరల్, ఆగస్టు 22 - ప్రభాతవార్త:

మండలంలోని పెద్దమ్మగుడి ఆవరణలో శివాలయ నిర్మాణానికి ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు చేతుల మీదుగా శంకుస్థాపన కార్యక్రమాన్ని నిర్వహించారు. దేవస్థాన ఆవరణలో దాతల నిధులు రూ.74 లక్షలతో చేపట్టే పెద్దపురీశ్వర స్వామి ఆలయం (శివాలయం) నిర్మాణానికి ఆలయ వేద పండితుల ఆధ్వర్యంలో వేద మంత్రాల నడుమ పూజలు చేశారు. శంకుస్థాపన శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. ఆలయ ఈవో సులోచనా దంపతులు, ధర్మకర్తల మండలి చైర్మన్ మహిపతి రామలింగం, చింతా నాగరాజు, వెంగళరావు, ముత్యాల ప్రవీణ్‌కుమార్, బండి చిన వెంకటేశ్వర్లు, సందుపట్ల శ్రీనివాసరెడ్డి, కాటారపు లక్ష్మీనారాయణ, ఆచార్యులు, బేతంశెట్టి విజయ్ తదితరులు పాల్గొన్నారు.



# శివాలయ నిర్మాణానికి భూమిపూజ

పాల్వంచ రూరల్, ఆగస్టు 22 - ప్రభాతవార్త:



మండలంలోని జగన్నాథపురం - కేశవాపురం గ్రామాల మధ్యలో వెలిసిన శ్రీశ్రీశ్రీ పెద్దమ్మతల్లి ఆలయం ఆవరణలో శివాలయం నిర్మాణానికి సోమవారం భూమిపూజ కార్యక్రమం జరిగింది. ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు, కేటీపీఎస్ 5,6 దశల సీఈ కమతం రవీందర్‌కుమార్‌లు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. భూమిపూజ చేసి పనులను ప్రారంభించారు. ఆలయ ధర్మకర్తల మండలి సభ్యులు చందుపట్ల శ్రీనివాసరెడ్డి, ఆలయ సిబ్బంది, అధికారులు పాల్గొన్నారు.



# బాధ్యతలు చేపట్టిన ఏరియా జీఎం

కొత్తగూడెం సింగరేణి, ఆగస్టు 22 - ప్రభాతవార్త:

ఇటీవల జరిగిన జీఎంల బదిలీల్లో మణుగూరు ఏరియా నుంచి బదిలీపై వచ్చిన జీఎం జే.రమేష్ సోమవారం కొత్తగూడెం ఏరియాలోని జీఎం కార్యాలయంలో బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా అన్ని గనులు, డిపార్ట్‌మెంట్‌ల అధిపతులు, సీఎంవోఏఐ ప్రతినిధులు, యూనియన్ ప్రతినిధులు, ఉద్యోగులు, జీఎం కార్యాలయంలోని జీఎం ఛాంబర్‌లో హాల్‌లో పుష్పగుచ్చాలు అందించి స్వాగతం పలికారు. అందరి పరస్పర సహకారం గతంలో మాదిరిగా కొనసాగిస్తూ మరింత సహకారంతో మనకు నిర్దేశించిన లక్ష్యాలతో ఉత్పత్తి, రవాణా సాధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్‌వోటు జీఎం నారాయణరావు, ఏరియా ఇంజనీర్ రఘురామిరెడ్డి, ఏజీఎం సివిల్ సూర్యనారాయణ, పీవోలు వెంకటాచారీ, వెంకటరామిరెడ్డి, నరసింహారావు, రమేష్, బీ.రవీందర్, పాలడుగు శ్రీనివాస్, మేనేజర్ కరుణాకర్, డీజీఎంలు వెంకటేశ్వర్లు, రాజశేఖర్, మూర్తి, యోహాన్, ఐటీ మేనేజర్ శేషశ్రీ, ఎంవీటీసీ మేనేజర్ శర్మా, రత్నాప్రకాష్, మదన్‌మోహన్ తదితరులు పాల్గొన్నారు.







# ఎక్స్ సర్వీస్‌మెన్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడిగా 'జింకా'

చుంచుపల్లి, ఆగస్టు 22 - ప్రభాతవార్త:



మాజీ సైనికుల సంక్షేమ సంఘం (ఎక్స్ సర్వీస్‌మెన్ అసోసియేషన్) జిల్లా అధ్యక్షుడిగా జింకా అల్లూరయ్యను ఎన్నుకున్నారు. సోమవారం మండలంలోని రామాంజనేయ కాలనీ పంచాయతీ సైనిక్‌పురి కాలనీలో ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా కమిటీని ఎన్నుకున్నారు. జిల్లా ఉపాధ్యక్షుడిగా డాంగే , జనరల్ సెక్రటరీగా నాగేశ్వరరావు, సురేష్కఉమార్, సురేష్‌బాబు, వెంకన్న, మల్లికార్జున్‌లను ఎన్నుకున్నారు. జాయింట్ సెక్రటరీగా ఎస్‌కే మోహినుద్దీన్, ట్రెజరర్‌గా ముజాహిద్ పాషా, ఆడిటర్లుగా ఉపేందర్‌రావ్, త్రిమూర్లుఉ, లక్ష్మయ్య, సీనియర్ అడ్వైజర్‌గా కృష్ణాపాటిల్, ఎగ్జిక్యూటీవ్ సభ్యులుగా సత్యనారాయణ, వెంకటేశ్వర్లు, ఇజాజ్, మహ్మద్, నాగేశ్వరరావు, ఈశ్వరయ్య, సుధాకర్, ఉషారాణి, ప్రమీల, దేవకరుణమ్మ, ఉమ, కొండా వెంకటేశ్వర్లును ఎన్నుకున్నారు.

# ధరఖాస్తులు పరిష్కారానికి చర్యలు చేపట్టాలి

## - అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు

కొత్తగూడెం, ఆగస్టు 22 - ప్రభాతవార్త:



విజ్ఞప్తులు స్వీకరిస్తున్న అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు

ప్రజావాణిలో సమస్య పరిష్కారానికి వచ్చిన ధరఖాస్తులు పరిష్కారానికి అధికారులు చర్యలు చేపట్టాలని అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు అన్నారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో అన్ని శాఖల అధికారులతో ప్రజావాణి నిర్వహించి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల సమస్యల ధరఖాస్తులు స్వీకరించారు. ప్రజలు సమస్యలు పరిష్కారం కోరుతూ ఇచ్చిన ధరఖాస్తులను ఆయా శాఖల అధికారులకు పరిష్కరించేందుకు ఎండార్స్ చేశామని అన్నారు. ప్రజలు ఇచ్చిన ధరఖాస్తులపై తీసుకున్న చర్యలను లిఖిత పూర్వకంగా తెలియజేయాలని అన్నారు. చర్ల మండలం, కొత్తగూడెం, ఇల్లెందు, బూర్గంపాడు తదితర మండలాలకు చెందిన ప్రజలు తమ ధరఖాస్తులను అందించారు. ఈ కార్యక్రమంలో డీఆర్‌డీవో మధుసూధన్ రాజు, డీపీవో రమాకాంత్, డీఎంహెచ్‌వో దయానందస్వామి, జిల్లా సంక్షేమ అధికారి వరలక్ష్మీ, ఎస్సీ డెవలప్‌మెంట్ అధికారి అనసూయ, ఇంటర్మీడియట్ నోడల్ ఆఫీసర్ సులోచనారాణిలు పాల్గొన్నారు.

# అనుబోస్‌లో ఐటీఐ పరీక్ష

పాల్వంచ, ఆగస్టు 22 - ప్రభాతవార్త:

స్థానిక అనుబోస్ ఇంజనీరింగ్ కాలేజీలో ఐటీఐ మొదటి, ద్వితీయ సంవత్సరం పరీక్షలు జరుగుతున్నాయి. ఎన్‌ఎస్‌వో ఖమ్మం సమస్త ఆధ్వర్యంలో ఇంచార్జులు బాలకృష్ణ, ధృవ, ప్రసన్నల ఆధ్వర్యంలో ఈ పరీక్షలు జరుగుతున్నాయి. విద్యార్లుకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఉండేందుకు అన్ని ఏర్పాట్లు చేశారు. అబ్జర్వర్ రవీందర్‌రెడ్డి పరీక్షలను పర్యవేక్షించారు. సోమవారంతో ఈ పరీక్షలు ముగిశాయి.



# సత్తాచాటుతున్న సబ్ఇన్స్పెక్టర్ పొదిలి వెంకన్న

## శాంతి భద్రతల పరిరక్షణకు ఎనలేని కృషి

## రోడ్డు ప్రమాదాల నివారణకూ అలుపెరగని సేవలు

## అనతికాలంలోనే ప్రజల మనసులు గెలుచుకున్న వెంకన్న



రోడ్డు ప్రమాదాల నివారణకు డ్రమ్ములు ఏర్పాటు చేస్తున్న దృశ్యం



చింతకాని,ఆగస్టు 22, ప్రభాతవార్త:

శాంతిభద్రతల పర్యావేక్షణ, రోడ్డు ప్రమాదాల నివారణలో చింతకాని సబ్ ఇన్స్పెక్టర్ పొదిలి వెంకన్న తనదైన ముద్ర వేసుకుంటున్నారు. రాత్రింబవళ్ళు ప్రజా క్షేమం, వారి రక్షణే ధ్యేయంగా పాటుపడుతూ శభాష్ పోలీస్ అన్న అనిపించుకుంటున్నారు. రాజకీయంగా చైతన్యం కలిగి అనేక ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటం చేసే ఈ ప్రాంతంలో శాంతి భద్రతలను కాపాడాలంటే కత్తి మీద సాములాంటిది. ఎందుకంటే ఈ మండలంలో ప్రజా ఉద్యమ పార్టీలు బలంగా ఉండటం ఎవరికైనా అన్యాయం జరిగితే దేనికైనా రెడీ అంటూ ముందుకు వచ్చే పార్టీలు ప్రజా ప్రతినిధులు చైతన్యం కలిగినటువంటి ప్రజలు ఉండటం వల్ల ఎప్పుడు ఏం జరుగుతుందో ఊహించలేని స్థితిలో మండలంలో రాజకీయ వాతావరణం ఉంటుంది. అటువంటి పరిస్థితుల్లోనైనా ఎటువంటి అవాంచనీయ సంఘటనలకు,అల్లర్లకు తావు లేకుండా శాంతి భద్రతలను కాపాడటంలో ఈ ఖాకీ బాసు పనితీరు వర్ణాతీతం. నిత్యం సమస్యాత్మకంగా ఉన్న గ్రామాల్లో ప్రజలను ఎప్పటికప్పుడు అవగాహన కల్పిస్తూ అల్లర్లు నియంత్రించడంలో విజయవంతం సాధించారనడంలో సందేహం లేదనిపిస్తుంది. గతంలో అనేకమైన అల్లర్లు హింసాత్మక ఘటనలను చోటు చేసుకునే పల్లెల్లో ముందుగానే పసిగట్టి ఎటువంటి పరిణామాలు చోటు చేసుకోకుండా ప్రజలకు, ఆయా పార్టీల ప్రజాప్రతినిధులకు, పూర్తిస్థాయిలో అవగాహన సదస్సులో నిర్వహించి ప్రశాంత వాతావరణం ఏర్పడే విధంగా కృషిచేయడంలో వీరికి సాటి ఎవ్వరు లేదనిపిస్తుంది. ఖమ్మం నుంచి మధిర వేలాది సంఖ్య వాహనాలతో రద్దీగా ఉండే ఈ రహదారిపై గతంలో మరణ మృదంగాలు మారుమోగేవి. కానీ అటువంటి రహదారిపై ప్రస్తుతం ఎటువంటి ప్రమా దాలు జరగకుండా ముందస్తు గానే ప్రమాద హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేసి రోడ్లపై అతివేగాన్ని నియంత్రించేందుకు అనేక చోట్ల డ్రమ్ములను ఏర్పాటు చేయటం, పలు ప్రాంతాలకు సంబంధించిన చౌరస్తాలు దగ్గర స్పీడ్ బ్రేకర్లు పెట్టి రోడ్డు ప్రమాదాలను పూర్తి స్థాయిలో నియంత్రించటమే కాకుండా రోడ్డు భద్రత వారోత్సవాలలో భాగంగా వాహన చోదకులకు పూర్తి స్థాయిలో అవగాహన కల్పిస్తుంటారు. అంతే కాకుండా గ్రామాల్లో చైన్ స్నాచింగ్, దొంగతనాలు, వంటి నేరాలు జరగకుండా అనేక గ్రామాల్లో ప్రధాన కూడలిలలో ప్రజలతో మమేకమై సీసీలు ఏర్పాటు చేయడంలో సఫలీకృతులయ్యారు. పల్లెల్లో శాంతి భద్రతల వల్ల త్వరితగతిన నేరగాళ్ళను గుర్తించి పట్టుకోవచ్చని సాంకేతాలు ప్రజలకు కల్పించడం. ఈ మండలాల్లో ఎక్కువ శాతం సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడంలో కీలక పాత్ర పోషించారు. రాత్రి సమయంలో ఎక్కువగా గుర్తు తెలియని వ్యక్తులు సంచరిస్తూ అనేక రకాల దోపిడీ దొంగతనాలకు పాల్పడే వారిని పల్లెల్లో అరాచక వాదులు అల్లర్లు సృష్టించే వారిని కూడా సీసీ కెమెరాలు ద్వారా పట్టుకోవడం సాధ్యమౌతుందని వారు రుజువు చేశారు. 70వ భారత స్వాతంత్ర్య వజ్రోత్సవ వేడుకలలో మొదటి నుంచి చివరి వరకు కూడా మండలంలో వేడుకలను ప్రతిష్టాత్మకంగా తీసుకొని కీలకపాత్ర పోషించిన తీరు పలువురిని ఆకట్టుకున్నది. ఆనతి కాలంలోనే ఈ మండలంలో సబ్ ఇన్స్పెక్టర్గా బాధ్యతలు చేపట్టి ప్రజల మనస్సును గెలుచుకున్న పొదిలి వెంకన్నపై పలువురు ప్రశంసలు జల్లు కురిపిస్తున్నారు.

# ఘనంగా వజ్రోత్సవ ముగింపు వేడుకలు

పినపాక, ఆగస్టు 22, ప్రభాతవార్త:



మండల పరిధిలో పలు ప్రభుత్వ శాఖల ఆధ్వర్యంలో స్వాతంత్ర వజ్రోత్సవ ముగింపు వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఏడూళ్ల బయ్యారం ఎస్ఐ బూర రాజగోపాల్ చింతల బయ్యారంలో ఉన్నటువంటి శ్రీ ఉమా నీలకంఠేశ్వరస్వామి ఆలయ ప్రాంగణంలో మొక్కలు నాటారు. అనంతరం ఎస్ఐ రాజ్గోపాల్ మాట్లాడుతూ స్వాతంత్ర వజ్రోత్సవ వేడుకలలో భాగంగా ప్రతి ఒక్కరు మొక్కలను విధిగా నాటాలని, నాటిన మొక్కలను బాధ్యతగా సంరక్షించాలని గ్రామస్థులకు పిలుపునిచ్చారు. అదే విధంగా మండల కేంద్రంలోని పినపాక ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ శేషుబాబు అధ్యక్షతన కళాశాల ప్రాంగణంలో మొక్కలను నాటారు. 75వ స్వాతంత్ర వజ్రోత్సవ ముగింపు వేడుకల సందర్భంగా కళాశాలలో పలు సాంస్కృతి కార్యక్రమాలు, క్రీడా పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా గెలుపొందిన విద్యార్థినీ, విద్యార్థులకు స్థానిక సర్పంచ్ గొగ్గెల నాగేశ్వరరావు చేతుల మీదుగా బహుమతులు ప్రధానం చేయడం జరిగింది. కళాశాల సిబ్బంది, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# మణుగూరులో మెగాస్టార్ చిరు జన్మదినవేడుకలు

మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు22 :



మండల కేంద్రంలోని అమ్మానాన్న వృద్ధాశ్రమంలో మెగాస్టార్ చిరంజీవి జన్మదిన వేడుకలను చిరంజీవి ప్రజాసేవాసమితి సాదిక్పాషా ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా వృద్ధులకు అన్నదానం, మూగాచెవిటి పాఠశాల విద్యార్థుల సమక్షంలో కేక్ కట్చేసి పంపిణీ చేశారు. చిరంజీవి ప్రజాసేవాసమితి వైస్ ప్రెసిడెంట్ గుంజా సాంబ, వర్కింగ్ ప్రెసిడెంట్ నర్సింహారావు, పల్లి ప్రభాకర్, జగదీష్, ఎన్.నర్సింహారావు, శివప్రసాద్, చవన్స్, రామారావు, వేముల రాము, దుర్గారావు, ఎండీ ముజ్జు, శ్రీనివాసరావు, దోసపాటి రాధాకృష్ణ, డేగల ప్రేమ్కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# రెజోనెన్స్ శ్రీనగర్స్కూల్ విద్యార్థుల ప్రతిభ

ఖమ్మంవిద్యావిభాగం ఆగస్టు 22 ప్రభాతవార్త



ఖమ్మం శ్రీనగర్కాలనీ రెజోనెన్స్ స్కూల్ విద్యార్థులు ఇస్కాన్ వారు నిర్వహించిన వేదిక్ కల్చరల కాంటెస్ట్-2022లో పాల్గొని భగవద్గీతలోని శ్లోకాల పఠనంలో రాష్ట్ర స్థాయిలో జరిగిన పోటీలలో జూనియర్, సీనియర్ విభాగాలలో ప్రథమ బహుమతి సాధించి తమ ప్రతిభ చాటారు. పాఠశాలలో జరిగిన అభినందన సభలో పాఠశాల డైరెక్టర్స్ కె.శ్రీధర్రావు, కృష్ణవేణి శ్లోకాల పఠనంలో రాష్ట్రస్థాయిలో ప్రథమ బహుమతి సాధించిన విద్యార్థులను అభినందించారు. సీనియర్ విభాగంలో కె.శ్రీనిధి, 9వ తరగతి విద్యార్థిని ప్రథమ బహుతి సాధిచగా, జూనియర్ విభాగంలో కె.శ్రీనిజ 5వ తరగతి ప్రథమ బహుమతి సాధించారని తెలియజేశారు. తమ పాఠశాలలో ఆట పాటలతో, ఆధ్యాత్మికతతో కూడిన విద్యాను అందిస్తూ విద్యార్థుల భవిష్యత్తుకు ఉన్నత ప్రణాళికలను రూపొందిస్తూ అన్ని రంగాలలో విద్యార్థులు సర్వతోముఖాభివృద్ధి చెంది అద్భుతమైన ఫలితాలు సాధిస్తున్నారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ యం.ప్రసన్నరావు, బోధన, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొని విజయవంతం చేశారు.

# విద్యార్థుల హాజరు 100 శాతం నమోదు కావాలి

## ఐటిడిఏ పిఓ గౌతం

భద్రాచలం ప్రభాతవార్త :

గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న ఆశ్రమ పాఠశాలలో విద్యార్థుల హాజరు శాతం 100 శాతం నమోదు అయ్యేలా హెచ్ఎంలు, రిసోర్స్ పర్సన్లు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి పోట్రూ గౌతం ఎటిడిఓలు, హెచ్ఎంలను ఆదేశించారు. సోమవారం సాయంత్రం ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని ఆశ్రమ పాఠశాలలో ఏటిడిఓలు, హెచ్ఎంలు, రిసోర్స్ పర్సన్లతో టెలికాన్ఫరెన్స్తో సమీక్ష నిర్వహించారు. విద్యార్థుల చదువులకు ఎటువంటి ఇబందులు లేకుండా తప్పనిసరిగా ఉదయం, సాయంత్రం స్టడీ హావర్స్ నిర్వహించాలని, మస్కిటో కాయిల్స్ కొనుగోలు చేసి పిల్లలు నిద్రించే గదులలో అమర్చాలని అన్నారు. పాఠశాలలో చిన్న చిన్న మరత్తులను ఉంటే తప్పనిసరిగా చేయించుకోవాలని, ఆయన అన్నారు. పిల్లలను పదేపదే ఇండ్లకు పంపవద్దని, వినాయక చవితి పండగకు కూడా ఎవరికి సెలవుల ఇవ్వద్దని దసరా పండుగా వరకు పిల్లఉ కానీ, ఉపాధ్యాయులుగాని, సిబ్బందిగాని, ఎంరు పాఠశాల విడిచి వెళ్ళకూడదు అని ఆయన అన్నారు. రాత్రి కాగానే వాచ్మెన్ తప్పనిసరిగా ఆశ్రమ పాఠశాల దగ్గర కాపలాకాయాలని, బయట వ్యక్తులు ఎవరు లోపలికి రాకుండా చూడాలని, అలాగే పిల్లలు కూడా బయటికి వెళ్ళకూడదని ఆయన అన్నారు. కార్యక్రమంలో డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారిని రమాదేవి. ఈఈ వెల్ఫేర్ తానాజీ, ఏపీఎంఓ రమణయ్య, ఏటిడిఓ నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.



# వజ్రోత్సవ ముగింపు వేడుకల్లో పాల్గొన్న చైర్పర్సన్

కొత్తగూడెం టౌన్, ఆగస్టు 22 - ప్రభాతవార్త:



హైదరాబాద్లో అట్టహాసంగా కొనసాగిన 75వ స్వాతంత్ర్య భారత వజ్రోత్సవాల ద్విసప్తాహం ముగింపు వేడుకల్లో ప్రజా ప్రతినిధులు, అధికారులు సోమవారం పాల్గొన్నారు. హైదరాబాద్ లాల్ బహదూర్ స్టేడియంలో అట్టహాసంగా నిర్వహించిన ముగింపు వేడుకల్లో కొత్తగూడెం మున్సిపల్ చైర్పర్సన్ కాపు సీతాలక్ష్మి, ఎంపీటీసీల సంఘం జిల్లా అధ్యక్షురాలు కొల్లు పద్మ పాల్గొన్నారు. కలెక్టర్ అనుదీప్ ఆదేశాల మేరకు జిల్లా నుంచి అధికారులు అధిక సంఖ్యలో తరలి వెళ్లారు.

# ఐదోవార్డులో ముగ్గుల పోటీలు

కొత్తగూడెం టౌన్, ఆగస్టు 22 - ప్రభాతవార్త:

వజ్రోత్సవ వేడుకలు ముగింపు సందర్భంగా సోమవారం 5వ వార్డు ప్యూన్బస్తీలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని ముగ్గులు వేశారు. విజేతలకు కౌన్సిలర్ తలుగు అనీల్ చేతుల మీదుగా బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు, స్థానిక మహిళలు, పెద్దలు పాల్గొన్నారు.




# ప్రభుత్వ జూనియర్ కళాశాలలో వజ్రోత్సవాల ముగింపు వేడుకలు

బూర్గపహాడ్ ప్రభాతవార్త :



దేశం కోసం ప్రాణలు అర్పించిన మహానీయుల జీవిత చరిత్రను విద్యార్థులకు చెపడం అది మనందరి బాధ్యత అని బూర్గంపహాడ్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ చిన్యా అన్నారు. సోమవారం కళాశాల ఆవరణంలో స్వాతంత్ర భారత వజ్రోత్సవాల ముగింపు వేడుకల్లో ఆయన మాట్లాడుతూ దేశ భక్తి విద్యార్థుల్లో వెల్లువిరవాలని, గ్రామాల్లో ఆవగాహన లేని ప్రజలకు దేశం గొప్పతనం స్వాతంత్ర ఉద్యమంలో ప్రాణాలు అర్పించిన మహీనియుల జీవిత చరిత్రను ప్రతి ఒక్కరికి తెలియజేప్పాలని అన్నారు. చరిత్ర అనేది గత జీవితల గొప్పతనం అన్నారు. అనంతరం పోటీలలో గెలుపొందిన విజేతలకు ఎన్.ఎస్.ఎస్. ఆధ్యర్యంలో పల్లె ప్రగతి సర్వేలో మెరుగైన ప్రతిభను కనబరిచిన విద్యార్థులకు ఐటిసి అనుబంధ సంస్థ వాష్ ఆధ్వర్యంలో ప్రశాంస పత్రాలను ప్రిన్సిపాల్, లెక్చలర్స్ చేతుల మీదుగా అందజేశారు. లెక్చలర్స్ సి.హెచ్. నాగేశ్వరావు, సుమన్ కుమార్, జి.శ్రీనివాసరావు, డి.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# పర్ణశాలలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు

దుమ్ముగూడెం ప్రభాతవార్త :



మండల పరిధిలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన పర్ణశాలలో సోమవారం ఘనంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు నిర్వహించారు. శ్రీసీతారామచంద్ర స్వామి వారి ఆలయంలో ఉంజల సేవలు, ఉట్ల ఉత్సవం తదితర కార్యక్రమాలను ఆలయ అధికారులు, సిబ్బంది, గ్రామాస్తుల సమక్షంలో జరిగాయి. అనంతరం స్వామి వారి తిరువీధి సేవా కార్యక్రమం మేళతాళాలు, సన్నాయి వాయిద్యాల నడుమ జై శ్రీరామ నామస్మరణతో మారుమ్రోగాయి. కార్యక్రమంలో ఆలయ సూపరిండెంట్ నిరంజన్ కుమార్, ఆలయ ఇంచార్జ్ ప్రసాద్, అర్చకులు శేషం కిరణ్ కుమార్, ఆచార్యులు నరసింహాచార్యులు, భార్గవాచార్యులు, భక్తులు పాల్గొన్నారు.



# వరద బాధితుల ర్యాలీ

భద్రాచలం ప్రభాతవార్త :

గోదావరి వరదల వల్ల నష్టపోయిన వరద బాధితులందరికి రూ.10వేల నష్టపరిహారం వెంటనే అందజేయలని ..సీపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎంబి.నర్సా రెడ్డి అన్నారు. సోమవారం సీపిఎం పార్టీ ఆధ్యర్యంలో వరద నష్టపరిహారం అందని బాధితుల ఆధ్వర్యంలో, సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో భద్రాచలంలో స్థానిక ఎంపీడిఓ కార్యలయం నుంచి సబ్ కలెక్టర్ ర్యాలీ నిర్వహించి డిటి.చుక్క శేషగిరికి వినతిపత్రం అందజేశారు. అనంతరం సీపిఎం పార్టీ జిల్లా కమీటీ సభ్యురాలు మర్లపాటి రేణుక మాట్లాడుతూ గత జూలై నెలలో సంభవించిన గోదావరి వరదలు వలన ప్రజలు త్రీవంగా నష్టపోయారని కట్టుబట్టలతో ఫ్లడ్ షెల్టర్‌కు వచ్చినందున వారందరు అన్‌లైన్‌లో పేర్లు నమోదు చేసుకొని నష్టపరిహారం కోసం ఎదురుచుస్తున్న వారికి కొందరికే నష్టపరిహారం




అందిందని, ఇంకా వందలాది మంది ప్రజలకు నష్టపరిహారం అందాల్సి ఉందని అధికారులను అడిగితే కారణలు చెబుతూ వాయిదా వేస్తున్నరని అన్నారు. వరదల్లో నష్టపోయిన ప్రతి ఒక్కరికి రూ.10 వేల అందజేయాలని డిమాండ్ చేసారు. లేని ఎడల ప్రజలను పెద్ద ఎత్తున సమీక్షించి ఆందోళన నిర్వహిస్తామని అన్నారు. కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు టి.సంతోష్, నాయకులు బి.కుసుమ, ఈ.జ్యోతి, జి.లక్ష్మణ్, ఎ.సుశీల, వెంకటమ్మ తదితరులు పాల్గొన్నారు.

# వరద బాధిత కుటుంబాలకు నష్టపరిహారం వెంటనే చెల్లించాలి

దుమ్ముగూడెం ప్రభాతవార్త :

గోదావరి వరదలకు నిరాశ్రయులైన వరద బాధిత కుటుంబాలకు ప్రభుత్వ సహాయం అందలేదని పెండింగ్‌లో ఉన్న వరద బాధిత కుటుంబాలకు సహాయన్ని సత్వరమే అందించాలని సిపిఎం పార్టీ నాయకులు యలమంచి వంశీకృష్ణ, మర్మం చంద్రయ్యలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో సోమవారం దుమ్ముగూడెం మండల రెవెన్యూ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల పరిధిలోని వైట్ నాగారం, రేగుబల్లి, దుమ్ముగూడెం, గంగోలు వర్క్ షాప్, కాశీనగరం, పర్ణశాల గ్రామాలలో చాలా మందికి వరద నష్ట పరిహారం అందలేదని అన్నారు. అనంతరం సమస్యలతో కూడిన వినతిపత్రంను డిప్యూటి తహసీల్దార్‌కు అందించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు చందు, శ్రీను, వీరస్వామి, సీతమ్మ తదితరులు పాల్గొన్నారు.



# సాయి మందిర ప్రాంగణంలో కృష్ణాష్టమి, ఉట్ల వేడుక

భద్రాచలం కల్చరల్ ప్రభాతవార్త :

పట్టణంలోని జూనియర్ కళాశాల సెంటర్లోని శ్రీ సాయినాధుని మందిరంలో సోమవారం సాయంత్రం కృష్ణాష్టమి సందర్భంగా ఉట్ల వేడుక ఘనంగా నిర్వహించారు. అలయంలోని ఊయలను పూలతో అలంకరించి శ్రీకృష్ణుని విగ్రహాన్ని ఊయలలో ఉంచి అష్టోత్తర నామార్చన జరిపించారు. కృష్ణ భగవానునికి అత్యంత ప్రీతికరమైన అటుకులు, బెల్లం, వెన్న నివేదనపరిచారు. ఉట్ల వేడుకకు అధిక సంఖ్యలో హాజరు అయ్యారు. భక్తులందరికి ప్రసాదం పంపిణీ చేసారు. కార్యక్రమంలో అధ్యక్షులు తుమ్మలపల్లి సత్యనారాయణమూర్తి, ఉపాధ్యక్షులు కొమ్మనా పల్లి ఆదినారాయణ, కోశాధికారి కుంచాల రమేష్, సభ్యులు గొర్ల వెంకటేశ్వరరావు, మందరపు నాగరాజు, భక్తులుపాల్గొన్నారు.

# సిద్ధి వెంకటేశ్వర్లు మృతి పార్టీకి తీరని లోటు : సిపిఐ

దుమ్ముగూడెం ప్రభాతవార్త :

నమ్మిన సిద్ధాంతం కోసం పేద ప్రజల పక్షాన నిలబడి కష్టపడి పార్టీలో పనిచేసిన సిపిఐ పార్టీ నాయకుడు సిద్ధి వెంకటేశ్వర్లు మృతి పార్టీకి తీరని లోటు అని సిపిఐ పార్టీ జిల్లా కౌన్సిల్ సభ్యులు నోముల రామిరెడ్డి అన్నారు. సోమవారం లక్ష్మినగరంలోని సిపిఐ కార్యలయంలో సిద్ధి వెంకటేశ్వర్లు చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. పార్టీకి ఆయన చేసిన సేవలను కొనియడారు. విద్యార్థి ఉద్యమం నుండి కష్టపడి పనిచేసి రాష్ట్ర సహాయ కార్యదర్శిగా నిబద్ధతో పనిచేసారు అన్నారు. ఆయన ఆశయసాధన కోసం కార్యకర్తలంత కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శి తాటిపూడి రమేష్, బి.రాంబాబు, ఎస్.రవిరంజని తదితరులు పాల్గొన్నారు.

# మండల కేంద్రంలో 4వ రోజుకి చేరిన రిలే నిరహార దీక్ష

బూర్గంపహాడ్ ప్రభాతవార్త :

పోలవరం ముంపు మండలంగా బూర్గంపహాడ్ మండలన్ని ప్రకటించి మెరుగైనా ప్యాకేజిని ఇవ్వాలని కోరుతూ మండల కేంద్రంలో చేపట్టిన రిలే నిరాహార దీక్షలు నేటికి 4వ రోజుకు చేరాయి. 2013 భూసేకరణ చట్టం ప్రకారం సమగ్ర పరిహారం ఇవ్వాలని కోరుతూ చేపట్టిన దీక్షలో 3వ వార్డు నుండి మహిళలు బంటు సత్యవతి, ముదిగొండ పద్మ, రాయల సీతమ్మ, ముదిగొండ కృష్ణవేణి, కంటే సంధ్యరాణి, పొదిలి రాధ, గుడికందుల అరుణ, వీరమ్మ, ఈశ్వరమ్మ, నర్సమ్మ, రమణ బూర్గంపహాడ్ మాజీ సర్పంచ్ పుట్టి కుమారి, వార్డు మెంబర్లు సౌకత్ అలీ, కైపు శ్రీనివాస్ రెడ్డి, మోహామద్ అరిఫ్, హేమంత్, కళావతిలు దీక్షలో పాల్గొన్న మహిళలకు దండలు వేసి దీక్షను ప్రారంభింపజేసారు. అనంతరం పెద్ద




సంఖ్యలో అన్ని వర్గాల మహిళలు, పురుషులు తరలి వచ్చి అంబేత్కర్ సెంటర్ వద్ద మానవ హారంగ ఏర్పడి బూర్గంపహాడ్‌కు పోలవరం ప్యాకేజిని ప్రకటించలని నినాధాలు చేశారు. కార్యక్రమంలో జెఏసి కన్వీనర్ కె.వి.రమణ, ప్రధాన కార్యదర్శి దామర శ్రీను, నాయకులు సర్ఫాజ్ అలీ బాబా, పి.ప్రభాకర్, బి.నరసింహరావు, జక్కం సుబ్రమణ్యం, జక్కం శ్రీనివాస్, రామకృష్ణ, బబ్బు రాయుడు, కె.శ్రీను, కె.పావని తదితరులు పాల్గొన్నారు.

## అవినీతికి పాల్పడిన అధికారులను బదిలి చేయాలి

దుమ్ముగూడెం ప్రభాతవార్త :



దుమ్ముగూడెం ఐసిడిఎస్ ప్రాజెక్టులోని జరిగిన అవినీతిపూ విచారణ చేపట్టి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని సిఐటియు నాయకురాలు కమలాదేవి,గజలక్ష్మి ఉన్నతాధికారులను డిమాండ్ చేశారు. ప్రాజెక్టు పరిధిలో పని చేస్తున్న అంగన్‌వాడి టీచర్ల నుండి వసూలు చేసిన సొమ్మును తిరిగి ఇవ్వలాని ములకపాడులో ఉన్న ఐసీడీఎస్ కార్యాలయం ముందు సోమవారం అంగన్‌వాడి టీచర్లు ధర్నా నిర్వహించారు. చిన్నచిన్న కారణలతో వేతనాలలో కోతలు విధిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేసారు. ఈ నెల 24వ తేదీలోపు సమస్యలను పరిష్కరించలేకపొయినట్టయితే 25వ తేదీన ప్రాజెక్టు పరిధిలో ఉన్న అన్ని అంగన్‌వాడి విధులు బహిష్కరించి ధర్నాలు చేస్తామని హెచ్చరించారు.

## నేడు విద్యాసంస్థలు బంద్ పటించాలి

దుమ్ముగూడెం ప్రభాతవార్త :



రాజస్థాన్‌లో దళిత విద్యార్థిని హింసించి మృతికి కారణం అయిన బాధ్యులపై చర్యలు చేప్పటాలని ఎంపిఎస్ జిల్లా నాయకులు కొప్పుల తిరుపతి, కొప్పుల మల్లూరు మాదిగలు డిమాండ్ చేశారు. సోమవారం ఎంఆర్‌పిఎస్ దుమ్ముగూడెం మండల ముఖ్య కార్యకర్తల సమావేశం లక్ష్మినగరంలో నిర్వహించారు. రాజస్థాన్‌లో దళిత విద్యార్థిపై జరిగిన సంఘటనను నిరసిస్తూ మంద కృష్ణ మాదిగ పిలుపు మేరకు ఈ నెల 23వ తేదీన విద్యాసంస్థలు బంద్ పటించాలని పిలుపునిచ్చారు. పి.నరసయ్య మాదిగ, కె.ముద్దరాజు వెంకటేశ్, సాయి, లోకేష్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రవేశాల కోసం స్పాట్ అడ్మిషన్ కౌన్సిలింగ్

భద్రాచలం ప్రభాతవార్త :



భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం జిల్లాలోని వివిధ గిరిజన గురుకుల జూనియర్ కళాశాలలో ప్రథమ సంవత్సరం ప్రవేశాల కోసం భద్రాచలం గిరిజన గురుకుల కళాశాల ప్రాంగణంలో సోమవారం స్పాట్ అడ్మిషన్ కౌన్సిలింగ్ నిర్వహించారు. భద్రాచలం ఐటిడిఏ ఏపివో జనరల్ డేవిడ్ రాజు పర్యవేక్షణలో 8 గిరిజన గురుకుల బాలికల కళాశాలలు, 7 బాలుర గురుకులలో ఇంటర్ ప్రథమ సంవత్సరం కౌన్సిలింగ్ నిర్వహించారు. బాలికల కళాశాలలో 353సీట్లు ఉండగా అన్ని సీట్లు భర్తీ అయ్యాయి. బాలుర సీట్లు 598 ఉండగా 285 సీట్లు కౌన్సిలింగ్‌లో భర్తీ చేసారు. కౌన్సిలింగ్‌కి ఉమ్మడి ఖమ్మం జిల్లా నుంచి విద్యార్థులు తరలి వచ్చార. ప్రిన్సిపాల్స్ ఎం.దేవదాసు, హరిసింగ్, బాలస్వామి, రత్నకుమారి, అరుణ కుమారి, పద్మవతి, ఎవో నరేందర్ తదితరులు పాల్గొన్నారు.



## క్రమశిక్షణతో చదివితే ఉత్తమ ఫలితాలు

### నలుగురికి విద్యార్థులకు త్రిపుల్‌ఐటి బాసరాలో సీట్లు









**దుగ్గొండి, ఆగస్టు 22, ప్రభాతవార్త**

క్రమశిక్షణతో చదివితే ఉత్తమ ఫలితాలు వస్తాయని ప్రధానాపాద్యాయుడు రెడ్డి ప్రవీణ్‌కుమార్ అన్నారు. మండల కేంద్రం ప్రభుత్వ హైస్కూల్‌లో నలుగురి విద్యార్థులకు బాసరా త్రిపుల్‌ఐటిలో బత్తుల రాజేష్, చిరూరి సుప్రియ, నల్లబెల్లి శ్రీవిద్య, ఇనుముల సుభాష్‌లకు సీట్లు సాధించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కష్టపడి ఇష్టంతో చదివితే ఉత్తమ ఫలితాలు వస్తాయన్నారు.నిరుపేద విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలో చదువుకుంటే మంచి ఫలితాలు వస్తాయన్నారు.

దూర ప్రాంతాలకు వెళ్లి ఇబ్బందులు పడకుండా దగ్గరలో ఉన్న ప్రభుత్వ పాఠశాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం విద్యార్థులను శాలువాలతో ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రావుల దేవేందర్,జనార్ధన్, మహేష్, సుశీల, కరుణ, వెంకన్న, పీఈటి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ కేంద్రాలకు సొంత భవనాలు కరువు..!

### ఇబ్బందులు పడుతున్న టీచర్లు- పట్టించుకోని అధికారులు



**శాయంపేట, ఆగస్టు 22, ప్రభాతవార్త:**

గర్భవతులకు,, బాలింతలకు, 0-5సంవత్సరాల పిల్లల వరకు అనేక పథకాల ద్వారా ప్రభుత్వం సేవలందిస్తున్న అంగన్‌వాడీ స్కూల్ ఎంతో ప్రాముఖ్యత కలిగింది. అటువంటి అంగన్‌వాడీ స్కూల్‌కు సొంత భవనం లేకుండా అద్దెగదిలో సేవలు కొనసాగిస్తున్న వైనం. శాయంపేట మండలంలోని మొత్తం 58అంగన్‌వాడీ సెంటర్లు ఉండగా 8సెంటర్లకు సొంతభవనాలు ఉన్నాయి. కొత్తగట్టుసింగారం గ్రామపంచాయతీ పరిధిలోని ఈ ఊర్లో 350కుటుంబాలు దాదాపు 1200మంది ప్రజలు నివసిస్తున్నారు. ఈ ఊరికి అంగన్‌వాడీ స్కూల్ మూడు అందుబాటులో కి వచ్చినా ప్రభుత్వం ఒంతభవనం లేకపోవడంతో అంగన్‌వాడీ స్కూల్‌ను సరైన వసతులు లేని ప్రాథమిక పాఠశాలలో ఒకేగదిలో మూడుసెంటర్లు నిర్వహిస్తున్నారు. వర్షాకాలంలో వర్షపు నీరు రావడం వలన అక్కడ ఉన్న పోషకాహార పదార్థాలు తదితర వస్తువులుతడిసి ముద్దవుతున్నాయని, స్కూల్ చుట్టూ పిచ్చిమొక్కలు ఉండడం వల్ల విషపురుగులు వస్తాయని పిల్లలను అంగన్‌వాడీ స్కూల్‌కు పంపించడానికి తల్లిదండ్రులు భయభ్రాంతులకు గురవుతు స్కూల్‌కు పంపించడానికి నిరాకరిస్తున్నారు. మండలంలోని వివిధ గ్రామాల్లో అంగన్‌వాడీ స్కూల్‌కు సరైన దారి కూడా లేదు. అక్కడ నివసిస్తున్న ప్రజలు ఎన్నో పర్యాయాలు అంగన్‌వాఈ సొంత భవనానికి ప్రభుత్వ అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ప్రయోజనం లేకపోయింది. ఈ గ్రామంలో ఐదుసంవత్సరాల లోపు పిల్లలు 33మంది ఉన్నారు. బాలింతలు, గర్భవతులు 33మంది ఉన్నారు. ఇక్కడున్న గ్రామస్తులు పలుపర్యాయాలు ప్రభుత్వ అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఎటువంటి ప్రయోజనం లకపోయింది. ప్రస్తుతం కొన్ని గ్రామాల్లో ఉన్న అంగన్‌వాడీ టీచర్అద్దెచెల్లించుకుంటు గదిలోనేఅంగన్‌వాడీ స్కూల్‌ను నిర్వహిస్తున్నామని తెలిపారు. చిన్నపిల్లలకు టీకాలు వేయించుకునేందుకు అక్కడికి వచ్చిన బాలింతలు, గర్భవతులు, చిన్నపిల్లలు కూర్చోవడానికి సదుపాయం లేకపోవడంతో ఇబ్బందులకు గురవుతున్నారు. గ్రామ పరిసర ప్రాంతాల్లోనే ప్రభుత్వ భూములు ఉన్నా ప్రభుత్వానికి అంగన్‌వాడీ భవన నమూనా పంపించినా ప్రభుత్వ అధికారులు పట్టించుకోవడం లేదు. అంగన్‌వాడీ స్కూల్‌ను త్వరగా నిర్మించాలని ఎమ్మెల్యేను కోరామని తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వ అధికారులు, ప్రజాప్రతినిధులు శ్రద్ధ చూపి అంగన్‌వాడీ సొంత భవనం ఏర్పాటు చేయాలని మండలంలోని వివిధ గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

## 25న భూనిర్వాసితుల అభ్యంతరాలపై విచారణ

**మహదేవపూర్, ఆగష్టు 22, ప్రభాతవార్త**

మహదేవపూర్ మండలంలోని కాళేశ్వరం, కన్నెపల్లి శివారు నుండి జాతీయ రహదారికి సంబంధించి వచ్చిన అభ్యంతరాలపై ఈనెల 25 గురువారం విచారణ జరుగుతుందని ఎంపిపి బి.రాణిబాయి-రామారావు సోమవారం ప్రకటనలో పేర్కొన్నారు.

రెవెన్యూ డివిజనల్ అధికారి, జాతీయ రహదారి వరంగల్ ఈఈ, అసిస్టెంట్ డైరెక్టర్, సర్వే డిపార్ట్‌మెంట్ భూపాలపల్లి, ఎన్‌హెచ్ ఏఈఈ, తహశీల్దార్ విజేందర్, కన్సల్టెంట్ తదితరులు కాళేశ్వరం రానున్నారని తెలిపారు. కాళేశ్వరం ఎంపిటీసీ, కాళేశ్వరం, మెట్‌పల్లి సర్పంచ్‌లతో పాటు భూనిర్వాసితులు హాజరు కాఆవలని ఎంపిపి తెలిపారు.

## నెల్లికుదురు మండలంలోనే కొనసాగుతాం

### ఎంపిపి,మేజారీటి జిపి పాలకవర్గం



**నెల్లికుదురు, ఆగష్టు 22,ప్రభాతవార్త**

ఇటీవల ప్రభుత్వం ఏర్పాటు చేసిన నూతన మండలాల్లో ఒకటైన ఇనుగుర్తిలో కి ఎట్టి పరిస్థితిలో తమ గ్రామం మేచరాజుపెల్లిని చేర్చోద్దని, మండల వ్యవస్థ ఏర్పాటు ఐనప్పటి నుండి మేము కొనసాగుతున్న మండలం నెల్లికుదురు మండలంలోనే కొనసాగుతామని స్థానిక ఎంపిపి ఎర్రబెల్లి మాదవినవీన్‌రావు డిమాండ్ చేశారు.సోమవారం మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో మేచరాజుపెల్లి గ్రామానికి చెందిన గ్రామ పంచాయతీ పాలకవర్గం వార్డు సభ్యులు 5వ వార్డు సభ్యులు అంగోతు నీల,7వ వార్డు సభ్యులు ఎర్రం స్వరూప,8వ వార్డు సభ్యులు పెద్దగాని సుగుణమ్మ ( మేచరాజుపెల్లి ఉప సర్పంచ్),9వ వార్డు సభ్యులు అన్వర్,3వ వార్డు సభ్యులు గొడుగు వెంకన్న,6వ వార్డు సభ్యులు దేగల వెంకన్నలతో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ....మేము ఇనుగుర్తి మండలంలో తమ గ్రామం మేచరాజుపెల్లి గ్రామాన్ని చేర్చాలా వద్దా అనే అంశంపై గ్రామసభ నిర్వహించగా దాదాపు 4వందల మంది హాజరైన సమావేశంలో 90శాతం పైగా నెల్లికుదురు మండలంలోనే కొనసాగుతామని సిఫారస్ చేయగా,కేవలం 10శాతం మంది మాత్రమే ఇనుగుర్తి మండలం వైపు సిఫారస్ చేశారన్నారు. అదే విదంగా గ్రామపంచాయతీ పాలక వర్గం విషయంలోకి వస్తే మొత్తం 10మంది వార్డు సభ్యులకు గాను 07మంది వార్డు సభ్యులు ముక్తకంఠంతో నెల్లికుదురు మండలంలోనే కొనసాగటానికి తీర్మాణానికి సిద్దంగా ఉన్నారన్నారు.

కానీ సదరు గ్రామసర్పంచ్ వార్డు సభ్యులకు తెలియకుండా గ్రామసర్పంచ్ స్వంతంగా తన లేటర్‌ప్యాడ్‌పై ఇనుగుర్తి గ్రామంలో చేరుతామంటూ ఇచ్చిన అపత్రం చెల్లనేరదన్నారు.ఈ విషయంపై సోమవారం జిల్లా కలెక్టర్ శశాంకకు వివరిస్తూ వినతిత్రం అందచేసినట్లు తెలిపారు.

**నెల్లికుదురు మండలంలోనే కొనసాగించాలి : 3,5,6,7,9,10వ వార్డు సభ్యులు**

మాగ్రామాన్ని ఎట్టిపరిస్థితుల్లో నెల్లికుదురు మండలంలోనే కొనసాగించాలి,మాకు తెలియకుండా సర్పంచ్ తన ఇష్టానుసారం ఇనుగుర్తి మండలంలోకి వెళ్తామన్నట్లు లేటర్ ఇచ్చారు,కానీ మేము ఒప్పుకోం.నూతన మండలం ఇనుగుర్తిలో కలుపడం వలన మా గ్రామం డివిజన్ మార్పుతో అనేక దూరం పోవాలి ్ర వస్తుందన్నారు. ప్రస్తుతం ఉన్న మండలం నెల్లికుదురు తొర్రూరు డివిజన్‌లో ఉండటం వలన స్వల్ప దూరమే ఉండి ఇటు మండలం పనులు,అటు రెవిన్యు డివిజన్ పనులను ప్రజలు చేసుకొవడానికి అనుకూలంగా ఉంటుంది.ఎక్కువ మంది గ్రామప్రజలు,వార్డు సభ్యులు నెల్లికుదురు మండలంలో కొనసాగడానికే సిద్దంగా ఉన్నాం.మమ్ముల్నీ కాదని సర్పంచ్ ఒక్కడు ఇచ్చిన లేటర్ చెల్లదని, జిల్లా కలెక్టర్‌కు వినతి పత్రంతో ఫిర్యాదు చేశాం.

# 'మార్గదర్శిని'లో అంబురాన్నంటిన వజ్రోత్సవ ముగింపు వేడుకలు

## -వేడుకల్లో పాల్గొన్న మున్సిపల్ ఛైర్మన్ దమ్మాలపాటి

ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త: ఎంతో మంది త్యాగధనుల ఫలితంగా భారద దేశానికి స్వాతంత్ర్యం వచ్చిందని నాటి మహనీయులను గుర్తుచేసుకుంటూ 75 వసంతాలు పూర్తిచేసుకున్న సందర్భంగా వజ్రోత్సవాలను నిర్వహించుకోవడం అందరిలో దేశభక్తిని పెంపొందించగలిగామని ఇల్లెందు మున్సిపల్ ఛైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వర్‌రావు అన్నారు. పట్టణంలోని మార్గదర్శిని గ్రూప్ ఆఫ్ స్కూల్స్ ఆధ్వర్యంలో వజ్రోత్సవ వేడుకల ముగింపు సందర్భంగా ఇందిరానగర్ పాఠశాలలో సోమవారం దేశభక్తిని చాటే విధంగా విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో అలరించాయి. ఈ సందర్భంగా మున్సిపల్ ఛైర్మన్, పాఠశాల డైరక్టర్ దమ్మాలపాటి వెంకటేశ్వర్‌రావు, పాఠశాల డైరక్టర్లు ఆర్వపల్లి రాధాకృష్ణ, యాదగిరి రాంబాబులు ద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు.





భారత దేశంలో అన్ని కులాలు, మతాల ప్రజలు కలసి మెలసి ఉంటున్నారని భిన్నత్వంలో ఏకత్వంగా భారద దేశంలో ప్రపంచంలోనే గుర్తింపును పొందిందన్నారు. వజ్రోత్సవ వేడుకల సందర్భంగా గత 15 రోజులుగా విద్యార్థుల్లో దేశ భక్తిని చాటే విధంగా నాటి స్వాతంత్ర్య సమరయోధులను జ్ఞప్తి చేసుకుంటూ నేటి తరం విద్యార్థుల్లో చైతన్యం తీసుకొచ్చేందుకు ఎంతగానో దోహదం చేశాయన్నారు. తెలంగాణ ప్రభుత్వం సైతం దేశంలో ఎక్కడా లేని విధంగా వజ్రోత్సవ వేడుకలను ఎంతో ఘనంగా నిర్వహించాయని స్పష్టం చేశారు. కరోనాతో గత రెండేళ్లుగా ఎటువంటి కార్యక్రమాల్లో పాల్గొనకపోవడంతో విద్యార్థుల్లో దాగిఉన్న కళాత్మకతను వెలికి తీసేందుకు విద్యపట్ల ఆసక్తిని పెంచేందుకు ఈ వజ్రోత్సవ వేడుకలు ఎంతగానో దోహదపడ్డాయని తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాలలో గత పదిహేను రోజులుగా నిర్వహించిన వివిధ పోటీలలో గెలుపొందిన విద్యార్థులను ప్రోత్సహిస్తూ బహుమతులను సైతం అందజేశారు. దేశభక్తి గేయాలతో విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఓభళ్లోజు వెంకన్న, ఆవుల భాస్కర్‌రావు, సతీశ్, కోటేశ్వర్‌రావు, కంది గోపి, నాగరాజు, వీరన్న, షాహెద, సరస్వతి, విజయశ్రీ, మానస, ప్రవళిక, మమత, సారిక, రాజకళ, రాధిక తదితరులు పాల్గొన్నారు.




## సిద్ధి మరణం పార్టీకి తీరని లోటు




టేకులపల్లి, ఆగస్టు22 ప్రభాతవార్త: సీపీఐ సిద్ధి వెంకటేశ్వర్లు మరణం పార్టీకి తీరని లోటని సీపీఐ జిల్లా కౌన్సిలర్ గుగులోత్ రాంచందర్ సోమవారం అన్నారు. టేకులపల్లిలో ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సీపీఐ మండల నాయకులు గుగులోత్ శ్రీను, అయిత శ్రీరాములు, సాల్మన్‌రాజు, సోని అవంతిక, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## జేకే-5 ఓసీలో రక్షణ పక్షోత్సవాలు ప్రారంభం



ఇల్లెందు, ప్రభాతవార్త : సింగరేణి ఇల్లెందు ఏరియాలోని జేకే-5 ఉపరితలగనిలో సోమవారం ప్రాజెక్టు అధికారి బొల్లం వెంకటేశ్వర్లు యంత్రాల కదలికలపై రక్షణ పక్షోత్సవాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జేకే-5 ఓసీలో ఆగస్టు 22 నుంచి సెప్టెంబర్ 3వ తేదీ వరకు రక్షణ పక్షోత్సవాలను నిర్వహిస్తున్నామని అందులో భాగంగా డ్రిల్ మిషన్స్, డోజర్లు, షావల్స్, డంపర్లు మొదలైన యంత్రాల కదలికలపై, వేగ నియంత్రణపై రక్షణ పరమైన చర్యలనున వివరిస్తూ ఆపరేటర్లకు అవగాహన కల్పిస్తున్నామన్నారు. ఆపరేటర్లు ఎల్లప్పుడు రక్షణతో పని చేయాలని అధికారులు, సూపర్‌వైజర్లు నిత్యం అప్రమత్తంగా వ్యవహరిస్తూ ఉద్యోగులకు రక్షణ పరమైన నిబంధనలు తెలియజేసి ప్రమాదాలు జరగకుండా అరికట్టాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో ప్రాజెక్టు ఇంజనీర్ చిన్నయ్య, మేనేజర్ పూర్ణచందర్, రక్షణాధికారి ఎ.శివప్రసాద్, సీనియర్ పర్సనల్ అధికారి శ్రీహరి, గుర్తింపు సంఘం ఉపాధ్యక్షుడు ఎస్.రంగనాథ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాల విద్యార్థికి ఐఐటి సీటు



టేకులపల్లి, ఆగస్టు22 ప్రభాతవార్త: మండల కేంద్రమైన టేకులపల్లి ఉన్నత పాఠశాల విద్యార్థికి ట్రిబుల్ ఐటిలో సీటు సాధించినట్లు పాఠశాల హెచ్‌యం బానోత్ భద్రు సోమవారం తెలిపారు. పాఠశాలకు చెందిన తోటకూరి శ్రీజకు పదవ తరగతి జీపీఏ 98శాతం సాధించిందని అన్నారు. శ్రీజకు పాఠశాల ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు.

## 29న కలెక్టరేట్ ముట్టడిని జయప్రదం చేయండి



టేకులపల్లి, ఆగస్టు22 ప్రభాతవార్త: పెంచిన జీఎస్టీలను ఉపసంహరించుకోవాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేస్తూ తలపెట్టిన ఈ నెల 29 కలెక్టరేట్ ముట్టడి జయప్రదం చేయాలని ప్రజాపంథ నాయకులు సోమవారం పిలుపు నిచ్చారు. అంజేయపాలెంలో జరిగిన సమావేశంలో పెద బలహీన వర్గాలకు జీఎస్టీ వలన తీవ్రంగా నష్టపోతారని అన్నారు. జీఎస్టీ ఉపసంహరించకపోతే పోరాటాలు చేస్తామని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను హెచ్చరించారు. సమావేశంలో మాజి ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య, ఇఫ్టూ జిల్లా అధ్యక్షుడు డి.ప్రసాద్, రాయల చంద్రశేఖర్, చంద్ర అరుణ, ముద్ది భిక్షం, అమర్లపూడి రాము, భాస్కర్, మాచర్ల సత్యం, బుర్ర వెంకన్న, మధుసూధన్‌రెడ్డి, మాచర్ల సత్యం, కిషోర్, రామారావు, లక్ష్మణ్, సత్యనారాయణ, బోసు, జాటోత్ కృష్ణ, గౌస్, సావిత్రి పాల్గొన్నారు.

## కాంట్రాక్టు కార్మికులపై సీఐఎస్ఎఫ్ దాడిని ఖండించాలి



ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త: పెద్దపల్లి జిల్లా రామగుండం ఎన్టీపీసీ కాంట్రాక్టు కార్మికులపై సీఐఎస్ఎఫ్ సిబ్బంది దాడిచేసి గాయపరిచిన సంఘటనను ప్రజలు, ప్రజా స్వామ్యవాదులు ఖండించాలని ఇఫ్టూ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు డి.ప్రసాద్, యాకూబ్‌షావలీలు అన్నారు. ఈ లాఠీ ఛార్జీలో ఇఫ్టూ నాయకుడు రాజేందర్ తలకు తీవ్రగాయాలయ్యాయని అదే విధంగా మరికొందరిపై చేసిన పాశవిక దాడితో కాళ్లు, చేతులకు తీవ్ర గాయాలయ్యాయని పేర్కొన్నారు. ఎన్టీపీసీ యాజమాన్యం బిహేరీ పాలసీని అనుసరిస్తూ కార్మికులపై పాశవికంగా దాడిచేయడం ప్రజాస్వామ్యంను తుంగలో తొక్కినట్టేనన్నారు. కార్మికులపై, నాయకులపై అత్యంత దారుణంగా దాడిచేసిన సీఐఎస్ఎఫ్ అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## జర్నలిస్టుగా శోయబుల్లాఖాన్ సేవలు మరువలేనిని



ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త: తెలంగాణ సాయుధ పోరాట యోధుడు, బాహ్య ప్రపంచానికి సుపరిచితుడు కాని, నిర్భయంగా వార్తలు రాసిన శోయబుల్లాఖాన్ 74వ వర్ధంతిని తన్జీమ్-ఈ-ఇన్సాఫ్ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా తన్జీమ్-ఇ-ఇన్సాఫ్ జిల్లా సమితి సభ్యులు నజీర్ అహ్మద్, కార్యదర్శి శంషుద్దీన్‌లు మాట్లాడుతూ శోయబుల్లాఖాన్ నిజాం ప్రభుత్వానికి వ్యతిరేకంగా అనేక కథనాలను ప్రచురించారని తెలిపారు. నాటి ఆయన కథనాలతో ఆయనను నిజాం ప్రభుత్వం ఎన్నో ఇబ్బందులకు గురిచేసిందన్నారు. తాను పనిచేసిన పత్రికలను సైతం రద్దుచేయడం జరిగిందన్నారు. ఎంతో మేధాశక్తి గల శోయబుల్లాఖాన్ తెలంగాణ సాయుధ పోరాటయోదుడిగా కూడా గుర్తింపు పొందారన్నారు.

## భవనం పైనుంచి పడి కార్మికుని మృతి



ఇల్లెందు, ప్రభాతవార్త : నిర్మాణంలో ఉన్న మూడో అంతస్తు భవనం నుంచి ప్రమాదవశాత్తు జారిపడి కూలీ మృతి చెందిన సంఘటన ఇల్లెందు పట్టణంలో సోమవారం చోటు చేసుకుంది. వివరాలు ఇలా ఉన్నాయి.. పట్టణంలోని తహసిల్దార్ కార్యాలయం సమీపంలో కొమరారం రేంజ్ పరిధిలో పనిచేసే బీట్ ఆఫీసర్ రామ్‌దాస్ భవన నిర్మాణ పనులు జరుగుతున్నాయి. మూడు అంతస్తుల భవన నిర్మాణంలోని మూడో అంతస్తులో సెంట్రింగ్ పనుల్లో పరంజాల తాళ్లు విప్పుతున్న తరుణంలో భాను అనే కూలీ మూడో అంతస్తు నుంచి ప్రమాదవశాత్తు జారీ కింద పడ్డాడు. అపస్మారక స్థితిలో ఉన్న భానును తోటి కార్మికులు, స్థానికులు హుటాహుటిన ఇల్లెందు



ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. పరీక్షించిన వైద్యులు భాను తలకు బలమైన గాయం కావడంతో అక్కడికక్కడే మృతి చెందినట్లు తెలిపారు. ఇల్లెందు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఇదిలా ఉండగా, మృతుని బంధువులు మృతదేహంతో ప్రభుత్వ ఆస్పత్రి ముందు రోడ్డు పై బైఠాయించి ధర్నాకు దిగారు. మృతుని కుటుంబానికి యజమాని నుంచి న్యాయం జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ భవన నిర్మాణ కార్మికుని కుటుంబాన్ని ఆదుకోవాలని కుటుంబ సభ్యులు కోరారు.

## వజ్రోత్సవాల విజయంతానికి కృషి చేసిన అందరికీ కృతజ్ఞతలు

ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త: స్వతంత్ర్య భారత స్వర్ణోత్సవాలను పురస్కరించుకుని నిర్వహించిన వజ్రోత్సవ వేడుకలను విజయవంతం చేసిన అందరికీ ఛైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వర్‌రావు కృతజ్ఞతలను తెలియజేశారు. గడిచిన 15 రోజులుగా నిర్వహించిన వివిధ కార్యక్రమాలలో భాగంగా భాగస్వామ్యులైన ప్రజా ప్రతినిధులకు, ప్రభుత్వ అధికారులకు, సిబ్బందికి, పుర ప్రముఖులకు, పాఠశాల, కళాశాల యాజమాన్యాలకు, విద్యార్థులకు, మహిళలకు, యువతకు, యువజన సంఘాలకు, మెప్మా సిబ్బందికి, అంగన్వాడీ సిబ్బందికీ పాత్రికేయులకు కృతజ్ఞతలను తెలియజేశారు.

# గొర్రెగుట్టలో ఏకాదశి అభిషేకాలు

**దమ్మపేట రూరల్ ,ఆగష్టు22 ప్రభాతవార్త :**

స్వయంభూ గా వెలసిల్లిన గొర్రెగుట్ట లక్ష్మీనరసింహా స్వామి వారి ఆలయంలో ప్రతి ఏకాదశి పర్వదినం సందర్భంగా ప్రత్యేక పూజలు, అభిషేకాలు ఆలయకమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిస్తారు.దానిలో భాగంగానే సోమవారం ఏకాదశి కావడంతో శ్రీ లక్ష్మీనరసింహా స్వామి వారికి ఆలయ అర్చకులు విజయసారధి అర్చకత్వంలో ఘనంగా అభిషేకాలు, పూజలు నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని అభిషేకార్చన వీనులవిందుగా వీక్షించారు. ఆలయఅర్చకులు విజయసారధి వివాహదినోత్సవం కావడంతో మండల ఆర్యవైశ్యసంఘం అధ్యక్షులు పసుమర్తి రామభద్రరావు, కుసుమ దంపతులు అర్చకులకు



నూతన వస్త్రాలను బహూకరించి సత్కరించారు. అదేవిదంగా ఆలయానికి విచ్చేసిన నూతన దంపతులు దారా శివాజీ కుమారుడు దారా అవినాష్ ,లక్ష్మీ ప్రసన్న దంపతులకు ఆలయకమిటీ సాంప్రదాయ రీతిలో నూతన వస్త్రాలను అందించి ఆచార్యులచే సత్కరించారు. అనంతరం తీర్ధ ప్రసాదాలను భక్తులు స్వీకరించారు. దిన దినాభివృద్ధి చెందుతున్న ఈ స్వయంభూ ఆలయానికి భక్తులు ప్రతిరోజు ధర్శనార్ధం విచ్చేస్తూ ,కోరిన కోరికలు, మ్రొక్కుబడులు తీర్చుకుంటున్నారని గ్రామస్థులు పేర్కొన్నారు. ప్రతి మాసం పౌర్ణమి సందర్భంగా శ్రీ స్వామి వారి కళ్యాణమహోత్సవం వైభవోపేతంగా ఆలయకమిటీ ఆధ్వర్యంలో నిర్వహించడం ఇక్కడి ప్రధాన విశేషంగా చెప్పవచ్చు.కార్యక్రమంలో బచ్చు బాబూరావు, తుమ్మల వెంకటేశ్వరరావు, ధనేకుల కృష్ణారావు,పసుమర్తి సత్యనారాయణ, శ్రీనివాసరావు, ఆలయకమిటీ సభ్యులు రామచంద్రరావు, రమణ, పాల్గొన్నారు.

# కుమ్మరుల అభివృద్ధికి ప్రభుత్వం కుమ్మరి బంధు ప్రవేశపెట్టాలి

## వీరన్న రెండవ వర్ధంతి సభలో కుమ్మరుల రాష్ట్ర కోశాధికారి ప్రభాకర్

**సత్తుపల్లి, ఆగస్టు 22, ప్రభాతవార్త:**

బీసీల చైతన్యానికి, కుమ్మరుల ఐఖ్యతకు, అభివృద్ధికి కృషి చేసిన మహనీయుడు మొగిలిచర్ల వీరన్న అని కుమ్మరి సంఘం రాష్ట్ర కోశాధికారి నమిలికొండ ప్రభాకర్ కొనియాడారు. సోమవారం తెలంగాణ కుమ్మర సంఘం 880/ 2014 కరీంనగర్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో మొగిలిచర్ల వీరన్న రెండవ వర్ధంతి సభ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఆయన హాజరై వీరన్న చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళుల అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం కుమ్మరి బంధు పధకాన్ని ప్రవేశ పెట్టి కుమ్మరుల అభివృద్ధికి ఒకొక్క కుటుంబానికి రూ. 10 లక్షలు యూనిట్లు అందించి తోడ్పడాలని అన్నారు. కుమ్మరి ఫైనాన్స్ పెడరేషన్‌కు రాష్ట్ర ప్రభుత్వం రూ. 2000 వేలకోట్లు మంజూరు చేయాలని డిమాండ్



చేశారు. కుమ్మరులు స్వదేశీ,విదేశీ ఉన్నత విద్య కోసం ఉన్న అవకాశాలను సధ్వినియోగం చేసుకొని విద్యారంగంలో రాణించాలని పిలుపునిచ్చారు. కుమ్మరులు హక్కుల కోసం ఉధ్యమిస్తూ రాజకీయాలలో ఎదగాలని ఆకాక్షించారు. అనంతరం కుమ్మరి సంఘం జిల్లా అధ్యక్షులు నాంపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ బీసీ జనాభా ప్రాతిపధికన కేంద్ర ప్రభుత్వాలు నిధులు కేటాయించాలని, చట్ట సభలలో బీసీలకు రిజర్వేషన్లు కల్పించాలని, కుమ్మరుల అభివృద్ధికి , ఐఖ్యతకు కుమ్మర తజేం మొగిలిచర్ల వీరన్న సేవలు మరువలేనివని కొనియాడారు. కుమ్మరి సంఘం రాష్ట్ర కార్యదర్శి నాంపెల్లి శంకర్ మాట్లాడుతూ అసంఘటితంగా ఉన్న కుమ్మర సామాజిక వర్గానిన ఒకే బ్యానర్ కిందకు తెచ్చి కుమ్మరులకు ఎనలేని సేవలందించారని అన్నారు. వీరన్న నాకోసం కాదు మీకోసం అన్న నినాదాన్ని ఒక విధానంగా ఒక వ్యవస్థగా సంఘాన్ని నిర్మించి కుమ్మర కులస్థులకు ఒకే ఐక్యత శక్తిగా తీర్చి దిద్ది కుమ్మరుల అత్మగౌరవాని నిలువెత్తు నిదర్శనంగా చాటి చెప్పారనిఅన్నారు. ప్రతి కుమ్మరి కుమ్మరుల భావి తరాల కోసం ఉధ్యమించాలని కోరుతూ కులస్థులను తట్టి లేపడమే లక్ష్యంగా 25-05-2003లో ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్‌లో రాష్ట్ర వ్యాప్త కుమ్మర చైతన్య యాత్ర ప్రారంభించి మెదక్ మొదలుకొని కడప వరకు 136 రోజులు తిరిగి కుమ్మరులతో చైతన్యాన్ని నింపారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కుమ్మరికుల బంధువులు పాల్గొన్నారు.

# 24న కళ్యాణ లక్ష్మీ, షాదీముబారక్ చెక్కులు పంపిణీ

**సత్తుపల్లి, ఆగస్టు 22, ప్రభాతవార్త:**

రాష్ట్ర ప్రభుత్వం నుంచి కళ్యాణ లక్ష్మీ, షాదీ ముబాకర్, సీఎం సహాయ నిధి కింద మంజూరైనటువంటి చెక్కులను ఈనెల 24వ తేదీన మండంలోని పలు గ్రామాలలో స్థానిక ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య పర్యటించి లబ్దిదారులకు చెక్కులు పంపిణీ చేయనున్నట్లు టీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు యాగంటి శ్రీనివాసరావు, ఎంపీపీ దొడ్డాహైమావతి శంకర్‌రావు, ఆత్మ చైర్మన్ శీలపురెడ్డి హరికృష్ణారెడ్డి, మండల సర్పంచ్‌ల సంఘం అద్యక్షులు మందపాటి శ్రీనివాసరెడ్డి లు పిలుపునిచ్చారు. సత్తుపల్లి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం ప్రవేశపెట్టిన పై పధకాలు లబ్దిదారులకు స్వయంగా ఆయా గ్రామాలకు వెళ్లి ఎమ్మెల్యే



సండ్ర వెంకట వీరయ్య చేతులమీదుగా అందించే వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని, ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయా గ్రామాల ప్రజలను, కార్యకర్తలను ఈ సందర్భంగా కోరారు. మండలంలో 24వ తేదీ ఉదయం 8 గం. రామానగరంలో చెక్కులు పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించి అక్కడి నుంచి గంగారం, రామగోవిందాపురం, పాకలగూడెం, బేతుపల్లి, తాళ్లమడ, కాకర్లపల్లి, రుద్రాక్షిపల్లి, బుగ్గపాడు, రేగళ్లపాడు, యాతాలకుంట, చెరుకుపల్లి మీదుగా కిష్టారం గ్రామం మీదుగా ఈ చెక్కుల పంపిణీ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య నిర్వహించనున్నారని తెలిపారు. ఆయా గ్రామాలలో ఈ చెక్కుల పంపిణీ కార్యక్రమానికి లబ్దిదారులతో పాటు గ్రామ టీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని ఆయా కార్యక్రమాలను జయప్రదం చేయాలని టీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు యాగంటి శ్రీనివాసరావు, ఎంపీపీ దొడ్డాహైమావతి శంకర్‌రావు, ఆత్మ చైర్మన్ శీలపురెడ్డి హరికృష్ణారెడ్డి, మండల సర్పంచ్‌ల సంఘం అద్యక్షులు మందపాటి శ్రీనివాసరెడ్డి లు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఎంపీటీసీల సంఘం అధ్యక్షులు తుమ్మూరు కృష్ణారెడ్డి, సర్పంచ్ పాకలపాటి శ్రీనివాసరావు, ఎంపీటీసీ వీసంపల్లి వెంకటేశ్వరరావు, టీఆర్ఎస్ పార్టీ నాయకులు ఒగ్గు శ్రీనివాసరెడ్డి, కంచర్ల రాంబాబు, టీఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షులు వల్లభనేని పవణ్, కంచర్ల నాగయ్య, మోదుగు పుల్లారావు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ కేంద్రాలను సందర్శించిన సర్పంచ్

**అశ్వారావుపేట రూరల్, ఆగస్టు 22 ప్రభాతవార్త:**

అశ్వారావుపేట మేజర్ గ్రామ పంచాయత పరిధిలోని అంగన్‌వాడీ కేంద్రాలను స్థానిక సర్పంచ్ అట్టం రమ్య సందర్శించడం జరిగింది. పంచాయతీ పరిధిలోని కట్టరామదాసు వీధి, కాలింగుల బజార్, దూదేకుల బజార్, చిన్నంశెట్టి బజార్, తూర్పు బజార్‌ల కేంద్రాలను సందర్శించి రికార్డులను పరిశీలించారు. పిల్లల వివరాలను తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ రేమళ్ళ కేదర్‌నాద్, వార్డు సభ్యులు ప్రకాష్‌రావు తదితరులు పాల్గొన్నారు.




## తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి



**అశ్వారావుపేట రూరల్, ఆగస్టు 22 ప్రభాతవార్త:**

తక్షణమే తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని కోరుతూ సోమవారం అశ్వారావుపేటలో పోస్టు కార్డు దా ్వరా డిమాండ్ చేయడం జరిగింది. ఈ మేరకు ఉద్యమకారుల సంక్షేమ బోర్డు చైర్మన్ డాక్టర్ చీమ శ్రీనివాస్, ఉమ్మడి జిల్లా ఉద్యమ కారుల అధ్యక్షులు డాక్టర్ కెవి కృష్ణారావుల పిలుపు మేరకు స్థానిక తపాలా కార్యాలయం వద్ద ముఖ్యమంత్రి కెసిఆర్‌కు పోస్టుకార్డు ద్వారా తెలియజేశారు. రూ.10వేల కోట్ల బడ్జెట్‌తో తెలంగాణ సంక్షేమ బోర్డుని తక్షణమే ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మలిదశ ఉద్యమకారులు ముబారక్‌బాబు, పలువురు పాత్రికేయులు తదితరులు పాల్గొన్నారు.

## వేదాంతపురంలో వజ్రోత్సవ గ్రామసభ



**అశ్వారావుపేట రూరల్, ఆగస్టు 22 ప్రభాతవార్త:**

మండల పరిధిలోని వేదాంతపురం గ్రామ పంచాయతీలో సర్పంచ్ సోమిని శివశంకర్ ప్రసాద్ ఆధ్వర్యంలో స్వాతంత్ర్య వజ్రోత్సవ ముగింపు గ్రామ సభ నిర్వహించారు. ఈ గ్రామ సభలో వజ్రోత్సవాలను పురష్కరించుకొని గ్రామస్తులకు కబడ్డీ, వాలీబాల్, కూర్చీలాట, ముగ్గుల పోటీల్లో గెలిచిన ప్రతీ ఒక్కరికి బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ విద్య, సేంద్రీయ వ్యవసాయం అనే రెండు అంశాలపై గ్రామస్థులకు వివరించారు. ప్రతీ ఒక్కరూ తప్పకుండా చదువుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## దమ్మపేట హైస్కూల్‌లో వజ్రోత్సవ ముగింపు వేడుకలు



**దమ్మపేట, ఆగస్టు 22 ప్రభాతవార్త:**

మండల కేంద్రం దమ్మపేటలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 75వ స్వతంత్ర్య భారత వజ్రోత్సవ ముగింపు వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాలలో నిర్వహించిన ఆటల పోటీలు మరియు ఇతర పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు వైస్ ఎంపిపి దారా మల్లిఖార్జునరావు ఆర్థిక సహకారంతో బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులుషేక్ మస్తాన్ అలీ, విద్యాకమిటి చైర్మన్ పాకనాటి శ్రీను, సర్పంచ్ ఉయ్యాల చిన్నవెంకటేశ్వరావు, ఎంఇఓ కీసరి లక్ష్మి, కందుకూరి నాగార్జున, యార్లగడ్డ ఈశ్వరరావు, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బాసర ట్రిపుల్ ఐటికి ఎంపికైన మోడల్ విద్యార్థులు





**కారేపల్లి, ఆగష్టు 22, ప్రభాతవార్త**

కారేపల్లిలో గల ఆదర్శ పాఠశాలకు చెందిన ముగ్గురు విద్యార్ధులు ట్రిపుల్ ఐటికి ఎంపికైనట్లు ప్రిన్సిపాల అక్తర్ జమాన్ సోమవారం తెలిపారు. కారేపల్లిలో విలేకరులతో మాట్లాడుతూ కొత్తకమలాపురంకు చెందిన ధనవంత్‌చౌదరి, కారేపల్లికి చెందిన చరణ్‌సాయి, పేరుపల్లికి చెందిన సాహితీరెడ్డిలకు బాసర ట్రిపుల ఐటిలో సీట్లు లభించినట్లు చెప్పారు. ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థులకు అభినందనలు తెలిపారు. విద్యార్థులు బవిష్యత్‌లో ఉన్నత స్తానం పొందాలని ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో జానకిరాములు, నరసింహా రావు, దావూద్ పాషా, బాబూరావు, నితిన్, నాగేశ్వరరావు, సుధాకర్, స్వర్ణలత, బానుచంద్రిక, అర్చన, శ్రీలత, మౌనిక పాల్గొన్నారు.




## విినూత్న రీతిలో విఆర్ఎల నిరసన



**కారేపల్లి, ఆగష్టు 22, ప్రభాతవార్త**

నిరవధిక సమ్మె కొనసాగిస్తున్న ప్రభుత్వం ఎలాంటి నిర్ణయం తీసుకోకపోవడంతో సోమవారం విఆర్ఎలు వినూత్న రీతిలో బతుకమ్మలతో నిరసన ర్యాలీ నిర్వహించారు. 29 రోజులుగా తమ డిమాండ్ల సాధనకై వివిద రూపాలలో నిరసనలు తెలుపుతున్న ప్రభుత వ్ం పట్టించుకోవడం లేదని విఆర్ఎలు తెలిపారు. తమ డిమాండ్ల సాదనకు బతుకమ్మలతో కారేపల్లి ప్రదాన వీదుల్లో ర్యాలీ నిర్వహించి బస్టాండ్ సెంటర్ వద్ద బతుకమ్మలను పేర్చి పాటలు పాడుతూ నిరసన వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమంలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిదులు కొండబోయిన నాగేశ్వరరావు, కె నరేంద్ర, వై ప్రకాష్, విఆర్ఎలు బొందల బాలరాజు, కొండబోయిన జ్యోతిబసు, చెవుల శ్రీను, గుగ్గిళ్ల వెంకటేష్, వేమూరి వెంకన్న, కవిత, చిన్నా, బిక్షం, సుజాత, సురేష్, సత్యనారాయణ, ముత్తయ్య, వెంకులు, కోటయ్య, శిరీష, మనోజ్, అంజయ్య, కళావతి పాల్గొన్నారు.

## విఆర్ఎల సమ్మెకు సిపిఎం మద్దతు




**కారేపల్లి, ఆగష్టు 22, ప్రభాతవార్త**

గత 29 రోజులుగా నిరవదిక సమ్మె చేస్తున్న విఆర్ఎలకు సిపిఎం పార్టీ సంపూర్ణ మద్దతు ఇస్తుందని సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు అన్నారు విఆర్ఎల నిరవదిక సమ్మె శిబిరాన్ని సోమవారం సిపిఎం బృందం సందర్శించి సంఘీభావం తెలిపారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ గత కొన్నిరోజులుగా విఆర్ఎలు ప్రబుత్వం అమలుచేస్తామన్న సమస్యలనే ఆచరణలో పెట్టాలని నిరసన తెలుపుతున్నా ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవమరిస్తుందన్నారు. ఉద్యోగ భద్రత కల్పించటంతో పాటు పేస్కేలు అమలుచేయాలని వారసులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేసారు. విఆర్ఎల సమస్యల సాదనకు పోరాడుతామన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు భూక్యా వీరబద్రం, మెరుగు సత్యనారాయణ, కొండబోయిన నాగేశ్వరరావు, కె నరేంద్ర, విఆర్ఎల జిల్లా సంఘ నాయకులు బాలరాజు, జ్యోతిబసు, చెవుల శ్రీను, వేమూరి వెంకన్న, సత్యనారాయణ,కోటయ్య, మనోజ్, అంజయ్య,కళావతి పాల్గొన్నారు.

## ట్రిపుల్ ఐటి బాసరలో సీటు సాధించిన చాందిని

**వైరారూరల్,ఆగష్ట్22,ప్రభాతవార్త:**



జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గొల్లపూడి యందు పదో తరగతి చదివిన విద్యార్థిని షేక్ చాందిని ట్రిపుల్ ఐటి బాసరలో సీటు సాధించింది. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు వీరభద్రరావు, గ్రామ సర్పంచ్ వినోద, ఎంపిటిసి లక్ష్మీనర్సమ్మ, ఎస్ఎంసి చైర్మన్ నాగమణి, ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేస్తూ చాందినికి అభినందనలు తెలియజేశారు.

## గన్నవరంలో వజ్రోత్సవ ముగింపు వేడుకలు



**వైరారూరల్,ఆగస్ట్22,ప్రభాతవార్త:**

గత 15 రోజులుగా వజ్రోత్సవ కార్యక్రమాల్లో భాగంగా నిర్వహించిన వ్యాసరచన, వకృత్వ, డ్యాన్స్, పాటలు, రంగోలి, గేమ్స్, వివిధ రకాల పోటీల్లో గెలిచిన విద్యార్థులకు బహుమతులు ఇవ్వడం జరిగిందని ప్రధానోపాధ్యాయులు కె.సైదయ్య తెలిపారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధుల స్ఫూర్తితో విద్యార్థులందరూ చక్కగా చదువుకొని క్రమశిక్షణ పాటించి భవిష్యత్తులో మంచి పౌరులుగా రూపొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు యోహాన్, నాగమణి, సూర్యనారాయణ, నరసింహారావు, ఆదర్శకుమార్, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా వజ్రోత్సవ ముగింపు వేడుకలు



**వైరా,ఆగస్ట్22,ప్రభాతవార్త:**

వైరాలోని తెలంగాణ గురుకుల పాఠశాలలో సోమవారం 75వ స్వతంత్ర వజ్రోత్సవ ముగింపు వేడుకలను ప్రిన్సిపాల్ ఎం.లక్ష్మి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు పలురకాల నృత్యాలను చేసి జాతీయత స్వతంత్రతను గురించి చాటి చెప్పే విధంగా



ప్రదర్శనలు చేశారు. ఈ కార్యక్రమంలో పేరెంట్స్ కమిటీ చైర్మన్ శ్రీనివాసరెడ్డి, నాగేశ్వరరావులు విద్యార్థులకు పలు నృత్యాల్లో ప్రతి కనబరిచిన వారికి ప్రశంసా పత్రాలు అందించారు. ఈ వేడుకల్లో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## టీక్యా నాయక్‌కు నివాళులు

**వైరా,ఆగస్ట్22,ప్రభాతవార్త:**



వైరా మున్సిపాలిటీ 14వ వార్డులో అనారోగ్యంతో మృతి చెందిన బానోతు టీక్యానాయక్ భౌతికఖాయానికి పోదిలి హరినాధ్ పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు.

## ఘనంగా వన మహోత్సవం



**వైరారూరల్,ఆగస్ట్22,ప్రభాతవార్త:**

వైరా మండలం సిరిపురం గ్రామంలో ఆదివారం భారత 75వ స్వతంత్ర వజ్రోత్సవాల సందర్భంగా వైరా మండల అభివృద్ధి అధికారి వెంకటపతిరాజు వజ్రోత్సవ్‌లో భాగంగా వన మహోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సిరిపురం, విప్పలమడక గ్రామాల్లో పెద్ద ఎత్తున మొక్కలు నాటి కార్యక్రమాన్ని చేపట్టారు. గ్రామ సర్పంచ్‌లు, ఎంపిటిసిలతో కలిసి ఎంపిడివో వెంకటపతిరాజు, ఎంపిపి పావని మొక్కలు నాటారు. ఈ సందర్భంగా మండల పరిషత్ అధికారి వెంకటపతిరాజు మాట్లాడుతూ గ్రామాల్లో మహోత్సవం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించడం జరిగిందని, ఈ వన మహోత్సవం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించడం జరిగిందని, ఈ వన మహోత్సవ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, యువత పాల్గొని మొక్కలు నాటడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, గ్రామపంచాయతీ సెక్రటరీలు, ఉపాధిహామీ సిబ్బంది, యువత, పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## లయన్స్‌క్లబ్ భవనానికి రూ.50వేలు విరాళం

**లింగాలఘణపురం, ఆగస్టు22, ప్రభాతవార్త:**

పాలకుర్తిలో నిర్మించిన లయన్స్‌క్లబ్ భవనం అసంపూర్తిగా ఉండడంతో భవన నిర్మాణానికి రైస్‌మిల్లర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు పెద్ది వెంకటనారాయణ రూ.50వేలు అందచేశారు. ఆదివారం జనగామలోని భ్రమరాంబ కన్వెన్షన్ హాల్‌లో జరిగిన ప్రతిష్ఠ కార్యక్రమంలో అందచేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ బాధ్యులు కన్నాపరశురాములు, ముచ్చరాజిరెడ్డి, ఎన్.వెంకటేశ్వర్‌రావు, దోర్నాల వెంకటేశ్వర్లు, ఎ.రాఘవరావు, రాపాక విజయ్, వేణుగోపాల్, శీలచంద్రశేకర్, చిదురాల మహేందర్, పల్లెపాటి జైపాల్‌రావు, వీ.యాకాంతరావు, అబ్బాస్‌అలీ, సారంగపాణి, శ్రీనివాస్, యాకన్న తదితరుల పాల్గొన్నారు.

## వసుధ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నోట్ పుస్తకాల పంపిణీ

**నర్సంపేట, ఆగస్టు 22, ప్రభాతవార్త**

వసుధ ఫౌండేషన్ వారి సహకారంతో ఫౌండేషన్ వరంగల్ ఇన్చార్జి పింగళి వెంకట్ రామ్ నరసింహ రెడ్డి, చిటికల అర్చన ఆధ్వర్యంలో నర్సంపేటలోని రామాలయం ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు మరియు స్థానిక అంగన్వాడీ కేంద్రంలోని పూర్వ ప్రాథమిక విద్యార్థులకు నోట్ బుక్స్‌లు పంపిణీ చేశారు. వసుధ ఫౌండేషన్ వారు చేసే సేవా కార్యక్రమాలలో భాగంగా సోమవారం నర్సంపేట పట్టణంలోని రామాలయం ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు 150 నోట్ బుక్‌లు,అంగన్వాడీ లోని పూర్వ ప్రాథమిక విద్యార్థులకు 30 నోట్ బుక్‌లు ప్రధానోపాధ్యాయులు వర్థిల్లి సతీష్ కుమార్ చేతుల మీదుగా పంపిణీ చేయడం జరిగింది.ఈ సందర్భంగా ప్రదానోపాధ్యాయులు సతీష్ కుమార్, స్థానిక అంగన్వాడీ టీచర్ నల్ల భారతి మాట్లాడుతూ విద్యార్థులకు ప్రోత్సాహం కలిగించి ఇలాంటి సేవా కార్యక్రమం తీసుకున్నందుకు వసుధ ఫౌండేషన్ వారికి కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానొపాధ్యాయులు వర్థిల్లి సతీష్ కుమార్, ఉపాద్యాయులు రవీందర్, వెంకటేశ్వర్లు, అంగన్వాడీ టీచర్ నల్ల భారతి, ఆయా సనీత, తాటిపర్తి అనిత, సమ్మక్క, తల్లులు శిరీష, దివ్య, శారద, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# నిత్యావసర ధరలకు అనుగుణంగా కూలీరెట్లు పెరగటం లేదు

*తల్లాడ, ఆగస్టు 22, ప్రభాతవార్త*

వ్యవసాయ కూలీలు శ్రమ దోపిడికి గురౌతున్నారని, పెరుగుతున్న నిత్యావసర వస్తువుల ధరలకు అనుగుణంగా కూలి రేట్లు పెరగటం లేదని, దేశంలో అట్టడుగున ఉన్న వ్యవసాయ కూలీల సంక్షేమం కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పనిచేయడం లేదని వ్యకాస జిల్లా కార్యదర్శి పొన్నం వెంకటేశ్వర్లు అన్నారు వ్యవసాయ కార్మిక సంఘ తల్లాడ మండల అధ్యక్ష కార్యదర్శులు షేక్ నన్నేసాహెబ్, చల్లా నాగేశ్వరరావు అద్యక్షతన సంఘం మండల మహాసభ జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 75 సంవత్సరాల వజ్రోత్సవాలలు జరుపుకుంటున్న ఇప్పటికీ ఇల్లు,



ఇళ్ల స్తలాలు ప్రబుత్వాలు కల్పించలేకపోయాయని ప్రజలపై వచ్చిన సొము మ్రను కార్పోరేటర్లకు కట్టబెడుతున్నాయని పని దొరకని సమయంలో కల్పించాల్సిన ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేస్తున్నారని, వ్యవసాయ కూలీలందరికీ కూలి బందు ఇవ్వాలని, లేనిపక్షంలో కూలి బంధు ఇచ్చేవరకు పోరాటం చేస్తామని అన్నారు. వ్యవసాయ కార్మికులను నిర్లక్ష్యం చేస్తే ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెబుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో సంఘ జిల్లా అధ్యక్షులు మెరుగు సత్యనారాయణ, మహిళా సంఘ జిల్లా కార్యదర్శి మాచర్ల భారతి, రైతుసంఘం జిల్లా అధ్యక్షులు మాదినేని రమేష్, మండల రైతుసంఘం బాద్యులు అయినాల రామలింగేశ్వరరావు, కళ్యాణపు కృష్ణయ్య, ఆదూరి జీవరత్నం, పులి వెంకట నర్సయ్య, రాబజోయిన సైదులు, ముచ్చింతల చెన్నయ్య, వంగూరి లోకేశ్వరరావు, ఎక్కిరాల పుల్లయ్య, తాళ్లూరి రాములు, దూల వెంకటేశ్వర్లు, ముత్తయ్య, కొమ్మినేని కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు

# పెనుబల్లి వైద్యశాల నిర్మాణానికి రూ. 7.50 కోట్లు మంజూరు

**- ఫలించిన ఎమ్మెల్యే సండ్ర కృషి...**

*పెనుబల్లి, ఆగస్టు 22, ప్రభాతవార్త ::*

పెనుబల్లి మండల కేంద్రంలోని పెనుబల్లి ఏరియా వైద్యశాల నిర్మాణానికి రూ. 7.50 లక్షలు మంజూరు అయినట్లు చీఫ్ మెడికల్ అధికారి డాక్టర్ రమేష్ తెలిపారు. సోమవారం పెనుబల్లి వైద్యశాలలో జరిగిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 1974లో ఈ వైద్యశాల నిర్మించారని స్వర్గీయ మాజీ సీఎం జలగం వెంగళరావు హయాంలో జరిగిందన్నారు. ఇటీవల కాలంలో సత్తుపల్లిలోని వంద పడకల ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణ పనులకు



శంకుస్థాపనకు వచ్చిన సందర్భంగా కల్లూరు, పెనుబల్లి మండలాల్లోని ప్రభుత్వ ఆసుపత్రులను తనిఖీ చేయగా ప్రజల కోరిక మేరకు ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య పెనుబల్లి వైద్య విధాన పరిషత్ హాస్పటల్ అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని కోరగా, పెనుబల్లి వైద్య విధాన పరిషత్ ఆసుపత్రికి 30 పడకల భవన నిర్మాణానికి రూ. 7.50 కోట్లు నిధులు మంజూరు చేస్తూ, జీఓను విడుదల చేయగా హైదరాబాద్ నందు మంత్రి హరీష్‌రావును సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య కలిసి ధన్యవాదాలు తెలిపారు. ప్రస్తుతం 50 పడకలు ఉన్నాయన్నారు. పాత భవనం మరమ్మత్తులకు నోచుకుందన్నారు. నూతన భవన నిర్మాణంతో ఈ ప్రాంత రోగుల సమస్యలు తీరుతాయన్నారు. ఈ సమావేశంలో జట్పీటిసి చెక్కిలాల మోహన్‌రావు, కల్లూరు ఎఎంసి చెక్కిలాల లక్ష్మణరావు, టీఆర్ఎస్ మండల అధ్యక్షులు కనగాల వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

# కల్లూరులో స్వాతంత్ర్య సమరయోధుల చిత్ర కళా ఫొటో ఎగ్జిబిషన్ ఏర్పాటు

**- చిత్ర కళాకారులను సన్మానించిన ప్రజాప్రతినిధులు..- విద్యార్థులను ఆకట్టుకున్న కళాఖండాలు..**

*కల్లూరు, ఆగస్టు 22, ప్రభాతవార్త*

కల్లూరులో ఏర్పాటు చేసిన స్వాతంత్ర్య సమరయోధుల ఫొటోల చిత్ర లేఖనం, ఎగ్జిబిషన్ విద్యార్థులను అమితంగా ఆకట్టుకుంది. భారత స్వాతంత్ర్య 75వ వజ్రోత్సవాల ముగింపు సందర్భంగా కల్లూరు వ్యవసాయ మార్కెట్‌లో ఏర్పాటు చేసిన ఫొటో ఎగ్జిబిషన్‌ను జట్పీటీసీ కట్టా అజయ్‌కుమార్, రై.స.స. మండల కన్వీనర్ డాక్టర్ లక్కినేని రఘులు సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన ఎగ్జిబిషన్‌లో పెనుబల్లి మండలం, గంగదేవిపాడు గ్రామానికి చెందిన గోటిశెట్టి బాలకృష్ణ, వారి కుమార్తెలు, తేజశ్రీ, సాయిశ్రీలు పెన్సిల్‌తో గీసిన 550 చిత్ర కళాఖండాలను ప్రదర్శనలో ఉంచారు. ఆనాటి స్వాతంత్ర్య ఉద్యమ ఘట్టాలు, పోరాట



యోధుల చిత్రాలు, గ్రామీణ జీవన విధానం, వివిధ తెగల జీవన శైలి తెలిపే చిత్ర కళా ఖండాలు విద్యార్థులను, సందర్శకులను ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా చిత్ర కళాఖండాల ఎగ్జిబిషన్ ఏర్పాటు చేసిన గోటిశెట్టి బాలకృష్ణ, వారి సతీమణి వెంకట రమణమ్మ, కుమార్తెలు తేజశ్రీ, సాయిశ్రీలను జట్పీటీసీ కట్టా అజయ్‌కుమార్, రై.స.స మండల కన్వీనర్ డాక్టర్



లక్కినేని రఘులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి కొరకొప్పు ప్రసాద్, ఎంపిఈఓ వీరస్వామి, గ్రామ పంచాయితీ ఈఓ కృష్ణారావు, అధ్యాపక బృందం, గ్రామపంచాయితీ సిబ్బంది, స్థానిక సందర్శకులు తదితరులు పాల్గొన్నారు.

# ముచ్చర్లలో దోమల నివారణకు చర్యలు

*కామేపల్లి, ఆగస్టు 22 ప్రభాతవార్త:*

కామేపల్లి మండలం ముచ్చర్ల గ్రామ పంచాయితీలో దోమల నివారణకు అన్ని చర్యలు తీసుకుంటున్నామని సర్పంచ్ జాటోత్ జాయ్ లూసీ అన్నారు. సోమ వారం రాత్రి పంచాయితీలో దోమల నివారణకు మందును పిచికారి



చేయించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ దోమలు వృద్ధి చెందకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. దోమలు కుట్టకుండా పుట్టకుండా తగు చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. ఆరోగ్యమే మహాభాగ్యమన్నారు. సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరారు.

# రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి తీవ్రగాయాలు

*కల్లూరు, ఆగస్టు 21, ప్రభాతవార్త ::*

కల్లూరు ప్రధాన రహదారిపై ఖాన్‌ఖాన్‌పేట పెట్రోల్ బంక్ వద్ద సోమవారం మధ్యాహ్నం జరిగిన ట్రాక్టర్ ద్విచక్ర వాహనం ఢీకొనడంతో



ద్విచక్ర వాహనదారులైన పెద్దబత్తుల ప్రసాద్, వల్లెపు ఇంద్రలకు తీవ్రగాయాలయ్యాయి. వారిని చికిత్స నిమిత్తం కల్లూరులోని ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. ట్రాక్టర్ డ్రైవర్‌ను పోలీస్‌లు అదుపులో తీసుకున్నారు.




# వీరంరాజు కుటుంబ సభ్యులను పరామర్శించిన టిడిపి రాష్ట్ర అధ్యక్షులు



*తల్లాడ, ఆగస్టు 22, ప్రభాతవార్త*

ఇటీవల గుండెపోటుతో మరణించిన సరికొండ వీరంరాజు కుటుంబసభ్యులను తెలంగాణ రాష్ట్ర టిడిపి అధ్యక్షులు బక్కని నరసింహులు పరామర్శించారు ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి నివాళులర్పించిన అనంతరం కుటుంబసభ్యులు రమణమ్మ, లక్ష్మీపద్మావతి, కుమారుడు అప్పలరాజును పరామర్శించారు. ఈ సందర్భంగా తెదెపా రాష్ట్ర కార్యదర్శి కేతినేని హరీష్ వీరంరాజు కుటుంబంలో ఒకరు ఎంపిటిసిగా, మరొకరు ఎంపిపిగా టిడిపి హయాంలో పదవులు సాధించారని గుర్తు చేసారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు కూరపాటి వెంకటేశ్వర్లు, నాయకులు గుత్తా సీతయ్య, మండల అద్యక్ష కార్యదర్శులు కూచిపూడి వెంకటేశ్వర్లు, సరికొండ శ్రీనివాసరాజు, రాములు, సెల్వరాజు, పాల్గొన్నారు

## సాయి వెంకటలక్ష్మి నివాళులు



వంట్ల వమ్మ హోటల్ అధినేత సరి కొండ వీరం రాజు చిత్రపటానికి భద్రాద్రి కొత్త గూడెం అదనపు కలెక్టర్ సతీమణి సాయి వెంకటలక్ష్మి నివాళులర్పించారు వీరంరాజు మరణం తనను దిగ్భ్రాంతికి గురిచేసిందని, తమతో ఎంతో సౌమ్యంగా ఉండేవారని గుర్తు చేసారు.

# హైద్రాబాద్‌కు తరలిన నాయకులు



*కల్లూరు, ఆగస్టు 22, ప్రభాతవార్త*

హైద్రాబాద్ ఎల్బీ స్టేడియంలో జరుగు భారత స్వాతంత్ర్య 75వ వజ్రోత్సవాల ముగింపు సభకు సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య నేతృత్వంలో కల్లూరు మండలం నుంచి హైద్రాబాద్‌కు సోమవారం పలువురు ప్రజాప్రతినిధులు, డివిజన్, పలు శాఖల మండల అధికారులు తరలివెళ్ళారు. ఈ కార్యక్రమంలో జట్పి చైర్మన్ లింగాల కమల్‌రాజ్, ఆర్డీఓ సీహెచ్. సూర్యనారాయణ, తహశీల్దార్ బాబ్జి ప్రసాద్, రై.స.స. రాష్ట్ర నాయకులు నల్లమల వెంకటేశ్వరరావు, ఎంపిపి బీరవల్లి రఘు, రై.స.స. జిల్లా కమిటీ సభ్యులు పసుమర్తి చంద్రరావు, జట్పీ కోఆప్షన్ సభ్యులు ఎండి. ఇస్మాయిల్, ఎంపిటిసిలు, సర్పంచ్‌లు నందిగం ప్రసాద్, బుర్రి నరసింహారావు, ధరావత్ మోహన్ నాయక్, కొర్రా నరసింహారావు, గుగులోత్ ప్రసాద్, కంచెపోగు చిట్టిబాబు, జినుగు శ్రీనివాసరావు, బాణోత్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా వజ్రోత్సవాల ముగింపు

## ఉన్నత పాఠశాలలో 15 రోజులు కొనసాగిన ఉత్సవాలు

<u>కూసుమంచి ఆగస్టు 22 ప్రభాతవార్త</u>

కూసుమంచి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 75 స్వాతంత్ర్య వజ్రోత్సవాల ముగింపు కార్యక్రమాలు సోమవారం ఘనంగా జరిగాయి. ఆగస్టు 8 నుండి ప్రారంభమైన కార్యక్రమాలు 22 వరకు కొనసాగాయి. ఇందులో భాగంగా వనమహోత్సవం, విద్యార్థులకు ఆటల పోటీలు, వకృత్వం, ఏకపాత్రాభినయం, ఇలా భావితరాల వారికి స్ఫూర్తినిచ్చేలా కార్యక్రమాలు కొనసాగాయి. ముగ్గుల పోటీలను నిర్వహించారు. చిన్నారులు ముగ్గులతో దేశ సమైక్యతను చాటిచెప్పారు. ముగింపు సందర్భంగా విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలతో అదరగొట్టారు. దేశభక్తి గేయాలను నృత్యాలు చేసి అలరించారు. ఈ కార్యక్రమంలో భాగంగా బాసర ట్రిపుల్ ఐటీలో సీట్లు సాధించిన మోహన్, భూపతిలను ఘనంగా సన్మానించారు. కూసుమంచి ఎంపీటీసీ మాదాసు ఉపేందర్, సర్పంచ్ చెన్నా మోహన్, ఎస్ఎంసీ ఛైర్‌పర్సన్ మైమునా, తెలుగు ఉపాధ్యాయురాలు



రమాదేవిలు అందించిన రూ.17వేలు నగదును పదోతరగతిలో అత్యధిక జీపీఎ సాధించిన విద్యార్థులు మోహన్, భూపతి, ఉమేశ్‌చంద్ర, ఉదయ్‌శ్రీ, నవ్య, జాహ్నవిలకు అందజేశారు. అదేవిధంగా ఉపాధ్యాయులు శోభన్‌బాబు, రాజశేఖర్, భానుమతిలు వారివారి సబ్జెక్ట్‌ల లో పదికి పది జీపీఏ సాధించిన వారికి నగదు బహుమతి అందించారు. హెచ్.ఎం. రేలా విక్రంరెడ్డి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఘన చరిత్రగల కూసుమంచి ఉన్నత పాఠశాల ఖ్యాతిని ఇంకా విస్తరించాలని కోరారు. ఈ సందర్భంగా పాఠశాలలో వివిధ కార్యక్రమాలకు చేయూతనిస్తున్న మజీద్‌ను సన్మానించారు. 15 రోజుల పాటు జరిగిన వివిధ పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# టీపీసీసీ మహిళా ఉపాధ్యక్షురాలు విస్తృత పర్యటన

<u>కూసుమంచి ఆగస్టు 22 ప్రభాతవార్త</u>

మండలంలోని పలు కార్యక్రమాల్లో టీపీసీసీ మహిళా ఉపాధ్యక్షురాలు రామసహాయం మాధవిరెడ్డి పాల్గొన్నారు. పాలేరు గ్రామంలో ఇటీవల బైక్ ప్రమాదంలో తీవ్రంగా గాయపడి హాస్పిటల్‌లో చికిత్స పొందుతూ సోమవారం మృతి చెందిన టీడీపీ గ్రామశాఖ అధ్యక్షుడు అద్దంకి ప్రభాకరాచారి పార్థివ దేహానికి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను ఓదార్చారు. నాయకన్‌గూడెం గ్రామంలో ఇటీవల మరణించిన కాంగ్రెస్ నాయకుడు కంచరి వెంకన్న నివాసానికి వెళ్లి ఆయన చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు. ఆయన కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యం అందించారు. ఈ కార్యక్రమంలో ఆమె వెంట పాలేరు నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు కీసర సంకీర్త్‌రెడ్డి, మండల కిసాన్‌సెల్ అధ్యక్షుడు బత్తుల అంజయ్య, మండల ఎస్సీసెల్ ఛైర్మన్ ఉల్లోజు తిరుమలేష్, సామిరెడ్డి, జయమ్మ, మాజీ ఎంపీటీసీ నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.





## కనకయ్యకు ప్రముఖులు ఘననివాళి



<u>తిరుమలాయపాలెం,ఆగస్టు 16, ప్రభాతవార్త :</u>

సినియర్ కాంగ్రెస్ నాయకులు మాజీ జడ్పీటీసీ బీరోలు సొసైటీ డైరెక్టర్ లంజపల్లి కనకయ్య ఇటీవల ఆకస్మికంగా గుండెపోటుతో మృతి చెందడంతో సోమవారం కనకయ్య దశదిన కర్మలకు పలువురు ప్రముఖులు హాజరయ్యారు. మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, మహిళా రాష్ట్ర ఉపాధ్యక్ష/రాలు రామ సహాయం మాధవిరెడ్డి, రాయల నాగేశ్వరరావు, జిల్లా అద్యక్షులు పువ్వాల దుర్గాప్రసాద్, కనకయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో ఉన్న కనకయ్య పార్టీలకతీతంగా ప్రతి వ్యక్తిని స్నేహపూర్వకంగా మందలించే వారిని అన్నారు. మాధవరెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎదుగుదలకు కనకయ్య అహర్నిశలు కృషిచేశారన్నారు. ఈ కార్యక్రమంలో బీరోలు సొసైటీ ఛైర్మన్ జిల్లా కాంగ్రెస్ నాయకులు రామ సహాయం నరేష్‌రెడ్డి, యువజన పాలేరు డివిజన్ ఉపాధ్యక్షులు కీసర సంకీర్తన రెడినడ, గంద్ర గోపాలరావు, బొడ్డు బోందయ్య, ఉన్నాం రాజశేఖర్, మద్ది వీరారెడినడ, బానోత్ నాగేశ్వరరావు, వెంకటేశ్వర్లు, జి ఉపేందర్, బానోత్ రాములు, ౧ ఆలేటి రాములు, పాల్గొన్నారు.

## ట్రిపుల్ ఐటీ ఫలితాల్లో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు

<u>కూసుమంచి ఆగస్టు 22 ప్రభాతవార్త</u>

బాసర ట్రిపుల్ ఐటీ ఫలితాల్లో కూసుమంచి జెడ్పీ.హెచ్.ఎస్.ఎస్. ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు ప్రతిభ చాటారు. కూసుమంచి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదివిన విద్యార్థులు పి.మోహన్, టి.భూపతి అనే విద్యార్థులు 10/10 జిపిఏ సాధించారు. వారు నేడు విడుదల అయిన బాసర ట్రిపుల్ ఐటీ ప్రవేశ ఫలితాల్లో సీట్లు సాధించారు. ఈ సందర్భంగా విద్యార్థులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు రేల విక్రమ్‌రెడ్డి, పాఠశాల సిబ్బంది అభినందించారు.





## రజాకార్లపై పోరాడిన ధీరుడు షోయబుల్లాఖాన్

<u>తిరుమలాయపాలెం, ఆగస్టు 22, ప్రభాతవార్త :</u>

సీపీఎం మండల కమిటీ ఆద్వర్యంలో ప్రముఖ జర్నలిస్టు రజాకారులపైపోరాడిన యోదుడు షక్షయబుల్లాఖాన్ 74వ వర్ధంతి ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. సీపీఐ మండల కార్యదర్శి కొమ్ము శ్రీను మాట్లాడు తూ.... నిజాం ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఇమేరేజ్ అనే పత్రికను స్ధాపించి తన కలం నిజాంబాద్ చేస్తున్న అకృత్యాలు పై వ్యాసాలు రాసి ప్రజలను చైతన్యం చేస్తున్నాడని నిజాం రాజు తన సైనిక బలంతో సయ్యబుల్లాఖాన్ని చిత్రహింసలకు గురిచేసి 28సంవత్సరాల వయస్సులో ఆయన అధి కిరాతకంగా అతను మార్చారు. ఆయన వర్ధంతి జయంతి రోజు ప్రభుత్వం సెలవు దినంగా ప్రకటించాలని కోరారు.ఈ కార్యక్రమంలో వశపొంగు వీరన్న, వెంకటరావు, కొలిచలం స్వామి, నెరసుల వెంకటేష్, దరావత్ వెంకటేశ్వర్లు, పి సుధాకర్, పప్పుల ప్రసాద్, వేపాకుల వెంకన్న, ఆకి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# పాలేరు




## హైదరాబాద్‌కు తరలి వెళ్ళిన పిఏసిఎస్ ఛైర్మన్‌లు



<u>నేలకొండపల్లి, ఆగస్టు 22 ప్రభాతవార్త:</u>

హైదరాబాద్‌లోని ఎల్‌బి స్టేడియంలో జరుగుతున్న స్వాతంత్ర్య వజ్రోత్సవ మహోత్సవం ముగింపు వేడుకలలో పాల్గొనేందుకు నేలకొండపల్లి మండలం లోని వివిద గ్రామాల పిఏసిఎస్‌ల ఛైర్మన్‌లు, పలు దేవాలయాల ఛైర్మన్‌లు సోమవారం ప్రత్యేక బస్‌లో తరలి వెళ్లారు. తరలి వెళ్ళిన వారిలో పైనంపల్లి, నాచేపల్లి, నేలకొండపల్లి, బోదులబండ, రామచంద్రాపురం, రాజేశ్వరపురం పిఏసిఎస్‌ల ఛైర్మన్‌లు డాక్టర్ నాగుబండి శ్రీనివాసరావు, తన్నీరు సత్యనారాయణ, కోటి సైదారెడ్డి, అనంతు కాశయ్య, గూడవల్లి రామబ్రహ్మం, తన్నీరు కృష్ణమూర్తి, స్దానిక శ్రీవెంకటేశ్వరస్వామి దేవాలయం ఛైర్మన్ రాయపూడి శ్రీనివాసరావు, శ్రీరాజగోపాలస్వామి దేవాలయం ఛైర్మన్ కూరాకుల నాగేశ్వరరావు తదితరులు తరలి వెళ్ళారు.

## ఘనంగా ముగిసిన ఆజాదీ అమృత్ మహోత్సవ వేడుకలు



<u>నేలకొండపల్లి, ఆగస్టు 22 ప్రభాతవార్త:</u>

నేలకొండపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల నందు ఆజాదీ అమృత్ మహోత్సవ వేడుకలు సోమవారం ఘనంగా ముగిసాయి. తెలంగాణా రాష్ట్ర ఉన్నత విద్యాశాఖ ఆధేశాల మేరకు ఈ నెల 10వ తేదీ నుంచి 22వ తేదీ వరకు కళాశాలలో విద్యార్ధులకు దేశభక్తి గీతాల పోటీ, వ్యాసరచన, క్విజ్, వక్తృత్వం, ముగ్గుల పోటీలను నిర్వహించారు. ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో విధ్యార్ధులు, అధ్యాపకులు కళాశాల ఆవరణలో 75 మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో స్దానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్స్‌పాల్ డాక్టర్ ఆలేటి పరంజ్యోతి, వైస్‌ప్రిన్స్‌పాల్ ఎన్.మాధవరావు, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ ఎస్ఎం రఫీ, అధ్యాపకులు సిహెచ్ శ్రీనివాస్, జానకిరామారావు, మాధవి, కోటమ్మ, కవిత, అనిత, శ్రీనివాస్, డాక్టర్ వెంకటరాజం, వాణి, కోటేశ్వరరావు, సిబ్బంది, విద్యార్దులు పాల్గొన్నారు.

## మోటార్‌బైక్ ర్యాలీని జండా ఊపి ప్రారంభిస్తున్న సర్పంచ్

<u>నేలకొండపల్లి, ఆగస్టు 22 ప్రభాతవార్త:</u>



హైదరాబాద్‌లో జరుగుతున్న స్వాతంత్ర్య వజ్రోత్సవ మహోత్సవం ముగింపు వేడుకలలో పాల్గొనేందుకు యూనివర్సల్ పేట్రియాట్సీ పీస్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో మోటార్ బైక్‌ల పై ర్యాలీగా వెళ్తున్న ప్రతినిధులకు సోమవారం బౌద్ధస్తూపం సమీపంలో నేలకొండపల్లి గ్రామ సర్పంచ్ రాయపూడి నవీన్ జండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో యూనివర్సల్ పేట్రియాట్సి పీస్ ఆర్గనైజేషన్ అధ్యక్షుడు షేక్.అసఫ్‌అలీ, సభ్యులు వెంకటేశ్వరరావు, బుజ్జిబాబు, జగదీష్, భానుప్రసాద్, శివ, రుక్మారావు, వీరేంద్ర, విజయకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## వజ్రోత్సవ ముగింపు వేడుకల్లో ప్రభుత్వవిప్ రేగా

మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు22 :



హైదరాబాద్ ఎల్బీస్టేడియంలో సోమవారం జరిగిన స్వాతంత్ర్య భారత వజ్రోతవ ముంగింపు వేడుకల్లో ప్రభుత్వవిప్, పినపాక ఎమ్మెల్యే, టీఆర్ఎస్పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావుతో పాటు పినపాక నియోజకవర్గ ప్రజాప్రతినిధులు, అధికారులు, ముఖ్యనాయకులు పాల్గొన్నారు. మణుగూరు, పినపాక, అశ్వాపురం, బూర్గంపాడు, గుండాల, ఆళ్లపల్లి, కరకగూడెం మండలాలకు చెందిన ప్రజాప్రతినిధులు ప్రత్యేక బస్‌లో ముగింపు వేడుకలకు తరలివెళ్లారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సివికే రావుకి కన్నీటి వీడ్కోలు

**-ఆయన సేవలు మరువలేనివి**

**-మాజీ మంత్రి జలగం ప్రసాదరావు**

చర్ల ప్రభాతవార్త :



ప్రముఖ రంగస్థల కళాకారుడు సీనియర్ కాంగ్రెస్ నేత సివికే రావు ఏజెన్సీ ప్రాంతానికి ఎనలేని సేవలు చేసారని మాజీ మంత్రి జలగం ప్రసాదరావు కొనియాడరు. చర్లలోని శైలజా విహార్‌లో ఆయన భౌతిక దేహాన్ని సందర్శించి ఘన నివాళి అర్పించారు. ఎంఎల్ఏ పొదెం వీరయ్య మాట్లాడుతూ ప్రముఖ కళాకారుడిని కాంగ్రెస్ పెద్దదిక్కుని కోల్పోయామని అన్నారు. ఇరువురు కలిసి ఆయన అంతియ యాత్రలో పాల్గొన్నారు. పిసిసి సభ్యుడు నల్లపు దుర్గాప్రసాద్, సిపిఎం నాయకులు సిహెచ్ మురళీ, స్థానిక గ్రామ పెద్దలు పట్టణ ప్రముఖులు పాల్గొని నివాళ్ల అర్పించారు.

## హైకోర్టు న్యాయమూర్తులకు శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ నేత

దుమ్ముగూడెం ప్రభాతవార్త :



తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తులుగా నియమితులైన భద్రాచలం పట్టణానికి చెందిన భీమపాక నగేష్, కాజా శరత్‌లను దుముగూడెం మండల కాంగ్రెస్ పార్టీ యువజన నాయకుడు కె.దేవ మార్యదపూర్వకంగా హైకోర్టు వద్ద న్యాయమూర్తుల చాంబర్‌లో కలిసి వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఏజెన్సీ ప్రాంతనికి చెందిన ఇద్దరు హైకోర్టు న్యాయమూర్తులుగా బాధ్యతలు చేపట్టడం ఏజెన్సీకె గర్వ కారణం అని దేవ తెలిపారు.



# ఆశ్రమ పాఠశాలలో విద్యార్థులకు పౌష్టికాహారం అందించాలి

భద్రాచలం ప్రభాతవార్త :



గురుకులాలో, ఆశ్రమ పాఠశాలలో మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేసి విద్యార్థులకు ఆరోగ్య పరిక్షలు నిర్వహించాలని తెలంగాణ రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ మాత్యులు సత్యవతి రాథోడ్ అన్నారు. సోమవారం తెలంగాణ రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించ బడుతున్న గురుకుల పాఠశాలలు, ఆశ్రమ పాఠశాలపై భద్రాచలం ఐటిడిఎ ప్రాజెక్టు అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. అమె మాట్లాడుతూ విద్యార్థులకు మెను ప్రకరం పౌష్టికాహారం అందించాలని, భద్రతపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని అన్నారు. వర్షాకాలం నడుస్తున్నందున విద్యార్థులు త్రాగే మంచినీటి విషయంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని స్వచ్ఛమైన త్రాగు నీరు అందేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. విద్యార్థులకు ఇచ్చే ఆహారం సరిగా ఉన్నది లేనిది ప్రధానోపాధ్యాయులు, హాస్టల్ వర్డెన్‌లతో పాటు ఫుడ్ కమీటీ పరిక్షించిన తర్వాతనే విద్యార్థులకు భోజనం సరఫరా చేయాలని ఆహారం భద్రత, ఆర్యోగ్య పరిరక్షణలో అశ్రద్ధ చేయవద్దని సంబధిత విద్యాధికారులు ఎప్పటికప్పుడు సూచనలు ప్రతి ఒకరుకు తెలియజేస్తుండాలని. విధి నిర్వహణలో అశ్రద్ధ వహించినట్లయితే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.

ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని గురుకులం, ఆశ్రమ పాఠశాలలోని విద్యార్థిని, విద్యార్థుల యొక్క సంక్షేమం పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడం జరుగుతుందని, అలాగే సమయానుకూలంగా మెనూ ప్రకారం పౌష్టికరమైన ఆహారము, అదేవిధంగా వారి ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ తీపుకోవడానికి తప్పనిసరిగా మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేస్తామని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి పోట్రూ గౌతం, మంత్రి సత్యవతి రాథోడ్‌కు వివరించారు. కార్యక్రమంలో ఆర్‌సిఓ గురుకులం (ఇంచార్జ్) డేవిడ్ రాజ్, డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారిణి రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

## యువత స్వశక్తితో జీవన ఉపాధిని పెంపొందించుకోవాలి

భద్రాచలం ప్రభాతవార్త :



ఆదివాసి మారుమూల ప్రాంత గిరిజన గ్రామాలలోని నిరుద్యోగ యువతకు, స్వయం ఉపాధితో జీవనోపాధి పెంపొందించుకోవడానికి. సూక్ష్మ చిన్న తరహా మధ్యతరహా పరిశ్రమల ద్వారా ఆర్థిక చేకూర్పు చేసుకునే విధంగా కృషి చేస్తున్నట్లు ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి గౌతం పోట్రూ అన్నారు. సోమవారం తన చాంబర్లో దుమ్ముగూడెం మండలంకు చెందిన నాగ సాయి సొసైటీ సభ్యులకు, సూక్ష్మ చిన్న తరహా, మధ్య తరహా పరిశ్రమలు పథకంలో భాగంగా రైస్ మిల్లు ఏర్పాటు చేసుకోవాడనికి ప్రభుత్వం ద్వారా నిధులు మంజూరు చేయడం జరిగిందని ఆయన అన్నారు. దీంట్లో భాగంగా మొదటి విడతగా రైస్ మిల్లు నిర్మాణం చేపట్టడానికి 10 లక్షల రూపాయలు మంజూరీ చేయడం జరిగిందని, నాలుగు లక్షల రూపాయలు నాగసాయి కమిటీ సభ్యులు చెల్లించినచో వారికి 60 శాతం సబ్సిడి అనగా 24 లక్షల రూపాయలు పాటు 12 లక్షలు రూపాయలు బ్యాంకు ద్వారా రుణ సదుపాయం పొంది, పరిశ్రమ నెలకొల్పుకొని లాభం పొందుతారని ఆయన అన్నారు. ఏపీవో డేవిడ్ రాజ్, ఎస్.ఓ.సురేష్ బాబు, నాగసాయి సొసైటి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# కృష్ణయ్య హత్య పరమ కిరాతకం

**ప్రజాభిమానం నేతను**

**పొట్టనబెట్టుకున్నారు**

**మా సోదరుడిని**

**హతమార్చటం దారుణం**

**గత ఎన్నికల్లో తిరుగులేని**

**శక్తిగా ఎదిగాడు**

**పార్టీని వీడినందుకే పగబట్టారు**

**కృష్ణయ్య సోదరులు**

**సిపిఎంకు రాజీనామా**

**విలేకరుల సమావేశంలో వెల్లడి**



ఖమ్మంరూరల్ ఆగస్టు 22 ప్రభాతవార్త

గత వరుసగా జరిగిన మండల ప్రాదేశిక ఎన్నికల్లో, ది ఆంధ్రాబ్యాంక్ కర్షక సేవా సమితి సహకార సంఘానికి జరిగిన ఎన్నికల నాటి నుంచి నేటి వరకు ప్రజాభిమానం పొంది ప్రజల్లో మంచి పేరు ప్రతిష్టలు సంపాదించిన తరుణంలో ఓర్వలేని వారు కిరాయి హంతకుల చేత పథకం ప్రకారం తమ సోదరుడు తమ్మినేని కృష్ణయ్యను పరమ కిరాతకంగా హత్య చేశారని, ఆయన సోదరులు తమ్మినేని బుచ్చయ్య, తమ్మినేని వెంకటేశ్వరరావులు ఆరోపించారు. ఖమ్మంరూరల్ మండలం తెల్దారుపల్లి గ్రామంలో ఈనెల 15వ తేదీన దారుణ హత్యకు గురైన తమ్మినేని కృష్ణయ్యను హతమార్చటం పట్ల సోమవారం అదే గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు వెల్లడించిన వివరాలు ఇలా ఉన్నాయి. కృష్ణయ్య హత్యను తీవ్రంగా ఖండిస్తూ తమ సోదరుడ్ని పథకం ప్రకారం పార్టీని వీడినందుకే పగబట్టి పొట్టనపెట్టుకున్నారని తెలిపారు. మూడేళ్ల క్రితం జరిగిన ఎంపీటీసీ ఎన్నికల్లో కృష్ణయ్య సతీమణి గెలుపొందిన తర్వాత నుండి అనంతరం జరిగిన ఆంధ్రాబ్యాంక్ ఎన్నికల్లో సైతం కృష్ణయ్య ప్యానల్ విజయకేతనం ఎగురవేసిన విషయాన్ని వారు ప్రస్తావిస్తూ కేవలం పార్టీని వీడిన పాపానికి ఇలాంటి ఘాతుకానికి పాల్పడ్డారని పేర్కొన్నారు. ఖమ్మంలోని ఖానాపురం మండల సిపిఎం కమిటీ సభ్యులు తమ్మినేని వెంకటేశ్వరరావు, ఖానాపురం హవేలి 53వ డివిజన్ సెక్రటరీ తమ్మినేని బుచ్చయ్య ఇరువురూ నైతిక బాధ్యత వహించి సొంతపార్టీలో ఇమడలేక రక్తసంబంధీకుడైన తమసోదరుడిని హత్య చేయించటాన్ని తీవ్రంగా ఖండిస్తూ సిపిఎం పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేశామని తెలిపారు. కృష్ణయ్య కుటుంబానికి అండగా ఉండాలనే లక్ష్యంతో సిపిఎం పార్టీలో కొనసాగటం ఇష్టం లేకనే ఆ పార్టీ నుండి వైదొలుగుతున్నామని పేర్కొన్నారు. ఈ మేరకు పార్టీకి రాజీనామా చేసిన లేఖ ప్రతిని విలేకరుల సమావేశంలో విడుదల చేశారు.

